APTEL/25/A4660

# ఆంధ్ర జననాడు

తెలుగు దినపత్రిక

ఆంధ్ర జననాడు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తెలుగు రాష్ట్రాల్లో జిల్లాల వారీగా,
మండలాల వారీగా విలేఖర్లుగా పని చేయడానికి
అనుభవం కలిగిన లేక కొత్తగా ఆసక్తి కలిగిన వారు
సంప్రదించండి
89195 17176

సంపుటి :01 సంచిక : 122 ఎడిటర్ : ఎం. ఎ. నవీన్ కుమార్ పేజీలు : 08, వెల. 1రూ/ ఆదివారం-10 - మే - 2026

## ఏపీలో పలువురు ఐఏఎస్ అధికారుల బదిలీ




ఆంధ్రప్రదేశ్‌లో పలువురు ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు.

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న శశి భూషణ్ కుమార్‌కు జలవనరుల శాఖ బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది.

అమరావతి, మే 9: ఆంధ్రప్రదేశ్‌లో పలువురు ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. ఐఏఎస్ అధికారుల బదిలీలు, అదనపు బాధ్యతలపై శనివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న శశి భూషణ్ కుమార్‌కు జలవనరుల శాఖ బాధ్యతలు అప్పగించింది. జలవనరుల శాఖ స్పెషల్ సీఎస్, మిగతా..2లో

## ఎస్సీ, ఎస్టీలకు న్యాయం చేస్తున్నప్పుడు, బీసీలను ఎందుకు విస్మరిస్తున్నారు?



బీసీ కులగణన కోసం నిరాహారదీక్షకు కూర్చున్న వీహెచ్

జనగణలో బీసీల కోసం ఒక కాలమ్ చేర్చాలని డిమాండ్

మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీలకు సబ్ కోటా కేటాయించకపోవడాన్ని తప్పుబట్టిన వీహెచ్

హైదరాబాద్: తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నేత వి. హనుమంతరావు బీసీ కులగణన డిమాండ్‌తో చేపట్టిన నిరవధిక నిరాహార దీక్ష రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రధాని నరేంద్ర మోదీ రేపటి తెలంగాణ పర్యటనను లక్ష్యంగా చేసుకుని వీహెచ్ ఈ దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం చేపట్టే జనగణనలో బీసీల కోసం ప్రత్యేకంగా ఒక కాలమ్‌ను చేర్చాలని, వారి జనాభా ప్రాతిపదికన న్యాయం చేయాలని వీహెచ్ డిమాండ్ చేశారు. మిగతా..2లో

## విధ్వంసం నుంచి వికాసం వైపుకు ఏపీ



- 23 నెలల కూటమి పాలనలో భయపెట్టే రాజకీయాలకు ముగింపు పలికి, భరోసా కలిగించే పరిపాలన అందుతోందని మంత్రి గుమ్మడి సంధ్యారాణి అన్నారు.
- వైజాగ్ అంటే ఒకప్పుడు గంజాయి గుర్తొచ్చేదని.. నేడు గూగుల్, టీసీఎస్ వంటి ప్రపంచ స్థాయి సంస్థలు గుర్తుకొస్తున్నాయన్నారు.

## ప్రాపర్టీ టాక్స్ విషయంలో పాత విధానాన్ని

# కొనసాగిస్తున్నాం

వీఎంఆర్డీఏ కార్యాలయంలో మాస్టర్ ప్లాన్‌పై పురపాలక శాఖ మంత్రి నారాయణ సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మాస్టర్ ప్లాన్ విషయంలో అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.




విశాఖపట్నం, మే 09: వీఎంఆర్డీఏ కార్యాలయంలో మాస్టర్ ప్లాన్‌పై పురపాలక శాఖ మంత్రి నారాయణ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాస్టర్ ప్లాన్‌పై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. నగరం అభివృద్ధి చెందాలంటే మిగతా..2లో

## గిరిజనులకు గుడ్ న్యూస్..
## 699 ప్రాజెక్టులకు అనుమతులు



విశాఖపట్నం సర్కిల్‌లోని గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది...

అమరావతి : విశాఖపట్నం సర్కిల్‌లోని గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. అటవీ సంరక్షణను పాటిస్తూనే, మారుమూల ప్రాంతాల్లో కనీస మౌలిక సదుపాయాల కల్పనకు వీలుగా మొత్తం 699 ప్రాజెక్టులకు అనుమతులు మంజూరు చేసింది. పర్యావరణ సమతుల్యత దెబ్బతినకుండా గిరిజన గ్రామాల పురోభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఈ చర్యలు చేపట్టింది.

అబద్ధపు ప్రచారాలు చేస్తే ఊరుకునేది లేదు: మాజీ మంత్రి రోజా హెచ్చరిక

రవాణా రంగానికి ప్రాధాన్యత మిగతా..2లో

## అందుకే సువేందుకు సీఎం పీఠం

కుల, సంస్థాగత సమీకరణాల వ్యూహం



- బంగాల్ తొలి ఓబీసీ సీఎంగా సువేందు
- కమలదళానికి ఓటుబ్యాంకుగా మారిన మహిష్యులు, మతువాలు, రాజబన్షీలు
- ఇక నుంచి ఈ వర్గాలపై బీజేపీ అధిక ఫోకస్- సువేందు సారథ్యంలో బీజేపీ సంస్థాగత బలోపేతమే లక్ష్యం

ఢిల్లీ : బంగాల్ ముఖ్యమంత్రిగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమక్షంలో శనివారం సువేందు అధికారి ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో బంగాల్ లో తొలి బీజేపీ సీఎంగా ఆయన రికార్డు సృష్టించారు.

## పార్టీలను చీల్చడానికే ఈడీ, సీబీఐ దాడులు

# బీజేపీపై కేజ్రీవాల్ ఫైర్

- పంజాబ్ మంత్రి సంజీవ్ అరోరా నివాసంలో ఈడీ దాడులు
- రాజకీయ నేతలను బెదిరించి బీజేపీలో చేర్చడమే ఈ దాడుల ఉద్దేశం

– అరవింద్ కేజ్రీవాల్ ఆరోపణలు



ఢిల్లి : ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్(ఈడీ), సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) వంటి ఏజెన్సీలను కేంద్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందని మండిపడ్డారు. ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకుని, వారిని బీజేపీలో చేరాలని బలవంతం చేస్తోందని మండిపడ్డారు. శనివారం పంజాబ్ మంత్రి సంజీవ్ అరోరా నివాసంలో ఈడీ దాడుల నేపథ్యంలో కేజ్రీవాల్ మీడియాతో మాట్లాడారు. కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీబీఐ, ఈడీ వంటి దర్యాప్తు సంస్థలను, అవినీతి నిరోధానికి కాకుండా ప్రతిపక్ష పార్టీలను విచ్ఛిన్నం చేయడానికి వినియోగిస్తున్నారని కేజ్రీవాల్ ఆరోపించారు. రాజకీయ నేతలను బెదిరించి బీజేపీలో చేర్చడమే ఈ దాడుల అసలు ఉద్దేశమని ఆరోపించారు. సంజీవ్ అరోరాపై మిగతా..2లో

## ఎక్కువ సీట్లు గెలిచినా ప్రతిపక్షంలోనే'- తమిళనాట 'హంగ్' వేళ

# 1997 నాటి బీజేపీ నేత ప్రసంగం

- తమిళనాడులో అనిశ్చిత వేళ బీజేపీ నేత ప్రమోద్ మహాజన్ ప్రసంగం వీడియో వైరల్
- నాది అతిపెద్ద పార్టీ, ప్రతిపక్షంలో ఉన్నానని వ్యాఖ్యలు



ఢిల్లి: తమిళనాడులో హంగ్ అసెంబ్లీ ఏర్పడటంతో అనూహ్య రాజకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. హీరో విజయ్‌కు చెందిన టీవీకే 107 సీట్లతో ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించినా, ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మ్యాజిక్ ఫిగర్ 118ని చేరుకునేందుకు చెమటోడ్చాల్సి వచ్చింది. చివరకు 5 సీట్లు కలిగిన కాంగ్రెస్, 2 సీట్లు కలిగిన సీపీఐ, 2 సీట్లు కలిగిన సీపీఎం, 2 సీట్లు కలిగిన వీసీకేలతో చేతులు కలపాల్సి వచ్చింది. 59 సీట్లతో రాష్ట్రంలో రెండో అతిపెద్ద పార్టీగా నిలిచిన డీఎంకే ఈ ప్రభుత్వంలో భాగం కాలేదు. 47 సీట్లు కలిగిన మూడో అతిపెద్ద పార్టీ అన్నా డీఎంకే సైతం ప్రతిపక్షంలో కూర్చునేందుకే రెడీ అయింది. ఈ తరుణంలో దివంగత బీజేపీ నేత ప్రమోద్ మహాజన్ 1997 ఏప్రిల్ 11న లోక్‌సభలో చేసిన ప్రసంగం వీడియో వైరల్ అవుతోంది. అందులోని అంశాలు హంగ్ సర్కారులోని సమీకరణాలను తేటతెల్లం చేసేలా, మిగతా..2లో

## కాంగ్రెస్ అంటే ముస్లింలు.. ముస్లింలు అంటే కాంగ్రెస్ అని సీఎం చెబుతున్నాడు



- కాంగ్రెస్ అంటే ముస్లింలు, ముస్లింలు అంటే కాంగ్రెస్ అని సీఎం స్పష్టంగా చెబుతున్నారని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఫైర్ అయ్యారు.
- వాళ్ల నాయకత్వం పదవుకోసం ఒక ఎజెండాగా తీసుకుని రేవంత్ రెడ్డి పదే పదే ఈ వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు.
- కాంగ్రెస్ అంటే ముస్లింలు.. ముస్లింలు అంటే కాంగ్రెస్ అని సీఎం చెబుతున్నాడు: ఎంపీ లక్ష్మణ్ ఫైర్

## పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులు

# అభివృద్ధి చేయాలన్న సీఎం

- ట్రాఫిక్ నియంత్రణకు కేవలం రోడ్ల విస్తరణే సరిపోదు
- ఆధునికీకరణ, పట్టణీకరణతో భవిష్యత్తులో మరిన్ని సవాళ్లు
- నగరాన్ని క్యూర్, ప్యూర్, రేర్‌గా అభివృద్ధిని మూడు విభాగాలుగా విభజించుకున్నట్లు వెల్లడి



హైదరాబాద్: హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు కేవలం రోడ్ల విస్తరణ మాత్రమే సరిపోదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆధునికీకరణ, పట్టణీకరణతో భవిష్యత్తులో మరిన్ని కొత్త సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంటుందని అన్నారు. సచివాలయంలో నిర్వహించిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులను అభివృద్ధి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సిగ్నల్ ఫ్రీ సిటీగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దే ప్రణాళికలతో ముందుకు వెళుతున్నామని అన్నారు. అండర్‌పాస్, సర్ఫేస్ ఎలివేటెడ్ అనే త్రీ లెవల్ విధానాన్ని తీసుకురావాలని అన్నారు. మల్టీ ట్రాన్స్ పోర్ట్ సిస్టంను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పార్కింగ్ ఇబ్బందులను అధిగమించేందుకు మల్టీ లెవల్ పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. క్యూర్, ప్యూర్, రేర్‌గా అభివృద్ధిని మూడు భాగాలుగా విభజించుకున్నామని అన్నారు. మిగతా..2లో

## అకాల వర్షాలతో నష్టాల్లో రైతులు..

# ప్రభుత్వంపై హరీశ్ రావు ఫైర్

- రైతులు బాధపడుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్క రివ్యూ మీటింగ్ కూడా పెట్టలేదని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు.
- ఆనాడు కేసీఆర్ ప్రభుత్వం కోతల సీజన్ వచ్చినప్పుడల్లా రివ్యూ మీటింగ్‌లు పెట్టి రైతుల అవసరాలన్నీ తీర్చేవారని గుర్తుచేశారు.



సిద్దిపేట, మే 9: అకాల వర్షాల వల్ల రైతులు చాలా నష్టపోతున్నారని.. కానీ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను నిర్లక్ష్యం చేస్తోందని మాజీ మంత్రి హరీశ్ మండిపడ్డారు. శనివారం సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం మిగతా..2లో

జనసాడు
ఆదివారం-10 - మే - 2026

మొదటి పేజి తరువాయి

## ఏపీలో పలువురు ఐఏఎస్ అధికారుల బదిలీ

ఫుల్ అడిషనల్ ఛార్జ్ బాధ్యతల నుంచి సీఎస్ సాయి ప్రసాద్‌కు ప్రభుత్వం రిలీఫ్ ఇచ్చింది. పర్యావరణ, అటవీ శాఖ ప్రధాన కార్యదర్శి కాంతిలాల్ దండేకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించింది. ఈ ఉత్తర్వులు వెంటనే అమలులోకి వస్తాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు జీఓ ఆర్టీ నెంబర్ 918ను సీఎస్ జి.సాయి ప్రసాద్ జారీ చేశారు.

## గిరిజనులకు గుడ్ న్యూస్..

## 699 ప్రాజెక్టులకు అనుమతులు

ఈ అనుమతుల్లో భాగంగా రవాణా రంగానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ 528 రోడ్డు పనుల కోసం 372.056 హెక్టార్ల అటవీ భూమిని కేటాయించారు. అలాగే కమ్యూనికేషన్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు 132 టవర్ల నిర్మాణానికి (14.185 హెక్టార్లు), ఇంటర్నెట్ సౌకర్యాల కోసం 18 ఆప్టికల్ ఫైబర్ కేబుల్ ప్రాజెక్టులకు (3.120 హెక్టార్లు) గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

పొన్నూరులో సంచలనం.. ఒకేసారి 31మంది టీడీపీ నేతలపై కేసు

### త్వరగా పూర్తికి ప్రణాళికలు

వీటితో పాటు ప్రజారోగ్యం, తాగునీటి అవసరాల కోసం 21 పథకాలకు 4.201 హెక్టార్ల స్థలాన్ని అటవీ శాఖ కేటాయించింది. ఈ ప్రాజెక్టుల ద్వారా గిరిజన ప్రాంతాల్లో రవాణా, సమాచార మార్పిడి, స్వచ్ఛమైన తాగునీటి సమస్యలు పరిష్కారం కానున్నాయి. అటవీ నిబంధనలకు లోబడి ఈ పనులన్నీ త్వరితగతిన పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించారు.

## పార్టీలను చీల్చడానికే ఈడీ, సీబీఐ దాడులు

## బీజేపీపై కేజ్రీవాల్ ఫైర్

ఈడీ చర్యలు కూడా అదే దిశలో భాగమని పేర్కొన్నారు. ఇక, సంజీవ్ అరోరాకు సంబంధించిన పలు ప్రాంతాల్లో ఈడీ అధికారులు శనివారం సోదాలు నిర్వహించారు. రూ.100 కోట్ల మనీలాండరింగ్ కేసుకు సంబంధించిన విచారణలో భాగంగా ఈ దాడులు చేపట్టినట్లు సమాచారం. ఢిల్లీ, గురుగ్రామ్, చండీగఢ్ ప్రాంతాల్లోని ఐదు ప్రాంగణాల్లో ఈ దాడులు నిర్వహిస్తున్నారు.

### 'ఈడీ దాడుల అనంతరం మిత్తల్ ను బీజేపీలో చేర్చుకున్నారు'

మరోవైపు, గత నెలలో అశోక్ మిత్తల్ ఇంటిపై జరిగిన ఈడీ దాడుల గురించి కూడా కేజ్రీవాల్ ప్రస్తావించారు. ఈడీ దాడులు చేసిన మరుసటి రోజే అశోక్ మిత్తల్ ను బీజేపీలో చేర్చుకున్నారని ఆయన గుర్తు చేశారు. అంటే, ఈడీ సోదాల అసలు ఉద్దేశం అక్రమ సంపద వెలికితీయడం కాదని, కేవలం ఆయన్ను దెబ్బతీసి, బీజేపీలోకి చేర్చుకోవడం కోసమే ఆ దాడులు జరిగాయని ఆరోపించారు. అయితే, సంజీవ్ అరోరా ఇంట్లో కూడా కొద్ది రోజుల క్రితం సోదాలు జరిగాయని, అయితే ఆయన బీజేపీలో చేరకపోవడంతో మళ్లీ మరోసారి ఈడీ దాడులు నిర్వహిస్తోందని కేజ్రీవాల్ పేర్కొన్నారు.

## పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా

## మౌలిక వసతులు అభివృద్ధి చేయాలన్న సీఎం

ఔటర్ రింగు రోడ్డు క్యూర్ ఏరియాను సర్వీస్ సెక్టార్‌గా గుర్తించామని అన్నారు. ఓఆర్ఆర్ బయట, ఆర్ఆర్ఆర్ లోపల ఉన్న ప్యూర్ ఏరియాను తయారీ రంగంగా, ఆర్ఆర్ఆర్ బయట ఉన్న రేర్ ఏరియాను అగ్రికల్చర్ సెక్టారుగా గుర్తించామని తెలిపారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి తెలంగాణ రైజింగ్-2047 మాస్టర్ ప్లాన్‌ను ఆవిష్కరించుకున్నామని అన్నారు.

## కాంగ్రెస్ అంటే ముస్లింలు.. ముస్లింలు

## అంటే కాంగ్రెస్ అని సీఎం చెబుతున్నాడు

ఢిల్లీ: కాంగ్రెస్ అంటే ముస్లింలు, ముస్లింలు అంటే కాంగ్రెస్ అని సీఎం స్పష్టంగా చెబుతున్నారని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఫైర్ అయ్యారు. వాళ్ల నాయకత్వం మెప్పుకోసం ఒక ఎజెండాగా తీసుకుని రేవంత్ రెడ్డి పదే పదే ఈ వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. వారి మంత్రి వర్గ సభ్యులు కూడా అదే రీతిలో ప్రవర్తిస్తున్నారని అన్నారు. జాతీయ స్థాయిలో ఉన్న కాంగ్రెస్ నాయకత్వం సైతం హిందువులను కించపరిచేలా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. గుజరాత్ ప్రభుత్వం సోమనాథ్ ఆలయ సమగ్ర అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తూ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తోందని ప్రశంసించారు. ఇదిలా ఉంటే ఇటీవల జరిగిన ఓ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అంటే ముస్లింలు, ముస్లింలు అంటే కాంగ్రెస్ అంటూ వ్యాఖ్యానించారు. తెలంగాణలో ముస్లిం వ్యతిరేఖ పార్టీలకు అవకాశం ఇవ్వబోమని స్పష్టం చేశారు. ఇప్పటికే చాలా రాష్ట్రాల్లో బీజేపీ వల్ల ముస్లింలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఏపీలో చంద్రబాబుతో పొత్తు ద్వారా బీజేపీ అడుగుపెట్టిందని వ్యాఖ్యానించారు. దీంతో రేవంత్ చేసిన ఈ వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. బీజేపీ నేతలు ఆయన వ్యాఖ్యలకు కౌంటర్లు ఇస్తున్నారు.

## ఎస్సీ, ఎస్టీలకు న్యాయం చేస్తున్నప్పుడు,

## బీసీలను ఎందుకు విస్మరిస్తున్నారు?

ఎస్సీ, ఎస్టీలకు న్యాయం చేస్తున్నప్పుడు, బీసీలను ఎందుకు విస్మరిస్తున్నారని ఆయన కేంద్రాన్ని ప్రశ్నించారు. బీసీలకు కూడా ఉద్యోగ, విద్యా రంగాల్లో సరైన వాటా దక్కాలని స్పష్టం చేశారు. బీసీల కులగణనపై స్పష్టమైన నిర్ణయం తీసుకున్న తర్వాతే ప్రధాని మోదీ తెలంగాణలో అడుగుపెట్టాలని ఆయన అల్టిమేటం ఇచ్చారు. మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీలకు సబ్-కోటా కేటాయించకపోవడాన్ని ఆయన తప్పుబట్టారు. తెలంగాణకు చెందిన బీజేపీ ఎంపీలు ఈ విషయంపై కేంద్రంపై ఒత్తిడి తేవాలని, లేనిపక్షంలో దేశవ్యాప్తంగా పర్యటించి బీజేపీ తీరును ఎండగడతానని ఆయన హెచ్చరించారు.

## అధికారానికి మించి ఆదర్శం..

## తమిళ రాజకీయాల్లో స్టాలిన్ ప్రత్యేకత

తమిళనాడులో అధికారం కంటే ప్రజాస్వామ్య విలువలకు ప్రాధాన్యం ఇస్తూ, కక్ష రాజకీయాలకు దూరంగా ఆదర్శ నాయకుడిగా నిలుస్తున్న ఎం.కే. స్టాలిన్ రాజకీయ వైఖరిపై ప్రత్యేక విశ్లేషణ.

తమిళనాడులో విజయ్ సృష్టించిన రికార్డు విశేషాలనే మనం చెప్పుకొంటున్నాం, చర్చిస్తున్నాం. నిజానికి స్టాలిన్ గురించి కూడా అంతకంటే గొప్పగానే మాట్లాడుకోవాలి. పూర్వ కాలంలో రాజ్యాలను మలుపుకొన్నట్టుగా, వర్తమాన కాలంలో రాష్ట్రాలను సాధించుకో వడంలో ఎన్నెన్నో అనైతికథలు వింటున్నాం. ఆ ప్రకారం తిరిగి అధికారం చేజిక్కించుకునే అవకాశం ఉన్నప్పటికీ స్టాలిన్ ఆ దిశగా ఏమాత్రం ధ్యాస పెట్టకుండా పాలిటిక్స్‌లో ఆరోగ్యకరంగా, ఆదర్శ ప్రాయంగా వ్యవహరిస్తున్నారు. ఎంతో ఫెయిర్‌గా తమిళనాట నవీన రాజకీయాలకు చిరునామాగా నిలుస్తున్నారు స్టాలిన్.

కక్షపూరిత రాజకీయాలకు పోకుండా..

తాను 2021లో ముఖ్యమంత్రి అయి అవడంతోనే చాలా హుందాగా, బాధ్యతాయుతంగా, నిర్మల విధానాలు అవలంబించారు స్టాలిన్. తమిళనాడులో అమ్మగా పేరొందిన జయలలిత పేరిట ఉన్న అమ్మ క్యాంటీన్లను అలానే ప్రజలకు అందుబాటులో ఉంచారు. పేరు, ఫొటోలు మార్చలేదు. జయలలిత ఫొటోలు గల సంక్షేమ పథకాల సామగ్రిని కూడా యథావిధిగా పంపిణీ చేయించారు. రాజకీయ ప్రచార యావ కోసం ప్రజా ధనాన్ని ఎక్కడా వృధా కానివ్వలేదు. జయలలిత ఫొటోలపై ఈర్ష్య అసూయ ద్వేషాలు తనలో పొడ సూపనీయలేదు. ఆ విధంగానే కాదు, తమిళనాట 40 ఏళ్ల సాధారణమైన కక్ష, ద్వేషపూరిత రాజకీయాల జోలికి పోలేదు.

ఓడిన మరుదినమే ప్రజల వద్దకు..!

తన పరిపాలనలో సామాజిక సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే నీటి ప్రాజెక్టులు, ఫ్లై ఓవర్లు వంటి సౌలభ్యాలను దరిచేర్చారు. కొన్ని అంశాల్లో విభేదిస్తూ తన కచ్చితత్వంతో విమర్శలు ఎదుర్కొన్నారే కానీ, తమిళనాట పాలన, రాజకీయాలను భ్రష్టు పట్టించలేదు. ఇప్పుడు అధికారం కోల్పోయి, తన పార్టీ డీఎంకే ప్రధాన ప్రతిపక్షం స్థితిలోకి చేరింది. ఇక్కడ మరీ విషాదం, బాధాకరం ఏమంటే.. అసెంబ్లీకి పోటీలో తాను స్వయంగా ఓటమి పాలవడం.

అనైతిక ఎత్తులపై ఆసక్తి లేని నేత!

అయినప్పటికీ తాను పోటీ చేసి, పరాజయం పాలైన నియోజకవర్గానికి మరుసటి రోజే వెళ్లారు. ప్రజలను కలిశారు. ఓటేసిన పౌరులకు కృతజ్ఞతలు చెప్పారు. ఓడిపోయినప్పటికీ తమ వద్దకు స్టాలిన్ రావడంతో కార్యకర్తలు, ప్రజలు కన్నీటి పర్యంతం అయ్యారు. పేరుకు తగ్గట్టుగానే ఉక్కు మనిషి అయినా స్టాలిన్ కూడా ఆ క్షణాల్లో భావో ద్వేగానికి లోనయ్యారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో, ముఖ్యమంత్రి పీఠం ఎక్కడంలో టీవీకే విజయ్‌కి 11 మంది ఎమ్మెల్యేలు తక్కువై తమిళనాట రాజకీయ అనిశ్చితి ప్రస్తుతం నెలకొంది. ఈ స్థితిలో తనకు అవకాశం ఉన్నప్పటికీ రాజకీయంగా సొమ్ము చేసుకునే అనైతిక ఎత్తులపై స్టాలిన్ ఆసక్తి చూపడం లేదు.

విజయ్‌కి సలహాలు ఇస్తూనే...

కూటమి ధర్మాన్ని విస్మరించి కాంగ్రెస్ పార్టీ స్టాలిన్‌ను సంప్రదించకుండానే విజయ్‌కి మద్దతు ప్రకటించింది. వామపక్షాలు, ఇతర రెండు పార్టీలతో స్టాలిన్ సమావేశమై టీవీకేకు మద్దతు అంశంలో స్వేచ్ఛగా నిర్ణయం తీసుకోవాలని తేల్చి చెప్పడం ద్వారానూ తన పెద్ద మనసును చాటుకున్నారు. అత్యధిక స్థానాలు సాధించిన పార్టీయే పాలన చేయాలనే సూక్ష్మాన్ని, తమిళ ప్రజల తీర్పు సారాన్ని మనసా, వాచా కర్మణా గౌరవిస్తూ అందుకు అనుగుణంగానే ఆయన ప్రతి దశలోనూ మెదులుతున్నారు. పైగా ఇప్పటి దాకా చేసిన ముఖ్యమంత్రి అనుభవం, వాస్తవ ఖజానా పరిస్థితి ప్రకారం విజయ్‌కి చక్కని సలహాలు ఇస్తున్నారు..

# విధ్వంసం నుంచి వికాసం వైపుకు ఏపీ: మంత్రి సంధ్యారాణి

మొదటి పేజి తరువాయి

అమరావతి, మే 9: విధ్వంస పాలన నుంచి వికాస పాలన వైపు రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుకు తీసుకెళు తున్నారని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... 23 నెలల కూటమి పాలనలో భయపెట్టే రాజకీయాలకు ముగింపు పలికి, భరోసా కలిగించే పరిపాలన అందుతోందన్నారు. వైసీపీ హయాంలో ప్రజల సమస్యలు చెప్పుకోవడానికే భయపడేవారని.. నేడు ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. వైజాగ్ అంటే ఒకప్పుడు గంజాయి గుర్తొచ్చేదని.. నేడు గూగుల్, టీసీఎస్ వంటి ప్రపంచ స్థాయి సంస్థలు గుర్తుకొస్తున్నాయని మంత్రి అన్నారు. అరకు, పాడేరు ప్రాంతాల్లో గంజాయి తోటల స్థానంలో కాఫీ తోటలు విస్తరిస్తున్నాయని



తెలిపారు. ఉత్తరాంధ్రకు రైల్వే జోన్ సాధించడం కూటమి ప్రభుత్వ చరిత్రాత్మక విజయంగా చెప్పుకొచ్చారు. యువత చేతిలో ఆయుధాలు కాదు.. ఉద్యోగాలు, నైపుణ్యాలు, అవకాశాలు ఉండాలనేదే కూటమి ప్రభుత్వ ఆలోచన అని స్పష్టం చేశారు. అమరావతి నిర్మాణానికి రైతులు స్వచ్ఛందంగా భూములు ఇవ్వడం రాష్ట్ర చరిత్రలో గొప్ప సంఘటనన్నారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పునరుద్ధరణకు కేంద్ర సహకారంతో వేల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చామని సంధ్యారాణి అన్నారు. గంజాయి నిర్మూలన కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి కఠిన చర్యలు చేపట్టామని తెలిపారు. జగన్‌కు ఇంట్లో వారిపైనే గౌరవం లేదని.. ఇక ప్రజలపై గౌరవం ఎలా ఉంటుందని ప్రశ్నించారు. అధికార దాహం కోసం యువత చేతికి కత్తులు, గొడ్డళు ఇచ్చే వైసీపీ నేతల మోసపూరిత మాటలకు బలికావొద్దని.. కోడికత్తి శ్రీను ఉదంతాన్ని గుర్తు తెచ్చుకోవాలని సూచించారు. సూపర్ 6 పథకాలు గిరిజనులకు ఎంతగానో తోడ్పడుతున్నాయని మంత్రి సంధ్యారాణి పేర్కొన్నారు.

# అకాల వర్షాలతో నష్టాల్లో రైతులు.. ప్రభుత్వంపై హరీశ్ రావు ఫైర్

మొదటి పేజి తరువాయి

అల్లిపూర్ సొసైటీ వద్ద పొద్దు తిరుగుడు, వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మాజీ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతులు బాధపడుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్క రివ్యూ మీటింగ్ కూడా పెట్టలేదని విమర్శించారు. ఆనాడు కేసీఆర్ ప్రభుత్వం కోతల సీజన్ వచ్చినప్పుడల్లా రివ్యూ మీటింగ్‌లు పెట్టి రైతుల అవసరాలన్నీ తీర్చేవారని గుర్తుచేశారు. ప్రస్తుతం సీఎంతో పాటు మంత్రులు కూడా రివ్యూ చేసిన పాపాన పోలేదని మండిపడ్డారు. వడ్లు, పొద్దు తిరుగుడు, మక్కలు ఎలా కొనుగోలు చేస్తున్నారో చూడడానికి ఒక్క మంత్రి కూడా రైతుల దగ్గరికి రాలేదని మాజీ మంత్రి ఫైర్ అయ్యారు. ప్రభుత్వానికి రైతుల కంటే ముఖ్యమైన పని మరేముంటుందని ప్రశ్నించారు. సిద్దిపేట, చిన్నకోడూరు మండలాల్లో సన్‌ఫ్లవర్ రైతులు ఎక్కువ సంఖ్యలో ఉన్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం అని తేడా లేకుండా రైతులు పండించిన పంటను వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి పంట మార్పిడి చేయాలని చెబుతున్నారని.. పంట మార్పిడి చేస్తే కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు. రేవంత్ రెడ్డికి రైతులపై పట్టింపు లేదని.. మూడు పంటలకు రైతుబంధు కూడా ఇవ్వలేదని హరీశ్ విమర్శించారు. ఢిల్లీకి లేఖలు రాయడం మాని, వెంటనే పండిన పంటను కొనుగోలు చేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా సూర్యాపేట, సిద్దిపేట, జాలి తదితర ప్రాంతాల్లో వడ్లను బి గ్రేడ్ పేరుతో, తరుగు పేరుతో రైతులకు నష్టం కలిగిస్తున్నారని ఆరోపించారు. 'రేవంత్ రెడ్డి.. మాటలు బంద్ చేసి ఐకేపీ సెంటర్ దగ్గరికి వెళ్లి రైతులతో నేరుగా మాట్లాడాలి. 40 రోజులుగా సన్‌ఫ్లవర్ కొనుగోలు చేయకపోవడంతో పంటకు చెదలు పడుతున్నాయి' అని



హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఎక్కువ సీట్లు గెలిచినా ప్రతిపక్షంలోనే'- తమిళనాట 'హంగ్' వేళ 1997 నాటి బీజేపీ నేత ప్రసంగం

మొదటి పేజి తరువాయి

తమిళనాడు ప్రస్తుత పరిణామాలకు అద్దంపట్టేలా ఉన్నాయి. ఆ వివరాలను తెలుసుకుందాం.

13 రోజుల్లోనే వాజ్‌పేయి రాజీనామా

హెచ్‌డీ దేవెగౌడ నేతృత్వంలోని యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం విశ్వాస తీర్మానంపై చర్చ సందర్భంగా 1997 ఏప్రిల్ 11న లోక్‌సభలో ప్రమోద్ మహాజన్ ప్రసంగించారు. ఆ ప్రసంగంలో ఆయన పదునైన పరిశీలనలతో పాటు హాస్యభరిత వ్యాఖ్యానాలూ ఉన్నాయి. ఈ ప్రసంగం గురించి తెలుసుకునే ముందు మనం ఆనాటి రాజకీయ సమీకరణాలపై ఒక అవగాహనకు రావాలి. 1996 లోక్‌సభ ఎన్నికలలో ఏ పార్టీ కూడా సంపూర్ణ మెజారిటీని సాధించలేదు. బీజేపీ 161 సీట్లతో ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించింది. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయమని రాష్ట్రపతి శంకర్ దయాళ్ శర్మ అటల్ బిహారీ వాజ్‌పేయిని ఆహ్వానించారు. శివసేనతో సహా అప్పటికే ఉన్న తన మిత్రపక్షాలతో కలిసి బీజేపీ సుమారు 194 సీట్లను సాధించగలదని వాజ్‌పేయి అంచనా వేశారు. తమకు టీడీపీ, డీఎంకే, ఏజీపీ వంటి ప్రాంతీయ పార్టీల మద్దతు సైతం లభిస్తుందని ఆయన ఆశించారు. అయితే, ఆ పార్టీలు లౌకికవాదాన్ని సాకుగా చూపించి బీజేపీకి మద్దతు ఇచ్చేందుకు నో చెప్పాయి. ఇక తమ ప్రభుత్వానికి మెజారిటీ లేదని స్పష్టమైనప్పుడు, వాజ్‌పేయి ఒక ముఖ్యమైన ప్రసంగం చేసి 13 రోజుల తర్వాత (1996, మే 28న) రాజీనామా చేశారు.

దేవెగౌడ సర్కారు కూలుతున్న వేళ ప్రసంగం

ఈనేపథ్యంలో కాంగ్రెస్ సహా అన్ని ప్రాంతీయ పార్టీలు కలిసి యునైటెడ్ ఫ్రంట్‌ను ఏర్పాటు చేశాయి. ఈ కూటమికి కాంగ్రెస్ పార్టీ బయటి నుంచి మద్దతు ఇచ్చింది. ఈ కూటమి తరఫున ప్రధానమంత్రి



అయ్యే అవకాశం కన్నడ రాజకీయ దిగ్గజం హెచ్‌డీ దేవెగౌడకు లభించింది. 1996 జూన్ 1న భారత ప్రధానమంత్రిగా ఆయన బాధ్యతలు స్వీకరించారు. 1997లో నాటి కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు సీతారాం కేసరి, అప్పటి ప్రధాని దేవెగౌడ మధ్య విభేదాలు ఏర్పడ్డాయి. దేవెగౌడ తనకు తగినంత గౌరవం ఇవ్వడం లేదని సీతారాం కేసరి భావించారు. తనపై ఉన్న పాత కేసులలో దేవెగౌడ ప్రభుత్వం సీబీఐని రెచ్చగొడుతోందని సీతారాం కేసరి అనుమానించారు. ఈ ఒత్తిడిని తగ్గించుకోవడానికి మద్దతు ఉపసంహరించుకోవడమే సరైన మార్గమని ఆయన నిర్ణయించుకున్నారు. 1997 మార్చి 30న కాంగ్రెస్ మద్దతును ఉపసంహరించుకోవడంతో దేవెగౌడ ప్రభుత్వం పడిపోయింది. ఏప్రిల్ 11న దేవెగౌడ విశ్వాస తీర్మానంలో ఓడిపోయి రాజీనామా చేశారు. ఈ విశ్వాస తీర్మానం సందర్భంగానే దివంగత బీజేపీ నేత ప్రమోద్ మహాజన్ లోక్‌సభలో అద్భుత ప్రసంగం చేశారు.

'నాది అతిపెద్ద పార్టీ.. ప్రతిపక్షంలో ఉన్నాను'

'నేను ప్రమోద్ మహాజన్. లోక్‌సభ సభ్యుడిని. నేను అతిపెద్ద పార్టీకి చెందినవాడిని, అయినా ప్రతిపక్షంలో ఉన్నాను. కాంగ్రెస్ ఎంపీ బల్లవ్ పాణిగ్రాహి రెండో అతిపెద్ద పార్టీకి చెందినవారు. ఆ పార్టీ ప్రభుత్వంలో లేకపోయినా దానికి మద్దతు ఇస్తోంది. సీపీఐ(ఎం) ఎంపీ ఎంఏ బేబీ మూడో అతిపెద్ద పార్టీకి చెందినవారు. యునైటెడ్ ఫ్రంట్ కూటమిలో ఉన్నా, ఆయన ప్రభుత్వంలో లేరు. ఎంపీ రమాకాంత్ ఖలప్ ఆయన పార్టీ (మహారాష్ట్రవాది గోమంతక్ పార్టీ)లోని ఏకైక సభ్యుడు. అయినప్పటికీ ఈ ప్రభుత్వంలో భాగంగా ఉన్నారు. ఇదెంతో విచిత్రమైన వైరుధ్యం. ఎందుకంటే అతిపెద్ద పార్టీ ప్రతిపక్షంలో ఉంది. కేంద్ర మంత్రి మండలిలో ఒకే ఒక ఎంపీని కలిగిన పార్టీ ఉంది. అంటే చిన్నచిన్న పార్టీలు కూడా ప్రభుత్వాన్ని శాసిస్తున్నాయి. ఇకపై ఇలాంటి మరిన్ని ఆశ్చర్యకరమైన పరిణామాలు సంభవించే అవకాశాలు ఉన్నాయి. పెద్దదే అయినప్పటికీ విచ్ఛిన్నమైన కూటమికి నాయకుడిగా దేవెగౌడ నిలిచారు' అని ప్రమోద్ మహాజన్ పేర్కొన్నారు.

విచిత్ర వివాహంలా యునైటెడ్ ఫ్రంట్ కూటమి

'ఈ కేంద్ర ప్రభుత్వం మనుగడ గురించి ఆందోళన వ్యక్తమవుతున్నప్పటికీ, ప్రధానమంత్రిగా ఉన్న దేవెగౌడ నిశ్చింతగా నిద్రపోతున్నట్లు చాలాసార్లు కనిపించారు. యునైటెడ్ ఫ్రంట్ కూటమి ఏర్పాటే ఒక విచిత్రమైన వివాహంలా కనిపించింది. ఇందులో పెళ్లికొడుకు (దేవెగౌడ), పెళ్లికూతురి తండ్రి (కాంగ్రెస్ అధ్యక్షుడు సీతారాం కేసరి) మొదటి రోజు నుంచే ఒకరితో ఒకరు తలపడటం మొదలుపెట్టారు. హనీమూన్ మొదలుకాకముందే, వారు విడాకుల అంచుకు చేరుకున్నారు. బయటి నుంచి మద్దతు ఇవ్వడం అంటే, ఎవరో మీ నిచ్చెనను పట్టుకొని, మీరు చివరి మెట్టుకు చేరుకోగానే దాన్ని లాగేయడం లాంటిది. ఇది మద్దతులా కాకుండా, ప్రభుత్వాన్ని కూలదోయడానికి చేస్తున్న సన్నాహంలా కనిపిస్తోంది' అని ప్రమోద్ మహాజన్ వ్యాఖ్యానించారు.

# అందుకే సువేందుకు సీఎం పీఠం- కుల, సంస్థాగత సమీకరణాల వ్యూహం

మొదటి పేజి తరువాయి

బంగాల్ బీజేపీలో ఆర్ఎస్ఎస్ నేపథ్యం కలిగిన ఎమ్మెల్యేలు చాలామందే ఉన్నారు. కానీ ఆర్ఎస్ఎస్ నేపథ్యం లేని సువేందు అధికారినే సీఎంగా బీజేపీ పెద్దలు ఎంపిక చేయడానికి కారణం ఏంటి? రాజకీయ, వ్యూహాత్మక, సామాజిక సమీకరణాలు ఏంటి? పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు సువేందు సారథ్యంలో ఇప్పుడు బీజేపీ ఏ వర్గాలు, ప్రాంతాలపై ఫోకస్ పెట్టనుంది? అసలు ఇప్పుడు బీజేపీ ముందున్న లక్ష్యాలు ఏంటి 2021లో నందిగ్రామ్‌లో, 2026లో భవానీపూర్‌లో తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) అధినేత్రి మమతా బెనర్జీని ఓడించడం ద్వారా రాజకీయాల్లో తన స్థాయిని సువేందు పెంచుకున్నారు. ఈ సంచలన విజయాలకు బహుమతిగా ఇప్పుడు సీఎం పదవి ఆయన్ను వరించింది. దీంతోపాటు సామాజిక సమీకరణాల పరంగా, సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేయాలనే దీర్ఘకాలిక లక్ష్యంతో సువేందుకు కమలదళం పట్టం కట్టింది.

### తొలి ఓబీసీ సీఎంగా సువేందు

బయటి పార్టీ, ఉన్నత వర్గాల పార్టీ అనే రాజకీయ అపవాదును బంగాల్‌లో చెరుపుకునే దిశగా బీజేపీ అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా ఈ రాష్ట్రంలో తొలి బీజేపీ సీఎం అయ్యే అవకాశాన్ని ఓబీసీ వర్గంలోని మహిష్యా కులానికి చెందిన సువేందు అధికారికి ఇచ్చింది. దీంతో బంగాల్ తొలి ఓబీసీ సీఎంగా ఆయన రికార్డును సృష్టించారు. శుక్రవారం కోల్‌కతాలో జరిగిన బీజేపీ శాసనసభాపక్ష సమావేశంలో సువేందు అధికారిని శాసనసభాపక్ష నేతగా ఎన్నుకున్నారు. ఈ మేరకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్వయంగా ప్రకటించారు. సువేందు అధికారి ముఖ్యమంత్రి అయితే బంగాల్‌లో బీజేపీ పూర్తిస్థాయిలో సంస్థాగతంగా బలోపేతం అవుతుందని నాయకత్వం భావిస్తోంది.

బంగాల్ జనాభాలో సుమారు 10 శాతానికిపైగా మహిష్యా కులస్తులు ఉన్నారు. సువేందు అధికారి ఈ కులానికి చెందిన నాయకుడే. ఆయనకు సీఎంగా అవకాశాన్ని ఇవ్వడం ద్వారా మహిష్యా కులస్తులతో పాటు యావత్ ఓబీసీ వర్గం మనసులను బీజేపీ గెల్చుకుంది. ఇప్పటివరకు బంగాల్‌కు సీఎంలు అయిన నేతల జాబితాను చూస్తే, దాదాపు అందరూ బ్రాహ్మణ, కాయస్థ లేదా బైద్య వంటి అగ్రవర్ణాలకు చెందినవారే ఉన్నారు.

### బీజేపీ విజయానికి కారణం ఈ వర్గాలే!

2026 బంగాల్ ఎన్నికల తీర్పుతో ఒక విషయం స్పష్టమైంది. ఇప్పుడు బంగాల్ సచివాలయానికి దారిని చూపించేది ఓబీసీ కులాలు, వ్యవసాయ వర్గాల ప్రజలేనని వెల్లడైంది. సువేందు అధికారి ప్రాతినిధ్యం వహిస్తున్న మహిష్య సామాజిక వర్గం (ఓబీసీ) దక్షిణ బంగాల్‌లో బీజేపీకి అండగా నిలిచింది. మహిష్యులు ఒక ఆధిపత్య వ్యవసాయ కులం. వీరు మేదినీపూర్ ప్రాంతంలో, దక్షిణ బంగాల్‌లోని కొన్ని ప్రాంతాల్లో అధిక సంఖ్యలో ఉన్నారు. మైనారిటీల ఏకీకరణ వైపు టీఎంసీ మొగ్గు చూపడంతో తాము పక్కకు నెట్టబడ్డామని వారు భావించారు. అందుకే టీఎంసీ కంచుకోటలుగా ఉన్న అసెంబ్లీ స్థానాల్లో ఈసారి బీజేపీ విజయానికి ఓబీసీ వర్గాలు అండగా నిలిచాయి. సువేందు అధికారి తనను తాను ఒక సాధారణ వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన భూమిపుత్రుడిగా చిత్రించుకోవడంలో సఫలమయ్యారు. ఇక ఎస్సీ వర్గాలైన నమశూద్ర (మతువా), రాజబన్షీ వంటి వర్గాలు తమ పౌరసత్వం, ఆత్మగౌరవం కోసం బీజేపీని ఎంచుకున్నాయి. దాదాపు 68 ఎస్సీ రిజర్వుడ్ స్థానాల్లో బీజేపీ క్లీన్ స్వీప్ చేయడం దీనికి నిదర్శనం.

### ఓబీసీ, మతువా, రాజబన్షీలపై ఫోకస్

బంగాల్‌లో బీజేపీ కేవలం భద్రలోక్ సామాజిక వర్గానికే పరిమితమని తొలుత భావించేవారు. భద్రలోక్ వర్గంలో బ్రాహ్మణ,



కాయస్థ, బైద్య కులాలు ఉన్నాయి. బంగాల్ రాజకీయాలను దశాబ్దాల పాటు భద్రలోక్ వర్గం నేతలే శాసించారు. జ్యోతి బసు నుంచి మమతా బెనర్జీ వరకు సీఎంలు అయిన వారిలో సింహభాగం మంది భద్రలోక్ వర్గీయులే. మమతా బెనర్జీ బంగాలీ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. జ్యోతి బసు సంపన్న బంగాలీ కాయస్థ కుటుంబంలో జన్మించారు. ఇప్పుడు బీజేపీ బంగాల్ రాజకీయాల్లో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టింది. సీఎం పదవిని తొలిసారిగా ఓబీసీ వర్గం నేత సువేందు అధికారికి కేటాయించింది. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీని ఆశీర్వదించిన ఓబీసీల రుణాన్ని ఈవిధంగా కమలదళం తీర్చుకుంటోంది. తాము భద్రలోక్ వర్గానికే పరిమితం కాదని, అన్ని వర్గాలకూ రాజకీయ అవకాశాల్ని కల్పిస్తామనే సంకేతాల్ని షెడ్యూల్డ్ కులాల(ఎస్సీ) కేటగిరీలోని నమశూద్ర (మతువా), రాజబన్షీ వర్గాల్లోకి పంపింది. రాష్ట్రంలోని మొత్తం 294 అసెంబ్లీ స్థానాల్లో సుమారు 80 నుంచి 100 సీట్లలో గెలుపోటములను నమశూద్ర (మతువా), రాజబన్షీ వర్గాలే నిర్ణయిస్తాయి. ఈ రెండు కీలక వర్గాల మద్దతు లభించబట్టే ఈ ఎన్నికల్లో బీజేపీ 207 సీట్లను గెల్చుకోగలిగింది.

# ప్రాపర్టీ టాక్స్ విషయంలో పాత విధానాన్ని కొనసాగిస్తున్నాం

మొదటి పేజి తరువాయి

మాస్టర్ ప్లాన్ అవసరమని ఆయన తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించామని మంత్రి వెల్లడించారు. నగరం అభివృద్ధి చెందాలి అంటే మాస్టర్ ప్లాన్ అవసరం. 6,836 చదరపు కి.మీ పరిధిలో వీఎంఆర్డీఏ ఉంది. 4,387.36 చదరపు కిలోమీటర్ల పరిధిలో మాస్టర్ ప్లాన్ సిద్ధమైంది. మిగిలిన ప్రాంతంలో రానున్న అక్టోబర్ నెలకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తాం. వీఎంఆర్డీఏ మాస్టర్ ప్లాన్‌పై వచ్చిన వినతులపై సమీక్షలో చర్చ జరిపాం. ఎమ్మెల్యేలు తీసుకువచ్చిన వినతులు 90 శాతం పైగా పరిష్కారం చూపాం. 2021లో రూపొందించిన మాస్టర్ ప్లాన్‌ను రీవిజిట్ చేయాలని ప్రజా ప్రతినిధులు సీఎంను కోరారు. దీనిపై భారీ ఎత్తున అభ్యంతరాలు వచ్చాయి. తొలుత 3720 అభ్యంతరాలు రాగా రెండవ సారి 1236 అభ్యంతరాలు వచ్చాయి. సమీక్షకు హాజరుకాని ఎమ్మెల్యేలతో చర్చించి మాస్టర్ ప్లాన్ ప్రకటిస్తాం' అని మంత్రి నారాయణ తెలిపారు. 'హైదరాబాద్ తరహాలో విశాఖలో సెమి రింగ్ రోడ్డు నిర్మించాలని సీఎం చంద్రబాబు ప్రతిపాదించారు. రాంబిల్లి



నుంచి భోగాపురం వరకు 102 కి.మీ మేర సెమి రింగ్ రోడ్డు నిర్మాణం. ఈనెల చివరికి సెమి రింగ్ రోడ్డు డీపీఆర్ సిద్ధం అవుతుంది. అలానే భోగాపురం విమానాశ్రయంకు బీచ్ కారిడార్ ప్రతిపాదన ఉంది. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల్లో ఎస్టీపీలు ఏర్పాటు చేస్తున్నాం. ప్రాపర్టీ టాక్స్ విషయంలో పాత విధానాన్ని కొనసాగిస్తున్నాం' అని మంత్రి నారాయణ వెల్లడించారు.

# సంపాదకీయం

## విజయ్ విజయంలో పాఠాలు, హెచ్చరికలు!

ప్రజాస్వామ్యంలో ఎంత బలముందో ఎన్నికల ఫలితాల రోజు మనకు అర్ధమవుతుంది. కొన్నిసార్లు అద్భుతాలు జరగవచ్చు. అసోం, పశ్చిమ బంగ, తమిళనాడు, కేరళం, పుదుచ్చేరి (యూటీ) అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఆ బలాన్ని, అద్భుతాన్ని మన ముందు ఆవిష్కరించాయి. ఈ ఐదు అసెంబ్లీల తాజా ఎన్నికల్లో దిగ్భ్రాంతిని, ఆశ్చర్యాన్ని ఎక్కువగా కలిగించినది తమిళనాడు ప్రజా తీర్పు. రెండు బలమైన పార్టీలు పాతుకుపోయినప్పుడు, అవి ఎంతో కొంత కొంత మంచి చేస్తున్నప్పుడు.. వాటిని ఇంటికి పంపించేసి కొత్తపార్టీని అధికారంలోకి తీసుకురావటం మన దేశ పరిస్థితుల్లో దాదాపు అసాధ్యం. కానీ, తమిళనాడు ప్రస్తుత శాసనసభ ఎన్నికల్లో అదే జరిగింది. ద్రవిడ పార్టీల మూస రాజకీయానికి గండిపడింది. ప్రస్తుతమున్న రాజకీయం కొనసాగటం సాధ్యం కాదు, ప్రజలు ఎప్పుడైనా ప్రభుత్వాల జాతకాలను తారుమారు చేయవచ్చు, కొత్త నేతలను, కొత్త పార్టీలనూ తీసుకురావచ్చు.. అన్నది తమిళ ప్రజల తీర్పులోని నిష్కర్ష. ఇది మంచి సంకేతం. అలాంటి హెచ్చరిక లేకపోతే పాతుకుపోయిన పార్టీలు తాము తప్ప ప్రజలకు ఇంకెవరూ గతిలేరని భావించే అవకాశముంది. దాన్నుంచి బయటపడటానికి ఇది మంచి అవకాశం. ఈ దేశ ప్రజాస్వామ్యంలో ఎలాంటి మార్పులు తేవాలి, ప్రజల్లో అసంతృప్తిని ఏ రకంగా తొలగించాలి ఇత్యాది అంశాలపై పార్టీలు ఇకనైనా దృష్టి పెడితే మంచిది.కానీ తమిళ ప్రజాతీర్పులో ప్రమాద ఘంటిక కూడా ఉంది. మంచి పాలనతో రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలబెడుతున్న పార్టీలను తిరస్కరించి కొత్త పార్టీకి పట్టం గట్టారంటే.. క్షణాల్లో మార్పు రావాలన్న కోరిక ప్రజల్లో కనిపిస్తోంది. ఈ సోషల్ మీడియా యుగంలో తమ జీవితాల్లోనూ అద్భుతాలు జరగాలని కోరుకుంటున్నట్లు కనిపిస్తుంది. వెంటనే మార్పు జరగాలనే కాంక్షతో, తొందరపాటుతో, ఆకాంక్షలు త్వరితంగా నెరవేరటంలేదనే అసంతృప్తితో గనక ఎన్నికల్లో ఓట్లు వేయటానికి ప్రజలు సిద్ధపడితే దేశంలో అస్థిరత పెరిగే అవకాశం ఉంది. కాబట్టి.. ఒకపక్కన అవకాశం, మరోపక్కన ప్రమాదం. దీన్ని కొంచెం లోతుగా అధ్యయనం చేసి పాఠాలు నేర్చుకోవాలి. తమిళనాడులో మైనారిటీలు క్రైస్తవులు, ముస్లింలు దాదాపు అందరూ విజయ్ పార్టీకి ఓటు వేశారు. అదే విధంగా 20 శాతంగా ఉన్న దళితులూ విజయ్ పార్టీ 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే)కి ఓటు వేసినట్లు అంచనా. సంక్షేమ పథకాలను సమర్థంగా అమలు చేస్తున్న తమిళనాడులో ప్రజలు ఇలా ఓటు వేయటంపై మనం వెంటనే మేలుకోనట్లయితే, మన రాజకీయంలో ఉన్న పొరపాట్లు సవరించుకోనట్లయితే.. మూల్యం చెల్లించుకోకతప్పదు. రాజకీయ పార్టీలు, అందులోనూ సాంప్రదాయ రాజకీయ పార్టీలు జాతీయ స్థాయిలో అధికారంలో ఉన్న బీజేపీ, దాని మిత్రపక్షాలు కావచ్చు, రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న ఇతర పార్టీలు కావచ్చు యధాలాపంగా ఈ పరిణామాన్ని తీసుకోకూడదు. సమాజంలో అట్టడుగున ఏం జరుగుతున్నదో గమనించాలి. పొరుగు శ్రీలంకలో అలా సరైన సమయంలో గమనించకపోవటం వల్ల ఆ దేశంలో ఏం జరిగిందో చూశాం. ఆ దేశ ప్రజలు ప్రధాన పార్టీలు రెండిటినీ తిరస్కరించి జనతా విముక్తి పెరమున (జేవీపీ) నేత అనూర కుమార దిస్సనాయకేను అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. అదేవిధంగా, నేపాల్‌లో బాలేంద్రప్రా. పెద్ద విప్లవంలా పరిణామాలు జరిగాక, అన్ని ప్రధాన పార్టీలనూ ఇంటికి పంపించేసి కొత్తగా వచ్చిన రాష్ట్రీయ స్వతంత్ర పార్టీ వేదిక ద్వారా బాలేంద్రప్రాని ప్రధానమంత్రిని చేశారు. తమిళనాడులోనూ ఆ రకమైన భావజాలం కొంత కనిపిస్తుంది. కానీ అక్కడి పరిస్థితులు వేరు. శ్రీలంకలోగానీ, నేపాల్‌లోగానీ ప్రధాన పార్టీలు ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయాయి. ఉప్పెనలా ప్రజలు తిరగబడ్డాక జరిగిన ఎన్నికల్లో కొత్త పార్టీలొచ్చాయి. తమిళనాడులో పరిస్థితి అది కాదు. దేశంలోనే సమర్థ పాలన నందిస్తున్నారు, ఆర్థిక ప్రగతి బాగా ఉంది అనుకున్నా తిరస్కరించారంటే.. ప్రజలు చాలావేగంగా జీవితాల్లో మార్పు రావాలని కోరుకోవటం ప్రస్ఫుటమవుతోంది. ప్రజలకు నచ్చచెప్పగలగాలి, మార్పు అంత వేగంగా జరగకపోవచ్చని తెలియచెప్పాలి. అధికారాన్ని వికేంద్రీకరించి, ప్రజలకు భాగస్వామ్యం కల్పించగలగాలి. ఇక ఓట్లకు విజయ్ పార్టీ డబ్బులు పంచినట్లు దాఖలాలు లేవు. మిగతా దక్షిణాది రాష్ట్రాలలో కేరళం మినహాయిస్తే, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటకలో వలే తమిళనాడులోని పార్టీలూ పుష్కలంగా డబ్బు పంచుతున్నాయి. డబ్బులున్నవారికే ఎన్నికల్లో సీట్లు ఇస్తున్నాయి. విజయ్ పార్టీ అలా కాదు. డబ్బుల ప్రభావం లేకుండా విజయం సాధించిందని చెబుతున్నారు. ఇది ఆలోచించదగ్గ అంశం. ఆహ్వానించదగ్గ పరిణామం. చిరంజీవి, పవన్ కళ్యాణ్, కమల్ హాసన్ లాంటి వారికి దక్కని విజయం విజయ్ పార్టీకే ఎలా దక్కిందో మనకు తెలుసు అనుకుంటే, మనల్ని మనం మోసం చేసుకోవటమే అవుతుంది. పాతుకుపోయిన పార్టీలు బలంగా ఉన్నప్పుడు, రెండు పార్టీల మధ్య గట్టి పోటీ ఉన్నప్పుడు, మూడవ పార్టీకి మన ఎన్నికల వ్యవస్థలో స్థానం చాలా తక్కువ. కాబట్టి, మూడో పార్టీ గెలవలేక పోవడం ఆశ్చర్యమేమీ కాదు. ఎన్నికల సమయంలో సమాచారం ప్రకారం.. టీవీకే ఒక ప్రభావశీల పార్టీగా ఉంటుందిగానీ, ఎన్నికల్లో గెలిచే స్థాయి దానికి ఉండదని భావించాను. అసలు ప్రధాన పార్టీలనే పక్కనపెట్టి టీవీకే విజయం సాధించే అవకాశం వస్తుందని ఊహించలేదు. సకల జీవన రంగాలలో మార్పు వేగంగా రావాలనే ప్రజల ఆరాటానికి టీవీకే సంచలన విజయం ఒక సంకేతం. సాంప్రదాయ రాజకీయాలు ఉన్నవి ఉన్నట్లు కొనసాగిస్తే, అంటే, డబ్బు, కులం వంటివి తప్ప.. సామర్థ్యం, ప్రజల ఆకాంక్షలు నెరవేర్చటం, మౌలిక మార్పులు తేవటం మాకు అనవసరం అనే రకంగా వ్యవహరిస్తే ఇక కాలం చెల్లినట్లే. అయితే అక్కడి ప్రజలతో నేరుగా మాట్లాడకుండా, మనం కచ్చితంగా ఇది ఏ స్థాయిలో మార్పు అనేది చెప్పలేం.

## నాణ్యత కాదు... ఖర్చులు పెరిగాయ్!



ఏ యంత్రాన్ని చూసినా మనకు నట్లు, బోల్టులు, స్క్రూలు, వాషర్లు, రివెట్లు, స్టడ్స్ వంటివి కనిపిస్తాయి కదా! వీటినే ఫాస్టెనర్లు అంటారు. రెండు లేదా అంతకంటే ఎక్కువ విడిభాగాలను పట్టి ఉంచడానికి ఇవి చాలా అవసరం. అసలు ఫాస్టెనర్లు లేకుండా రైల్వే, ఎలక్ట్రానిక్స్, ఏరోస్పేస్ వంటి రంగమేదీ ఉండదు. అయితే, ఇవి తప్పనిసరిగా భారతీయ ప్రమాణాల సంస్థ(బీఐఎస్) నిర్దేశించినట్లే ఉండాలంటూ కేంద్ర వాణిజ్య, పరిశ్రమలశాఖ 2024లో నాణ్యతా నియంత్రణ ఉత్తర్వు(క్యూసీవో) జారీచేసింది. కానీ, దీనివల్ల ఖర్చులు భారీగా పెరగడంతో ఫాస్టెనర్ తయారీ సంస్థలు చేతులెత్తేస్తున్నాయి. భారతీయ ఫాస్టెనర్ పరిశ్రమ 2024-25 నాటికే ఏటా పది లక్షల టన్నులకు మించిన ఉత్పత్తి సామర్థ్యాన్ని సంతరించుకుంది. ఆటోమోటివ్ ఉత్పత్తులు, మౌలిక సదుపాయాల నిర్మాణం పెరుగుతుండటం, 'మేక్ ఇన్ ఇండియా' వంటి ప్రభుత్వ కార్యక్రమాల వల్ల వీటికి డిమాండ్ అధికంగా ఉంటోంది. ఇప్పటికీ వివిధ లోహాలతో తయారయ్యే ఫాస్టెనర్లే అత్యధికంగా ఉత్పత్తి అవుతున్నా, ప్లాస్టిక్‌వీ జోరందుకున్నాయి. ఆటోమోటివ్, నిర్మాణ, తయారీ రంగాల్లో ఉపయోగించే ఫాస్టెనర్లు నిర్దిష్ట నాణ్యత, భద్రతను కలిగి ఉండేలా చూడాలన్నదే 'క్యూసీవో ఉత్తర్వు' ఉద్దేశం. అయితే, దీనివల్ల ఖర్చులు పెరగడమే తప్ప నాణ్యత మెరుగుపడింది లేదు. పెరిగిన ఖర్చులు ఉత్పత్తికి ఆటంకం కలిగిస్తూ సరఫరాను తగ్గిస్తున్నాయని పారిశ్రామిక వర్గాలు గగ్గోలు పెడుతున్నాయి. ఉత్పత్తి ఖర్చులో ఫాస్టెనర్ల వాటా ఒక శాతం కంటే తక్కువే అయినప్పటికీ, అవి లేకపోతే యంత్రాలు నడవక పెద్ద పరిశ్రమలు ఆగిపోయే ప్రమాదముంది.

### 'భారత్‌లో తయారీ'కి చేటు

ఫాస్టెనర్లు చిన్న బ్యాచ్‌లలో, భారీ వైవిధ్యంతో ఉత్పత్తి అవుతాయి. తరచూ ఒకే యంత్రంపై వీటిని తయారు చేస్తారు. క్యూసీవో ఉత్తర్వు విధిస్తున్న 'ఒక ఉత్పత్తి-ఒక లైసెన్స్' విధానం వీటి ఉత్పత్తిలో జాప్యానికీ, అనిశ్చితికీ దారితీస్తోంది. ఖరీదైన బీఐఎస్ సర్టిఫికేషన్ సరఫరాదారులను దూరం చేయడమే కాకుండా, కీలక ఉత్పత్తి సాధనాల ధరలను పెంచుతోంది. భారత్ ఫాస్టెనర్లను ఎగుమతి చేస్తున్నా, ప్రత్యేక రకాలను మాత్రం దిగుమతి చేసుకుంటోంది. తయారీ రంగానికి కావాల్సిన ఈ విడిభాగాలు నిరాటంకంగా సరఫరా కావాలంటే స్వేచ్ఛా వాణిజ్యం చాలా కీలకం. ఈ క్రమంలో ఫాస్టెనర్లపై ఉన్న క్యూసీవో ఉత్తర్వును తొలగించాలనే డిమాండ్లు వస్తున్నాయి. ఈ ఉత్తర్వు ఇప్పటికే సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల(ఎంఎస్ఎంఈ) ఉత్పత్తిని తగ్గిస్తోందనీ, ఆటోమొబైల్స్, మౌలిక సదుపాయాల వంటి రంగాల్లో సరఫరాకు అడ్డంకులు సృష్టిస్తోందనీ పారిశ్రామిక వర్గాలు పేర్కొంటున్నాయి. ఫాస్టెనర్ల ధర తక్కువే కానీ, ఉత్పత్తికి చాలా అవసరమైనవి. దాంతో చిన్నపాటి ఆటంకాలు కూడా సరఫరా గొలుసులపై ప్రభావం చూపుతూ, 'భారత్‌లో తయారీ' లక్ష్య సాధనను ఆలస్యం చేస్తున్నాయి. పరిమాణం, గ్రేడ్, కోటింగ్ ఆధారంగా అనేక రకాల ఫాస్టెనర్ ఉత్పత్తులకు విడివిడిగా బీఐఎస్ ధ్రువీకరణ తప్పనిసరి అవుతోంది. దాంతో ఖర్చులు తడిసిమోపెడు అవుతున్నాయని చాలామంది విదేశీ సరఫరాదారులు మార్కెట్ నుంచి నిష్క్రమించారు. ఫలితంగా తక్కువ పరిమాణంలో అవసరమయ్యే ప్రత్యేక ఫాస్టెనర్లకు కొరత ఏర్పడి, కొన్ని అధీకృత సంస్థలు అధిక ధరలు వసూలు చేస్తున్నాయి. ఇక ఎంఎస్ఎంఈలపైనా ఖర్చుల భారం అధికంగా ఉంటోంది. భారత ఫాస్టెనర్ ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు తెలిపినదాని ప్రకారం, లైసెన్స్‌కు రూ.80వేల నుంచి రూ.లక్ష వరకు, ఒక్కో రకం పరీక్షకు సుమారు పాతికవేల రూపాయలు, సొంత ల్యాబ్ సౌకర్యాల కోసం రూ.30లక్షల నుంచి రూ.40లక్షల వరకు ఖర్చవుతోంది. పరిశ్రమ చిన్నచిన్న విభాగాలుగా విడిపోయి ఉండటం వల్ల, 'ఒక ప్రమాణం, ఒక లైసెన్స్' ఆలోచన ఆచరణలో సాధ్యం కావడంలేదు.

### చిన్న జాప్యం... పెద్ద ప్రభావం!

దేశంలో ప్రస్తుతం నాణ్యమైన డ్రైవాల్, చిప్‌బోర్డ్ స్క్రూలు అందుబాటులో లేవని భారత ఎంఎస్ఎంఈల సమాఖ్య కార్యనిర్వాహక సభ్యుడు శౌనక్ రుంగ్టా పేర్కొన్నారు. 'క్యూసీవో'తో పెరిగిన ఆర్థిక భారం వల్ల ఈ స్క్రూలకు స్వదేశీ సరఫరాదారులు లేకుండా పోయారని వివరించారు. ఫాస్టెనర్ క్యూసీవోను తొలగించాలని గౌబా కమిటీ సిఫార్సు చేసినప్పటికీ, విధానంలో మార్పు రాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల తమ సంస్థ టర్నోవర్ సగం తగ్గిపోయిందని, ఇలాగే కొనసాగితే మూసివేత తప్పదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రైల్వే, రక్షణ తదితర రంగాలు ఫాస్టెనర్లకు ఇప్పటికే కఠినమైన నాణ్యత తనిఖీలను చేపడుతున్నాయి వాటికి కొత్త క్యూసీవోలు అక్కర్లేదు. కాబట్టి, కీలక వస్తువులకు మాత్రమే క్యూసీవోను వర్తింపజేస్తూ ఇతర ఫాస్టెనర్లకు సరళమైన నియమాలను తీసుకురావడం ఉత్తమం. భారతదేశ ఫాస్టెనర్ ఎగుమతుల విలువ 88.23 కోట్ల డాలర్లు. వీటిలో 29.8శాతం అమెరికాకు వెళ్తున్నాయి. ఆ తరవాతి స్థానాల్లో నెదర్లాండ్స్(9.4శాతం), యూఏఈ(9.3), జర్మనీ(8.5) నిలుస్తున్నాయి. అదే సమయంలో, భారతదేశ ఫాస్టెనర్ దిగుమతుల్లో 24.6శాతం చైనా నుంచి వస్తున్నాయి. తదుపరి స్థానాలను జపాన్(13.3), దక్షిణ కొరియా(9.9), జర్మనీ(9.8శాతం) ఆక్రమిస్తున్నాయి. ఈ దేశాల నుంచి మొత్తం 113 కోట్ల డాలర్ల విలువైన హై-ప్రిసిషన్ ఫాస్టెనర్లు మన దగ్గరికి వస్తున్నాయి. ఇలా పరస్పరాశ్రిత పరిస్థితి నెలకొన్న ఫాస్టెనర్లలో స్వేచ్ఛా వాణిజ్యం చాలా అవసరం. నియంత్రణపరమైన అడ్డంకులు, ధ్రువీకరణ ఇబ్బందుల వల్ల కలిగే ఏ చిన్న జాప్యమైనా ఆటోమొబైల్, మౌలిక సదుపాయాలు, ఎలక్ట్రానిక్స్ వంటి పరిశ్రమలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. అందువల్ల, పరిశ్రమలకు అవసరమైన అన్నిరకాల ఫాస్టెనర్లు సకాలంలో అందేలా ప్రభుత్వ విధానాలు ఉండాలి.

## రాజకీయాలకు గొప్ప సందేశం!



తమిళనాడులో విజయ్ సృష్టించిన రికార్డు విశేషాలనే మనం చెప్పుకొంటున్నాం, చర్చిస్తున్నాం. నిజానికి స్టాలిన్ గురించి కూడా అంతకంటే గొప్పగానే మాట్లాడుకోవాలి. పూర్వ కాలంలో రాజ్యాలను మలుపుకొన్నట్టుగా, వర్తమాన కాలంలో రాష్ట్రాలను సాధించుకోవడంలో ఎన్నెన్నో అనైతికథలు వింటున్నాం. ఆ ప్రకారం తిరిగి అధికారం చేజిక్కించుకునే అవకాశం ఉన్నప్పటికీ స్టాలిన్ ఆ దిశగా ఏమాత్రం ధ్యాస పెట్టకుండా పాలిటిక్స్‌లో ఆరోగ్యకరంగా, ఆదర్శ ప్రాయంగా వ్యవహరిస్తున్నారు. ఎంతో ఫెయిర్‌గా తమిళనాట నవీన రాజకీయాలకు చిరునామాగా నిలుస్తున్నారు స్టాలిన్.

### కక్షపూరిత రాజకీయాలకు పోకుండా..

తాను 2021లో ముఖ్యమంత్రి అయి అవడంతోనే చాలా హుందాగా, బాధ్యతాయుతంగా, నిర్మల విధానాలు అవలంబించారు స్టాలిన్. తమిళనాడులో అమ్మగా పేరొందిన జయలలిత పేరిట ఉన్న అమ్మ క్యాంటీన్లను అలానే ప్రజలకు అందుబాటులో ఉంచారు. పేరు, ఫొటోలు మార్చలేదు. జయలలిత ఫొటోలు గల సంక్షేమ పథకాల సామగ్రిని కూడా యథావిధిగా పంపిణీ చేయించారు. రాజకీయ ప్రచార యావ కోసం ప్రజా ధనాన్ని ఎక్కడా వృధా కానివ్వలేదు. జయలలిత ఫొటోలపై ఈర్ష్య అసూయ ద్వేషాలు తనలో పొడ సూపనీయలేదు. ఆ విధంగానే కాదు, తమిళనాట 40 ఏళ్ల సాధారణమైన కక్ష, ద్వేషపూరిత రాజకీయాల జోలికి పోలేదు.

### ఓడిన మరుదినమే ప్రజల వద్దకు..!

తన పరిపాలనలో సామాజిక సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే నీటి ప్రాజెక్టులు, ఫ్లై ఓవర్లు వంటి సౌలభ్యాలను దరిచేర్చారు. కొన్ని అంశాల్లో విభేదిస్తూ తన కచ్చితత్వంతో విమర్శలు ఎదుర్కొన్నారే కానీ, తమిళనాట పాలన, రాజకీయాలను భ్రష్టు పట్టించలేదు. ఇప్పుడు అధికారం కోల్పోయి, తన పార్టీ డీఎంకే ప్రధాన ప్రతిపక్షం స్థితిలోకి చేరింది. ఇక్కడ మరీ విషాదం, బాధాకరం ఏమంటే.. అసెంబ్లీకి పోటీలో తాను స్వయంగా ఓటమి పాలవడం.

### అనైతిక ఎత్తులపై ఆసక్తి లేని నేత!

అయినప్పటికీ తాను పోటీ చేసి, పరాజయం పాలైన నియోజకవర్గానికి మరుసటి రోజే వెళ్లారు. ప్రజలను కలిశారు. ఓటేసిన పౌరులకు కృతజ్ఞతలు చెప్పారు. ఓడిపోయినప్పటికీ తమ వద్దకు స్టాలిన్ రావడంతో కార్యకర్తలు, ప్రజలు కన్నీటి పర్యంతం అయ్యారు. పేరుకు తగ్గట్టుగానే ఉక్కు మనిషి అయినా స్టాలిన్ కూడా ఆ క్షణాల్లో భావో ద్వేగానికి లోనయ్యారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో, ముఖ్యమంత్రి పీఠం ఎక్కడంలో టీవీకే విజయ్‌కి 11 మంది ఎమ్మెల్యేలు తక్కువై తమిళనాట రాజకీయ అనిశ్చితి ప్రస్తుతం నెలకొంది. ఈ స్థితిలో తనకు అవకాశం ఉన్నప్పటికీ రాజకీయంగా సొమ్ము చేసుకునే అనైతిక ఎత్తులపై స్టాలిన్ ఆసక్తి చూపడం లేదు.

### విజయ్‌కి సలహాలు ఇస్తూనే...

కూటమి ధర్మాన్ని విస్మరించి కాంగ్రెస్ పార్టీ స్టాలిన్‌ను సంప్రదించకుండానే విజయ్‌కి మద్దతు ప్రకటించింది. వామపక్షాలు, ఇతర రెండు పార్టీలతో స్టాలిన్ సమావేశమై టీవీకేకు మద్దతు అంశంలో స్వేచ్ఛగా నిర్ణయం తీసుకోవాలని తేల్చి చెప్పడం ద్వారానూ తన పెద్ద మనసును చాటుకున్నారు. అత్యధిక స్థానాలు సాధించిన పార్టీయే పాలన చేయాలనే సూక్ష్మాన్ని, తమిళ ప్రజల తీర్పు సారాన్ని మనసా, వాచా కర్మణా గౌరవిస్తూ అందుకు అనుగుణంగానే ఆయన ప్రతి దశలోనూ మెదులుతున్నారు. పైగా ఇప్పటి దాకా చేసిన ముఖ్యమంత్రి అనుభవం, వాస్తవ ఖజానా పరిస్థితి ప్రకారం విజయ్‌కి చక్కని సలహాలు ఇస్తున్నారు..

నెలకు తాను ఇచ్చినట్లు మహిళలకు రూ. వెయ్యి ఇవ్వాలనీ, విజయ్ ఇచ్చిన రూ. 2,500 హామీ ఇప్పటికిప్పుడు తనకు సాధ్యం కాకపోవచ్చనే సానుకూల దృక్పథంతో సూచనలు ఇస్తున్నారు. అంటే, దొడ్డి దారిన ప్రభుత్వాన్ని వశపర్చుకునే దురాశ, దురాలోచన, అధికార దాహం తనలో ఏమాత్రం లేదని ఈ విధంగానూ స్టాలిన్ సంకేతం ఇచ్చారు. తమ పార్టీ ప్రజాస్వామ్య బద్ధంగానే, ప్రజా తీర్పుతోనే తిరిగి అధికారంలోకి రావాలే కానీ, ఇతరత్రా మార్గాల్లో కాదని వర్తమాన రాజకీయాలకు గొప్ప సందేశం ఇస్తోన్న స్టాలిన్ ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారు.

## గీతన్నల బతుకు దినదిన గండం



తెలంగాణ గడ్డపై గౌడన్నల కష్టం ప్రాచీనమైనది, అత్యంత సాహసోపేతమైనది. ఆకాశానికి, భూమికి మధ్య వేలాడుతూ, ప్రాణాలను పణంగా పెట్టి కల్లు గీసే గీత కార్మికుడు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో, సంస్కృతిలోనూ కీలక పాత్రధారి. కానీ, నేడు ఆ గీతన్నల బతుకులు ఛిద్రమవుతున్నాయి. తాటి చెట్టు నుంచి ప్రమాదవశాత్తూ పడి ఎంతోమంది దుర్మరణం చెందుతుండగా, వేలాదిగా గాయపడుతున్నారు.తెలంగాణ వార్తలు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం ఆయా కుటుంబాలకు సవ్యంగానే ఆర్థిక భరోసా ఇచ్చింది. రేవంత్ సరార్ గీత కార్మికులపై శీతకన్ను వేస్తున్నది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గీత కార్మికుల సంక్షేమం పాతాళానికి పడిపోయింది. గీత కార్మికుడు చెట్టు పైనుంచి పడి మరణిస్తే ఇచ్చే ఎక్స్‌గ్రేషియా తక్షణమే రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతామని ఎన్నికల ప్రచార సమయంలో కాంగ్రెస్ నేతలు భరోసా ఇచ్చారు. ప్రమాదం జరిగిన 15 రోజుల్లోనే పరిహారం నేరుగా బాధిత కుటుంబ సభ్యుల ఖాతాల్లో పడేలా చేస్తామన్నారు. గీత వృత్తిని గౌరవప్రదంగా మారుస్తామని, ఆధునిక పరికరాలు అందిస్తామని హామీ ఇచ్చారు. కానీ నేడు వాస్తవ పరిస్థితి చూస్తే..గీతన్నలను ప్రభుత్వం గాలికి వదిలేసిందని స్పష్టమవుతున్నది. రెండున్నరేండ్లు గడుస్తున్నా. పెంచిన రూ.10 లక్షల పరిహారం బాధితులకు అందకపోగా..గతంలో మాదిరిగా రూ.5 లక్షల పరిహారమైనా ఇప్పించండంటూ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సుమారు 200 మందికి పైగా గీత కార్మికులు ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయారు. వందలాది మంది వెన్నెముక విరిగి, కాళ్లు, చేతులు పడిపోయి మంచాన పడ్డారు. వీరిలో ఒకరికి కూడా పైసా సాయం అందలేదు. ప్రభుత్వ యంత్రాంగం మాత్రం..'నిధులు లేవు', 'పాలసీ ఇంకా ఖరారు కాలేదు' అంటూ కుంటిసాకులు చెప్తూ కాలయాపన చేస్తున్నది. గతంలో ప్రారంభమైన రక్షణ కవచం (సేఫ్టీ కిట్స్) పంపిణీని ఈ ప్రభుత్వం అటకెకించింది. గీత కార్మికులకు అత్యాధునిక మోకు ఇస్తామని చెప్పినా, అది ఎప్పుడు వస్తుందో చెప్పలేని స్థితిలో ఉన్నది. 'నీరా'ను ఒక ఆరోగ్య పానీయంగా ప్రమోట్ చేస్తామని, గీత కార్మికులకు ఉపాధి కల్పిస్తామని చెప్పిన పాలకుల మాటలు నీటి మూటలయ్యాయి. హైదరాబాద్‌లోని 'నీరా' కేఫ్‌లు కళ తప్పాయి. గ్రామీణ ప్రాంతాల్లో 'నీరా' సేకరణ కేంద్రాలు లేవు. మార్కెటింగ్ సదుపాయం కల్పించటంలో ప్రభుత్వం విఫలమైంది. అబారీ శాఖ ద్వారా ప్రభుత్వానికి వేల కోట్ల రూపాయల ఆదాయం వస్తున్నది. ఈ ఆదాయంలో అత్యధిక భాగం మద్యం అమ్మకాల ద్వారా ఉంటున్నది. కల్లును కూడా అబారీ శాఖే పర్యవేక్షిస్తుంది. మరి ఆ శాఖ ద్వారా వస్తున్న ఆదాయంలో కనీసం ఒక శాతం కూడా గీత కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయలేకపోవటం అత్యంత దారుణం. గీత కార్మికులు బలమైన ఓటుబ్యాంకుగా ఉన్నప్పటికీ, వారి ఐక్యత లేకపోవటాన్ని ప్రభుత్వం ఆసరాగా తీసుకుంటున్నది. పెండింగ్‌లో ఉన్న వందలాది క్లెయిమ్స్‌ను పరిష్కరించటానికి కనీసం వెయ్యి కోట్ల రూపాయలైనా కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయించలేదు. గీత కార్మికుల కుటుంబాలకు మొండిచేయి చూపింది. గీత కార్మికులు మరణిస్తే రూ.5 లక్షల పరిహారం నేరుగా నామినీ ఖాతాలో పడేలా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక వ్యవస్థను రూపొందించారు. కానీ, ఇపుడు ఆ వ్యవస్థ కుప్పకూలింది. పెంచిన పరిహారం కోసం కొత్త జీవో విడుదల చేయటంలో, బడ్జెట్ కేటాయించటంలో ప్రభుత్వం మీనమేషాలు లెకిస్తున్నది. కేసీఆర్ ప్రభుత్వంలో మద్యం ద్వారా వచ్చే ఆదాయంలో కొంత భాగాన్ని గౌడన్నల సంక్షేమానికి కేటాయించే పద్ధతిని అనుసరించింది. కానీ ప్రస్తుత ప్రభుత్వం అబారీ శాఖను కేవలం రాబడి వనరుగా మాత్రమే చూస్తున్నది. మద్యం దుకాణాల లైసెన్సుల ద్వారా వచ్చే వేల కోట్లు ఇతర పథకాలకు పోతున్నాయి తప్ప, గీతన్నల ప్రాణాలకు రక్షణగా నిలబడటం లేదు. ఇకనైనా 50 ఏండ్లు నిండిన గీత కార్మికులకు నెలకు రూ.5 వేలు పెన్షన్ ఇవ్వాలి. ప్రతి గీత కార్మికుడికి ప్రభుత్వం తరపున ఉచితంగా రూ.10 లక్షల గ్రూప్ ఇన్స్యూరెన్స్ చేయించాలి. హరితహారం కింద నాటే మొకల్లో ఈత, తాటి చెట్లకు ప్రాధాన్యం ఇవ్వాలి.

## మదనపల్లె నియోజకవర్గంలో వైయస్ఆర్‌సీపీ సోషల్ మీడియా కన్వీనర్, దళిత వికలాంగుడు రవితేజకు అండగా నిలిచిన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నిస్సార్ అహ్మద్





మదనపల్లి, **ఆంధ్రజననాడు,మే 09 :** సోషల్ మీడియాలో కూటమి ప్రభుత్వం అరాచకాల్ని ప్రశ్నిస్తున్నాడనే అక్కసుతో రవితేజ నిర్మించుకుంటున్న ఇంటిని కూల్చివేయించిన టీడీపీ నేతలు విషయం తెలుసుకుని రవితేజ కుటుంబాన్ని పరామర్శించి.. పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చిన నిస్సార్ అహ్మద్ గారు మదనపల్లె చుట్టూ భూ కబ్జాలు, ఫేక్ పట్టాలు రాజ్యమేలుతుంటే వాటిని వదిలేసి సామాన్యులపై ప్రభుత్వ అధికారులు జులుం ప్రదర్శిస్తున్నారంటూ అహ్మద్ గారు ఆగ్రహం ఈ కార్యక్రమంలో నిమ్మనపల్లి మండల కన్వీనర్ శ్రీనివాసులు రెడ్డి, వైయస్ఆర్ సీపీ మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్. రెడ్డి, దావూద్, రఫీ, ముబారక్, అయూబ్, ఖాదర్ బాషా, ఎహసాన్, వీరయ్య, కొత్తపల్లి నాగార్జున నాయుడు, సాధిక్, విష్ణు వర్ధన్ రెడ్డి, చిప్పిలి మల్లికార్జున రెడ్డి, అబ్దుల్లా, మాలేపాటి చలపతి, జబి, నజీర్, రియాజ్, నాగరాజ్ జాబీర్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు గంటల నుండి రోడ్డుపై బైఠాయించిన హిందూ, ముస్లిం సోదరులు.



కడప,**ఆంధ్రజననాడు,మే 09 :** కడప అల్మాస్పేట సర్కిల్ లో బైఠాయించిన ముస్లిం సోదరులు, ఆంజనేయ స్వామి ఆలయం వద్ద బైఠాయించిన హిందూ సోదరులు.. ఇరువర్గాలతో చర్చిస్తున్న పోలీసులు.. శాంతించని ఆందోళన కారులు.. హనుమాన్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన హనుమాన్ సర్కిల్ బ్యానర్ల పై స్టీకర్లను అంటించడాన్ని వ్యతిరేకిస్తున్న హిందూ సోదరులు.. టిప్పు సుల్తాన్ సర్కిల్ అని ఇప్పటికే కార్పొరేషన్ అధికారులు నామకరణం చేశారని ముస్లిం సోదరుల వాదన.. పోటాపోటీగా నినాదాలు.. పెద్ద ఎత్తున మోహరించిన పోలీసులు...

## సత్యసాయి జిల్లా: కదిరి రియల్టర్ కిడ్నాప్ యత్నం విఫలం

కదిరి, **ఆంధ్రజననాడు,మే 09 :** సత్యసాయి జిల్లా ఓడీసీ మండలం బావాసుపల్లిలో కదిరికి చెందిన ఓ రియల్టర్‌ను కిడ్నాప్ చేయడానికి ప్రయత్నించిన ఘటన ఉద్రిక్తతకు దారితీసింది. గ్రామస్థులు అప్రమత్తమై ప్రతిఘటించడంతో కిడ్నాప్ యత్నం విఫలమైంది. దీంతో నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. వాహనాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు. ఈ ఘటనలో కదిరికి చెందిన ప్రముఖ రాజకీయ నాయకుడి అనుచరుల పేర్లు వినిపిస్తున్నాయి. పోలీసుల ప్రాథమిక సమాచారం ప్రకారం ఘటనకు సంబంధించి. షాబాజ్ (వేముల షాబాజ్ అలియాస్ షాబాజ్) మేకల సాయి కుమార్ యాకత్ –వేముల శాభాజ్ ఏ శాభాజ్ పేర్లు బయటకు వచ్చినట్లు తెలుస్తోంది. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు . పోలీసుల అదుపులో కొందరు నిందితులు.

## మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం చూపిన హిందూపురం టూ టౌన్ పోలీసులు...





హిందూపురం, **ఆంధ్రజననాడు,మే 09 :** బెంగళూరులోని తన ఇంటి నుంచి ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్లిపోయిన 11 సంవత్సరాల బాలుడు రేషన్, లోకల్ రైలు ద్వారా హిందూపురంకు చేరుకోగాడ రహమత్పూర్ ప్రాంతంలో తిరుగుతుండటాన్ని గమనించిన మెకానిక్ ఇమ్రాన్ వెంటనే స్పందించి పోలీసులకు సమాచారం అందించడం అభినందనీయం. బాలుడు పూర్తి వివరాలు చెప్పలేని పరిస్థితిలో కూడా, హిందూపురం టూ టౌన్ పోలీసులు సాంకేతిక ఆధారాలు మరియు ప్రత్యేక సమాచార సేకరణ ద్వారా బాలుడి తల్లి యాస్మిన్ తాజ్‌ను గుర్తించి, సురక్షితంగా ఆమె చెంతకు చేర్చడం ప్రశంసనీయం. ప్రజల భద్రత కోసం నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తున్న పోలీసులకు, అలాగే మానవత్వంతో ముందుకొచ్చిన ఇమ్రాన్‌కు హృదయపూర్వక అభినందనలు. పిల్లలు కనిపించకపోతే ఆలస్యం చేయకుండా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచించారు.

## సీఎం పర్యటనలో లోటుపాట్లు ఉండకూడదు:

### జిల్లా కలెక్టర్,ఎస్పీ.



గుంటూరు, **ఆంధ్రజననాడు,మే 09 :** మంగళగిరి మండలం నిడమర్రులో ఈ నెల 13న సీఎం చంద్రబాబు పర్యటించనున్న నేపథ్యంలో కలెక్టర్ సాయికాంత్ వర్మ శనివారం ఏర్పాట్లను పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, సీఆర్డీఏ అదనపు కమిషనర్ భార్గవ తేజ, ఎస్పీ వకుల్ జిందాల్తో కలిసి సీఎం వచ్చే మార్గాలను తనిఖీ చేశారు. ఎక్కడా లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# ప్రజాస్వామ్య సౌందర్యానికి ప్రతీక సభలో మెజారిటీ నిరూపణ

సాకే శ్రీహరి మూర్తి.,M.A.,LL.M., Ê

సామాజిక, రాజకీయ విశ్లేషకులు----



**ఆంధ్రజననాడు,మే 09 :** భారత ప్రజాస్వామ్యం ప్రపంచంలోనే అత్యంత విస్తారమైన ప్రజాస్వామ్య వ్యవస్థగా గుర్తింపు పొందింది. కోట్లాది మంది ప్రజలు తమ ఆశయాలను ఓటు రూపంలో వ్యక్తపరుస్తారు. ఆ ఓటు ద్వారా ఏర్పడే శాసనసభ ప్రజల సంకల్పానికి ప్రతిబింబంగా నిలుస్తుంది. ఎన్నికలు పూర్తయ్యాక ప్రజల తీర్పు ఆధారంగా ప్రభుత్వ ఏర్పాటుకు దారి తీసే ప్రతి ప్రక్రియ రాజ్యాంగ గౌరవాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తుంది. కొన్ని సందర్భాల్లో ఎన్నికల ఫలితాలు కొత్త రాజకీయ సమీకరణాలకు మార్గం సుగమం చేస్తాయి. అతిపెద్ద పార్టీగా ఎవరు అవతరించారు, ఎవరికి మద్దతు లభిస్తోంది, ఎవరు సభ విశ్వాసాన్ని పొందగలరు అనే అంశాలు ప్రాధాన్యం సంతరించుకుంటాయి. ఇలాంటి సందర్భాల్లో భారత రాజ్యాంగం ఎంతో అందమైన ప్రజాస్వామ్య విధానాన్ని సూచించింది సభా ఫ్లోర్‌పై మెజారిటీ నిరూపణ. ఫ్లోర్ టెస్ట్ అంటే కేవలం సంఖ్యల లెక్కింపు మాత్రమే కాదు; ప్రజల తీర్పుకు శాసనసభ ద్వారా ఇచ్చే గౌరవప్రదమైన రూపం. ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులు సభా వేదికపై తమ మద్దతును ప్రకటించడం ద్వారా ప్రభుత్వానికి ప్రజాస్వామ్య బలం మరింత స్పష్టమవుతుంది. ప్రస్తుతం తమిళనాడులో చోటుచేసుకుంటున్న రాజకీయ పరిణామాలు ఈ రాజ్యాంగ విలువలను మరోసారి దేశవ్యాప్తంగా చర్చకు తెచ్చాయి. సినీ నటుడు విజయ్ నాయకత్వంలోని పార్టీ అత్యధిక స్థానాలు సాధించి ప్రజలలో విశేష ఆదరణను పొందింది. ఈ పరిణామం తమిళ రాజకీయాల్లో ఒక కొత్త అధ్యాయానికి సంకేతంగా కనిపిస్తోంది. ప్రజలు కొత్త నాయకత్వానికి, కొత్త ఆలోచనలకు ఇచ్చిన ప్రాధాన్యం రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చలకు దారి తీసింది. నేపథ్యంలో ప్రభుత్వం ఏర్పాటు ప్రక్రియపై సహజంగానే ప్రజల్లో ఆసక్తి పెరిగింది. రాజ్యాంగ వ్యవస్థలు అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలిస్తూ ముందుకు సాగుతున్న సమయంలో, ప్రజాస్వామ్య సంప్రదాయాల ప్రకారం అతిపెద్ద పార్టీకి అవకాశం కల్పించి, అనంతరం సభలో మెజారిటీ నిరూపణకు వేదిక సిద్ధమవుతుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది. ఇక్కడే పూంఛీ కమిషన్ సూచించిన రాజ్యాంగ దృక్పథం ప్రాధాన్యం పొందుతుంది. ప్రభుత్వ ఏర్పాటుకు సంబంధించిన సందిగ్ధ పరిస్థితుల్లో తుది నిర్ణయ వేదిక శాసనసభేనని కమిషన్ స్పష్టం చేసింది. ప్రజా ప్రతినిధుల మద్దతు సభలో ప్రతిఫలించినప్పుడు ప్రజాస్వామ్య పారదర్శకత మరింత బలపడుతుందని సూచించింది. భారత సుప్రీంకోర్టు కూడా ఇదే భావనను ఎన్నో తీర్పుల్లో ప్రతిధ్వనింపజేసింది. ముఖ్యంగా ఎస్.ఆర్. బొమ్మై కేసు తర్వాత "సభా ఫ్లోర్‌పై మెజారిటీ నిరూపణ" భారత రాజ్యాంగ వ్యవస్థలో అత్యంత గౌరవనీయమైన ప్రజాస్వామ్య సూత్రంగా నిలిచింది. తరువాత కర్ణాటక, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఏర్పడిన రాజకీయ పరిస్థితుల్లో కూడా సుప్రీంకోర్టు వేగవంతమైన ఫ్లోర్ టెస్టులకు ప్రాధాన్యం ఇచ్చింది. దీనివల్ల ప్రజల తీర్పు మరింత పారదర్శకంగా ప్రతిబింబించే అవకాశం ఏర్పడింది. ప్రజాస్వామ్యం అందంగా కనిపించేది ఎన్నికల రోజు మాత్రమే కాదు; ఎన్నికల అనంతరం రాజ్యాంగ వ్యవస్థలు ప్రజల తీర్పును ఎంత గౌరవంగా ముందుకు తీసుకెళ్తాయన్న దానిపైనా ఆధారపడి ఉంటుంది. శాసనసభలో జరిగే మెజారిటీ నిరూపణ ప్రజల విశ్వాసానికి, రాజ్యాంగ నిబద్ధతకు ప్రతీకగా నిలుస్తుంది. తమిళనాడు రాజకీయ పరిణామాలు కూడా భారత ప్రజాస్వామ్య చైతన్యానికి ఒక సజీవ ఉదాహరణగా కనిపిస్తున్నాయి. ప్రజలు ఇచ్చిన తీర్పును శాసనసభ వేదికపై మరింత బలంగా ప్రతిధ్వనింపజేసే ప్రక్రియగా ఫ్లోర్ టెస్ట్ నిలవబోతోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. రాజకీయ పరిస్థితులు మారుతుంటాయి. నాయకత్వాలు కొత్త దారులు చూపుతుంటాయి. ప్రజల ఆశయాలు కొత్త శక్తులకు రూపం ఇస్తుంటాయి. అయితే భారత రాజ్యాంగం ప్రతి సందర్భంలో ఒక గొప్ప సందేశాన్ని ముందుకు తీసుకువస్తుంది. ప్రజల విశ్వాసమే ప్రభుత్వానికి అసలైన బలం విశ్వాసానికి శాసనసభే అత్యున్నత వేదిక. అదే భారత ప్రజాస్వామ్య సౌందర్యం. అదే రాజ్యాంగ ఆత్మ. అదే ప్రజల ఓటు మహిమ.

# గుంటూరు జిల్లా పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహణ,.





గుంటూరు, **ఆంధ్రజననాడు,మే 09 :** జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ పీఎస్ గారి ఆదేశాల మేరకు ఆస్టర్ రమేష్ హాస్పిటల్, గుంటూరు వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన జిల్లా అదనపు ఎస్పీ (ఏఆర్) శ్రీ ఏ.హనుమంతు ఉచిత వైద్య శిబిరంలో పోలీస్ సిబ్బందికి పలు రకాల వైద్య సేవలు ఉచితంగా అందించిన ఆస్టర్ రమేష్ హాస్పిటల్, గుంటూరు, మాక్స్ విజన్ ఐ హాస్పిటల్. పలు రకాల మందులను ఉచితంగా అందించిన మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ, గుంటూరు వారు. ఉచిత వైద్య శిబిరంలో పాల్గొని పోలీస్ సిబ్బందికి వైద్య సేవలు అందించిన ఆసుపత్రుల యాజమాన్యాలను, డాక్టర్లను అభినందించి, కృతజ్ఞతలు తెలిపిన ఎస్పీ గుంటూరు జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందల్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు ఆస్టర్ రమేష్



హాస్పిటల్, గుంటూరు వారి సహకారంతో జిల్లా పోలీస్ సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులకు జిల్లా పోలీస్ కార్యాలయంలోని భవనం నందు "ఉచిత వైద్య శిబిరం" ను జిల్లా అదనపు ఎస్పీ (ఏఆర్) శ్రీ ఏ హనుమంతు గారు రిబ్బన్ కత్తిరించి ప్రారంభించడం జరిగింది. ఈ ఉచిత వైద్య శిబిరంలో ఆస్టర్ రమేష్ హాస్పిటల్, గుంటూరు మరియు మాక్స్ విజన్ ఐ హాస్పిటల్ వారు కార్డియాలజీ, జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్స్, గ్యాస్ట్రోఎంటరాలజీ, ఆప్తమాలజీ, డెంటల్ మరియు ఈఎన్టీ వంటి పలు విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులను అందుబాటులో ఉంచి, పోలీస్ సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులకు సమగ్ర వైద్య సేవలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందికి బీపీ, షుగర్, ECG, PFT, 2D Echo, దీవీణ, ఎదీ తదితర వైద్య పరీక్షలు నిర్వహించి, పరీక్షల ఫలితాల ఆధారంగా ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన విలువైన సూచనలు అందించడంతో పాటు అవసరమైన మందులను సూచించడం జరిగింది. దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి నివారించేందుకు ఈ వైద్య శిబిరం ఎంతో ఉపయోగకరంగా నిలిచింది. పోలీస్ శాఖలో విధులు నిర్వర్తించే సిబ్బంది నిరంతరం ఒత్తిడి, అత్యవసర పరిస్థితులు మరియు కఠినమైన విధుల్లో పాల్గొంటూ ప్రజల భద్రత కోసం అహర్నిశలు శ్రమిస్తుంటారు. అలాంటి సిబ్బంది ఆరోగ్య పరిరక్షణ కోసం నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిబిరం జిల్లా ఎస్పీ గారు పోలీస్ సిబంది సంక్షేమానికి ఏ విధంగా కృషి చేస్తున్నారో సూచిస్తుంది. ముఖ్యంగా కుటుంబ సభ్యులకు కూడా ఉచిత వైద్య సేవలు అందించడం ద్వారా పోలీస్ కుటుంబాల పట్ల ఎస్పీ గారు చూపుతున్న శ్రద్ధ స్పష్టమవుతున్నది. సమాజ హితం కోసం సేవలందిస్తున్న మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు, డాక్టర్లు సూచించిన మందులను అవసరమైన పోలీస్ సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులకు ఉచితంగా అందించడం జరిగింది. ఈ సేవలు పోలీస్ కుటుంబాలకు ఎంతో ఉపయుక్తంగా మారాయి. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ గారు మాట్లాడుతూ.... జిల్లాలో పనిచేస్తున్న పోలీస్ సిబ్బంది సంక్షేమం మరియు ఆరోగ్య సంరక్షణ పట్ల జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందల్ ఐపీఎస్ గారు ఎల్లప్పుడూ ప్రత్యేక శ్రద్ధ వహిస్తుంటారని తెలిపారు. పోలీస్ సిబ్బందితో పాటు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, వారికి నాణ్యమైన వైద్య సేవలు ఉచితంగా అందించాలనే ఉద్దేశ్యంతో ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందన్నారు. ఆస్టర్ రమేష్ హాస్పిటల్, మాక్స్ విజన్ ఐ హాస్పిటల్ మరియు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థలు సమన్వయంతో ముందుకు వచ్చి పోలీస్ శాఖకు అందించిన సహకారం అభినందనీయమని పేర్కొన్నారు. పోలీస్ సిబ్బంది ఆరోగ్యంగా ఉంటేనే వారు సమాజానికి మరింత సమర్థవంతమైన సేవలు అందించగలరని తెలిపారు.¬ప్రజల రక్షణ కోసం నిరంతరం విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి ఉచితంగా వైద్య సేవలు అందించిన వైద్య నిపుణులకు, ఆసుపత్రుల యాజమాన్యాలకు మరియు సేవా సంస్థ ప్రతినిధులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు మరిన్ని నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. × ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ గారితో పాటు వెల్ఫేర్ ఆర్ఐ సురేష్ గారు, మీ ఆర్ఐ శ్రీహరి రెడ్డి గారు, పోలీస్ యూనిట్ హాస్పిటల్ డాక్టర్ గారు, పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు..

# అనంత రైతాంగాన్ని బతికించండి

ఎన్నడూ లేని విధంగా

అడుగంటిన భూగర్భ జలాలు

కళ్లెదుటే ఎండిపోతున్న

పంటలు చూసి రైతుల్లో ఆందోళన

తక్షణం రక్షక తడులు

అందించి రైతాంగాన్ని ఆదుకోండి

చంద్రబాబు సీఎం అయ్యాక జిల్లాలో

70 మందికి పైగా రైతుల ఆత్మహత్య

ఏ ఒక్క రైతు కుటుంబానికీ

అందని రూ. 7 లక్షల సాయం

ఖరీఫ్ ముందుకొస్తుంటే కనీసం

యాక్షన్ ప్లాన్ అనేది లేదా?

వ్యవసాయమే కీలకమైన జిల్లాలో రెగ్యులర్ జేడీ

నియమించుకోలేని అసమర్థ ప్రభుత్వమిది

మార్కెట్ యార్డులున్న ప్రాంతాల్లో

కమీషన్ల దందాలో ప్రజాప్రతినిధులు

కూటమి పాలనలో రైతుల పరిస్థితి దయనీయం

రెండేళ్లుగా రైతాంగానికి అందని ఇన్‌పుట్ సబ్సిడీ

ఉచిత పంటల బీమాకు

మంగళం పాడిన చంద్రబాబు

యూరియా బ్లాక్‌మార్కెట్‌కు

తరలించిన వాళ్లపై చర్యలేవీ?

మొక్కజొన్న, వరి ధాన్యాన్ని

కనీస మద్దతు ధరతో కొనుగోలు చేయాలి

హంద్రీనీవా ద్వారా వచ్చిన నీళ్లు ఏమయ్యాయి?

నిజంగా చెరువులను నీటితో నింపితే భూగర్భ

జలాలు ఎందుకు అడుగంటుతాయి?

వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు

అనంత వెంకటరామిరెడ్డి సూటి ప్రశ్న



అనంతపురం, **ఆంధ్రజననాడు,మే 09 :** "కూటమి పాలనలో రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. ఎన్నడూ లేని విధంగా జిల్లాలో భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. ఉద్యాన పంటలన్నీ ఎండిపోతున్నాయి. కన్నబిడ్డల్లా పెంచుకున్న తోటలు కళ్లెదుటే ఎండిపోతుంటే రైతులు తల్లడిల్లిపోతున్నారు" అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ " రైతులను ఆదుకునే విషయంలో ప్రజాప్రతినిధులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండీ ఏం ప్రయోజనం? అనంతపురం జిల్లాలోని 20 మండలాల్లో నీటిమట్టాలు తగ్గిపోయాయి. ఏడు నుంచి ఎనిమిది మండలాల్లో పరిస్థితి దారుణంగా ఉంది. అయినా ఏ ప్రజాప్రతినిధికీ పట్టడం లేదు. పంటలు పరిశీలించలేదు. కనీసం రక్షక తడులు అందించాలన్న ప్రయత్నం లేదు. గతంలో ఇలాంటి పరిస్థితి ఉంటే రక్షక తడులు అందించిన సందర్భాలు ఉన్నాయి. ఇప్పుడు ఎందుకు అందించడం లేదు? కూటమి పాలనలో పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేవు. ఎన్నడూ లేని విధంగా మామిడి, అరటి, చీనీ ధరలు పతనమయ్యాయి. రైతులకు గిట్టుబాటు కావడం లేదు కానీ, బయట మార్కెట్‌లో మాత్రం వినియోగదారులు అధిక ధరలకు కొనాల్సి వస్తోంది. జిల్లాలో మార్కెట్ యార్డులు ఉన్న ప్రాంతాల్లో ప్రజాప్రతినిధులు కమీషన్లు దండుకుంటున్నారు. చంద్రబాబు సీఎం అయ్యాక ఖరీఫ్, రబీ సీజన్లు మారుతున్నాయి తప్పితే రైతులకు గిట్టుబాటు ధరలు మాత్రం అందడం లేదు. మొక్కజొన్న కనీస మద్దతు ధర రూ.2400 ఉంటే రూ.1500 నుంచి రూ.1600కు అమ్ముకునే పరిస్థితి. వరి కోతలు ప్రారంభం అయినా ఎక్కడా మద్దతు ధరకు కొనుగోలు చేయడం లేదు. ప్రభుత్వం ప్రకటనలకు మాత్రమే పరిమితం అవుతోంది. పక్క రాష్ట్రాల్లో పంటలకు మద్దతు ధర ఇస్తున్నా ఏపీలో మాత్రం ఆ పరిస్థితి లేదు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఏ సీజన్‌లో పంట నష్టం జరిగితే ఆ సీజన్‌లోనే రైతులను ఆదుకున్నాం. కానీ కూటమి ప్రభుత్వంలో అలాంటి పరిస్థితి లేదు. రెండేళ్లుగా ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదు. ఉచిత పంటల బీమాకు మంగళం పాడి రైతులను నష్టాల ఊబిలోకి నెట్టారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలకు రైతుల గురించి ఆలోచించే తీరిక లేకపోవడం శోచనీయం. ప్రజలకు ఏదో చేసేస్తున్నామని మభ్యపెట్టడానికే సీఎం చంద్రబాబు కలెక్టర్లతో సమీక్షల పేరుతో డ్రామా ఆడుతున్నారు. వ్యవసాయ రంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నా కనీసం సమీక్ష చేయని దయనీయ పరిస్థితి ఉంది. గతంలో హంద్రీనీవా ద్వారా 20 టీఎంసీలు వచ్చినప్పుడు కూడా భూగర్భ జలాలు ఇంతలా అడుగంటిపోయే పరిస్థితి ఎక్కడా లేదు. లోకలైజేషన్ లేని అనంతపురం చెరువుకే గతంలో నీటితో నింపాం. కానీ నేడు హెచ్ఎన్ఎస్ఎస్ ద్వారా చరిత్రలో ఎన్నడూ లేని విధంగా నీళ్లు తెచ్చామని గొప్పలు చెప్పడం తప్పితే ఆ నీళ్లు ఎక్కడికెళ్లాయో చెప్పలేని పరిస్థితి ఉంది. నిజంగా చెరువులను నీటితో నింపి ఉంటే ఎందుకు భూగర్భ జలాలు అడుగంటిపోతాయో ఆత్మపరిశీలన చేసుకోండి. జిల్లాకు మంత్రులు కూడా చుట్టపు చూపుగా వచ్చి వెళ్తున్నారు. మేం ఏదైనా మాట్లాడితే మాపై విమర్శలు చేస్తారు. రైతాంగం ఇబ్బందులు పడుతుంటే కళ్లుండీ కబోదుల్లా ప్రజాప్రతినిధులు వ్యవహరిస్తున్నారు. జిల్లాలో రెండేళ్లుగా వలసలు కూడా ప్రారంభం అయ్యాయి. రైతాంగం ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. రెండేళ్లలో ఏకంగా 70 మంది అన్నదాతలు ఆత్మహత్య చేసుకుంటే ఏ ఒక్కరికీ రూ.7 లక్షలు చొప్పున పరిహారం ఇవ్వలేదు. వ్యవసాయం కీలకంగా ఉన్న అనంతపురం జిల్లాలో కనీసం రెగ్యులర్ జేడీని కూడా నియమించుకోలేని ప్రభుత్వమిది. గత ఏడాది కూడా రైతులు విత్తనాలు, ఎరువుల కోసం తీవ్ర ఇబ్బందులు పడ్డారు. జూన్ 1వ తేదీ నుంచి ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతున్నా కనీసం యాక్షన్ ప్లాన్ లేదు. సబ్సిడీ ఖరారు చేయలేదు. విత్తన పంపిణీ ప్రారంభించలేదు. గత సీజన్‌కు సంబంధించి సరఫరా చేసి విత్తన బకాయిలు చెల్లిస్తేనే ఈ సీజన్‌లో విత్తనాలు సరఫరా చేస్తామని ఏజెన్సీలు ఖరాఖండిగా చెబుతున్నాయి. అయినా ప్రభుత్వంలో చలనం లేదు. గత ఏడాది యూరియా బ్లాక్ మార్కెట్‌కు తరలించిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు? మెయిన్ డీలర్ల నుంచే బయటి ప్రాంతాలకు యూరియా తరలిపోయిందని తెలినా చర్యలు శూన్యం. ఇప్పటికే జిల్లాకు స్పిక్ యూరియా సరఫరా చేశారు. వచ్చిన యూరియా ఏ రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉంచారో తెలియని పరిస్థితి ఉంది. కేవలం రికార్డుల్లో నమోదు చేసి బ్లాక్ మార్కెట్‌కు తరలించేస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధుల ప్రమేయం లేకుండా ఇదంతా జరుగుతుందా? జిల్లాకు ఎంత యూరియా వచ్చింది.. ఏ రైతు సేవా కేంద్రంలో ఎంత అందుబాటులో ఉంచారో అధికారులు వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నా ఇంకా గత ప్రభుత్వం మీద విమర్శలు చేయడానికే పరిమితం అవుతున్నారు. ఇంకా ఎంత కాలం గత ప్రభుత్వాన్ని విమర్శిస్తారు? ప్రజాప్రతినిధులు మీ ఆదాయమార్గాల గురించే కాకుండా రైతులను ఆదుకునే ఆలోచన చేయండి. ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడంతో పాటు ఎండిపోతున్న పంటలను కాపాడుకునేందుకు తక్షణం రక్షక తడులు అందించండి. జిల్లాలో రైతాంగాన్ని, వ్యవసాయాన్ని కాపాడండి" అని అనంత వెంకటరామిరెడ్డి కోరారు.

## అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వ పాలన

# జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమప్ప



పుట్టపర్తి : కూటమి ప్రభుత్వం అభివృద్ధి లక్ష్యంగా పాలన సాగిస్తోందని శ్రీ సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి అనుమప్ప పేర్కొన్నారు. శనివారం పుట్టపర్తి ప్రశాంతి గ్రామంలోని జిల్లా టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు, మడకశిర ఎమ్మెల్యే యం యస్ రాజు ఆదేశాల మేరకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు పనులు వేగంగా పుంజుకున్న యని, 2027 గోదావరి పుష్కరాలకు ముందే పనులు పూర్తి అవుతాయని తెలిపారు. అమరావతి రాజధాని అభివృద్ధికి మళ్లీ ప్రాధాన్యం వచ్చిందని, పనుల వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. రోడ్లు, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి పనులు, పరిశ్రమల ఆకర్షణకు పెట్టుబడిదారులతో యువతకు ఉద్యోగావకాశాలు, స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మహిళా భద్రత, స్వయం ఉపాధికి ప్రత్యేక పథకాలు రైతులకు సాగునీరు, పంటలకు మద్దతు ధర, సబ్సిడీలపై దృష్టి అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి అంబులెన్స్ రమేష్, జిల్లా టీడీపీ మాజీ కార్యదర్శి గూడూరు ఓబులేసు, పుట్టపర్తి పట్టణ కన్వీనర్ బోయ రామాంజినేయులు, జిల్లా టీఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి ప్రకాష్ నాయకులు మోహన్ నాయుడు, గణేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే తల్లికి నిజమైన బహుమతి

### కిమ్స్ సవీర హాస్పిటల్ వైద్య నిపుణులు

### డాక్టర్. సురేఖ కాంచనగరి

అనంతపురం :ఆరోగ్యమే తల్లికి నిజమైన బహుమతి అనంతపురం కిమ్స్ సవీర హాస్పిటల్ కన్సల్టెంట్ అబ్ స్ట్రిక్స్ & గైనాకాలజిస్ట్ డాక్టర్. సురేఖ కాంచనగరి పేర్కొన్నారు. ప్రపంచ మదర్స్ డే సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ మదర్స్ డే సందర్భంగా తల్లులకు పూలు, బహుమతులు ఇవ్వడం కంటే, వారి ఆరోగ్యాన్ని కాపాడే అలవాట్లను ప్రోత్సహించడం గొప్ప కానుక. ఎందుకంటేడ "తల్లి ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆనందంగా ఉంటుందని తెలిపారు." ప్రతి సంవత్సరం మే నెల రెండవ ఆదివారం జరుపుకునే ప్రపంచ మదర్స్ డే, తల్లుల పట్ల ప్రేమ, గౌరవాన్ని వ్యక్తపరచుకునే ప్రత్యేక సందర్భం. కానీ ఈ రోజు కేవలం శుభాకాంక్షలు చెప్పుకోవడానికే పరిమితం కాకుండా, తల్లుల ఆరోగ్యం, సంక్షేమం గురించి ఆలోచించే రోజు కూడా కావాలని తెలియజేశారు. మాతృత్వం అనేది అమూల్యమైన బాధ్యత. కుటుంబాన్ని చూసుకోవడం, పిల్లలను పెంచడం, ఇంటి బాధ్యతలు నిర్వర్తించడం వంటి పనుల్లో నిమగ్నమై ఉండే తల్లులు, చాలాసార్లు తమ ఆరోగ్యాన్ని పట్టించుకోరు. తగిన విశ్రాంతి లేకపోవడం, సమయానికి ఆహారం తీసుకోకపోవడం, ఆరోగ్య పరీక్షలను నిర్లక్ష్యం చేయడం వల్ల దీర్ఘకాలంలో అనేక సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. తల్లి ఆరోగ్యం కుటుంబానికి బలమైన ఆధారం ఆరోగ్యంగా ఉన్న తల్లి మాత్రమే కుటుంబాన్ని ఆరోగ్యంగా ఉంచగలదు. అందుకే మహిళలు తమ ఆరోగ్యాన్ని ప్రాధాన్యంగా తీసుకోవాలి. ముఖ్యంగా గర్భధారణ సమయంలో, ప్రసవానంతర దశలో, అలాగే మెనోపాజ్ దశలో శరీరంలో అనేక మార్పులు చోటు చేసుకుంటాయి. ఈ సమయంలో సరైన వైద్య సలహా తీసుకోవడం ఎంతో అవసరం. తల్లులు పాటించాల్సిన ఆరోగ్య చిట్కాలు: క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి, సమతుల ఆహారం తీసుకోవాలి, పండ్లు, కూరగాయలు, ప్రోటీన్ ఆహారం, ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలు వ్యాయామం చేయాలి, తగినంత నిద్ర పోవాలి, ఒత్తిడిని తగ్గించుకునేందుకు యోగా, ధ్యానం అలవాటు చేసుకోవాలి, ఏవైనా ఆరోగ్య సమస్యలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలి



**మానసిక ఆరోగ్యానికి కూడా ప్రాధాన్యం అవసరం**

ఇంటి పనులు, ఉద్యోగం, పిల్లల సంరక్షణ ఈ మూడు బాధ్యతల మధ్య మహిళలు ఒత్తిడికి లోనవుతుంటారు. ఈ ఒత్తిడి మానసిక ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. కాబట్టి కుటుంబ సభ్యులు తల్లులకు భావోద్వేగ సహాయం అందించడం ఎంతో ముఖ్యం.

**కుటుంబం బాధ్యత కూడా అంతే ముఖ్యమే**

తల్లి ఆరోగ్యాన్ని కాపాడడం కేవలం ఆమె బాధ్యత కాదు. కుటుంబ సభ్యులు కూడా తల్లికి విశ్రాంతి కల్పించడం, ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టేలా ప్రోత్సహించడం అవసరం. చిన్న చిన్న సహాయాలు కూడా ఆమెకు పెద్ద మద్దతుగా మారతాయి. ఈ మదర్స్ డే సందర్భంగా తల్లులకు పూలు, బహుమతులు ఇవ్వడం కంటే, వారి ఆరోగ్యాన్ని కాపాడే అలవాట్లను ప్రోత్సహించడం గొప్ప కానుక. ఎందుకంటేడ "తల్లి ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆనందంగా ఉంటుంది."

## విద్యార్థుల భద్రతను నిర్దేశించే లక్ష్యంతో

## ప్రైవేట్ పాఠశాల బస్సులు ఉచితంగా తనిఖీలు



పుట్టపర్తి : సత్యసాయి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు పాఠశాల బస్సులను రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్ మార్గదర్శకం లో జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆదేశాలతో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. శనివారం జిల్లాలో మొత్తం 596 ప్రైవేట్ పాఠశాలల బస్సులు ఉన్నాయని ఐదు బృందాలుగా అధికారులు వాటికి సంబంధించి ఫిట్నెస్ సర్టిఫికెట్, పర్మిట్, బీమా, డ్రైవర్ లైసెన్స్, వంటివి తప్పనిసరిగా ఉండాలని ఆదేశించినట్లు తెలిపారు. ముఖ్యంగా స్పీడ్ కంట్రోలర్లు, ఎమర్జెన్సీ ఎగ్జిట్, అగ్నిమాపక సిలిండర్లు, ప్రథమ చికిత్స కిట్లు, ఫైర్ డిటెక్షన్, సప్రెషన్ సిస్టం వంటివి వాటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించామన్నారు. అదేవిధంగా వాహనాలకు సంబంధించి సరియైన పత్రాలు లేనట్లయితే వెంటనే వాటిని సరిచూసుకోవాలని యజమానులకు నోటీసులు జారీ చేసి నిర్ణయంలో సర్దిద్దుకొని యాజమాన్యంపై తప్పనిసరిగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటివరకు 110 బస్సులకు షోకాస్ నోటీసులు జారీ చేయడం జరిగిందని సదర విద్యాసంస్థల యాజమాన్యాలు నిర్ణీత సమయంలో ఆ లోపాలు సద్దుకొని సంబంధిత పత్రాలను వాహనములు తనిఖీ కొరకు కార్యాలయం తీసుకురావాలని ఆదేశించినట్లు తెలిపారు. జిల్లాలో అన్ని విద్యాసంస్థలను వాటి బస్సులను రోడ్డుకు యోగ్యమైన స్థితిలో నిర్వహించాలని, తప్పనిసరి పత్రాలన్నీ చెల్లుబాటు ఉంచాలని, నిర్దేశించిన భద్రత నిబంధనలను పాటించాలని ఆదేశించామన్నారు. చెల్లుబాటులో లేని, కాలం చెల్లిన వాహనాలు ఎట్టి పరిస్థితుల్లోనూ రోడ్డుపై నడపరాదని, నిబంధనలు ఉల్లంఘించిన యాజమాన్యంపై నేల విచారణ చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అధికారులు హెచ్చరించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# డీఎంకేకు కాంగ్రెస్ ద్రోహం




మీ ఇంటికొస్తే ఏమిస్తారు.. మా ఇంటికొస్తే ఏం తెస్తారు అన్నట్టుగా ఉన్నది కాంగ్రెస్ వైఖరి. జాతీయ స్థాయిలో ప్రాంతీయ పార్టీల మద్దతును తీసుకొంటూ.. రాష్ట్రాల స్థాయిలో మాత్రం మిత్రపక్షాలను నట్టేట ముంచుతున్నది. దేశవ్యాప్తంగా బీజేపీకి వ్యతిరేకంగా జాతీయ, ప్రాంతీయ పార్టీలను ఒక్కచోట చేర్చి ఇండి కూటమి అని ఓ జట్టు కట్టిన కాంగ్రెస్.. అసలు ఆ కూటమికి విధివిధానాలేంటో, దశదిశ ఏంటో కూడా గుర్తించడంలేదు. మిత్రపక్షాలను చెప్పుకొంటారు.. జాతీయస్థాయిలో ఒకలా, రాష్ట్ర స్థాయిలో ఒకలా వ్యవహరిస్తారు. ప్రాంతీయ పార్టీలు కొన్ని పరిస్థితుల ప్రభావం రీత్యా కాంగ్రెస్ నుంచి బీజేపీకి, బీజేపీ నుంచి కాంగ్రెస్‌కు మారుతూ ఉంటారు. కానీ విచిత్రం ఏంటంటే కూటమి ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీనే కప్పల తక్కెడ రాజకీయాలకు పాల్పడుతున్నది. పొత్తు ధర్మాన్ని ఉల్లంఘిస్తున్నది. ఈ నేపథ్యంలో అనైతిక పొత్తులు, అడ్డగోలు ఉల్లంఘనల రాజకీయాలకు అతీతంగా మూడో కూటమి అంశం తెరపైకి వస్తున్నది. ఇటీవలి తమిళనాడు ఎన్నికల తీర్పు సిరా ఇంకా ఆరనేలేదు, కానీ అప్పుడే భారత రాజకీయాల్లో ఒక పెను మార్పు మొదలైంది. ఇది ఇండి కూటమి పునాదులనే కదిలించేటట్టు ఉన్నది. రాజకీయ అవకాశవాదానికి పరాకాష్టగా, కాంగ్రెస్ తన పాత మిత్రపక్షమైన డీఎంకేను కాదని, రెండో మూడో మంత్రి పదవులకోసం విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) తో చేతులు కలిపింది. టీవీకే 108 సీట్లతో అతిపెద్ద పార్టీగా అవతరించింది. కానీ మెజారిటీకి కావాల్సిన మ్యాజిక్ ఫిగర్ 118. ఈ టైమ్‌లో కాంగ్రెస్ తన విధేయతను మార్చుకోవడం కేవలం ఒక ప్రాంతీయ ఎత్తుగడ మాత్రమే కాదు.. తాను కష్టపడి కట్టిన ఇండి కూటమిని తానే కూల్చేస్తుట్టుగా సంకేతం. దశాబ్దాలుగా దక్షిణ భారతంలో కాంగ్రెస్‌కు డీఎంకే కేవలం మిత్రపక్షమే కాదు, అది ఒక ఊపిరి. కాంగ్రెస్ కష్టకాలంలో ఉన్నప్పుడల్లా డీఎంకే ఒక కొండలా అండగా నిలబడింది. నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్రనాయకత్వం ఇబ్బందుల్లో ఉన్నప్పుడు, రాహుల్ గాంధీని బీజేపీ టార్గెట్ చేసినప్పుడుడ డీఎంకే, కమ్యూనిస్టులే పార్లమెంట్‌లో గొంతెత్తారు. 2జీ స్పెక్ట్రమ్ కేసులో తమ నాయకులు రాజా, కనిమొళి జైలుకు వెళ్లినా డీఎంకే వెనకడుగు వేయలేదు. కానీ మిత్రపక్షం డీఎంకేకు వెన్నుపోటు పొడవడం అంటే కూటమి ఆశయాలు మంటగలిసిపోయినట్టే. ఇది ఒక్క తమిళనాడులోనే జరుగుతున్నది కాదు. తన సొంత గూటి పక్షులనే వేటాడటం కాంగ్రెస్‌కు అలవాటుగా మారింది. కేరళంలో పేరుకే ఇండి కూటమి. కానీ క్షేత్రస్థాయిలో లెఫ్ట్ ఫ్రంట్‌తో కొట్లాటలు ఆపడంలేదు. పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీకి వ్యతిరేకంగా పోటీ చేసి వ్యతిరేక ఓట్లను చీల్చుతున్నది. ఇది బీజేపీని ఓడించడం కోసం కాదు. ప్రాంతీయ శక్తులు ఎదగకుండా ఆపే కుట్రలా ఉన్నది. మరీ దారుణం ఏందంటే, ఢిల్లీ లిక్కర్ కేసులో మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు జైలులో వైద్య సాయం అందకుండా చేసి అంతమొందించేందుకు బీజేపీ కుట్ర చేస్తోందని ఆరోపణలు వచ్చాయి. అప్పుడు కూటమి భాగస్వామిగా మద్దతు ఇవ్వాల్సింది పోయి, కాంగ్రెస్ మౌనంగా ఉండి పరోక్షంగా బీజేపీకి సహకరించింది. బీజేపీ, కాంగ్రెస్ రెండు పార్టీల డీఎన్ఏ ఒకటే. ప్రాంతీయ పార్టీలను బొందపెట్టి తామే ఉండాలని ఆరాటం. కూటమి కట్టిన కాంగ్రెస్ పార్టీనే కూల్చేస్తున్నది. తమిళనాడులో కాంగ్రెస్ చర్య.. ఇండి కూటమి శవపేటికపై కొట్టిన చివరి మేకు అని చెప్పవచ్చు. ఒకపక్క కాంగ్రెస్ ద్రోహం చేస్తుంటే, మరోపక్క తమిళనాడు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి పక్షపాత రాజకీయం చేస్తున్నారు. అతిపెద్ద పార్టీగా నిలిచిన విజయ్‌ని ప్రభుత్వ ఏర్పాటు కోసం ఆహ్వానించకుండా కాలయాపన చేయడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే. విజయ్ తమిళనాడు రాజకీయాల్లో ఒక 'కొత్త గాలి'. పాత తరం ద్రావిడ రాజకీయాల నుంచి ప్రజలు మార్పు కోరుకుంటున్నారని నిరూపించారు. ప్రజాస్వామ్య సూత్రాల ప్రకారం అతిపెద్ద పార్టీకి ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశం ఇవ్వాలి. కానీ రిసార్ట్ పాలిటిక్స్‌కు, గుర్రపు బేరాలకు గవర్నర్ అవకాశమిస్తూ ప్రజాస్వామ్య గొంతు నొక్కుతున్నారు. ఇండి కూటమి పతనం అనేది కాంగ్రెస్ స్వయంకృతాపరాధమే. జాతీయ పార్టీలు ప్రాంతీయ శక్తులను కేవలం పావులుగా వాడుకుంటున్నాయి. తమిళనాడులో కింగ్ మేకర్ అవ్వాలనే ఆశతో తన పాత మిత్రులను వదిలేసిన కాంగ్రెస్, జాతీయ స్థాయిలో తన విశ్వసనీయతను పూర్తిగా పోగొట్టుకున్నది. అందుకే ఇప్పుడు దేశంలోని బలమైన ప్రాంతీయ శక్తులన్నీ కాంగ్రెస్ రహిత, బీజేపీ రహిత రాజకీయాల వైపు అడుగులు వేస్తున్నాయి. మమతా బెనర్జీ ఇప్పటికే స్టాలిన్, అఖిలేశ్ యాదవ్‌తో మాట్లాడుతున్నారు. 'మూడో ఫ్రంట్'కు ప్రాణం పోస్తున్నారు.

## వేసవి తాగునీటి సమస్యలు తలెత్తకుండా

## చర్యలు తీసుకోవాలి - జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్



పుట్టపర్తి : పుట్టపర్తి కలెక్టరేట్ లో జిల్లాలో ఎక్కడా తాగునీటి ఎద్దడి తలెత్తకుండా గ్రామస్థాయిలో ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన కీలక సూచనలు చేశారు. ఆర్డబ్ల్యూఎస్ వన్ యాప్, వాటర్ ట్రాన్స్‌పోర్టేషన్ రిపోర్టులను ప్రతిరోజూ అప్డేట్ చేస్తూ, గ్రామాల వారీగా నీటి సరఫరాను పర్యవేక్షించాలన్నారు. నీటి కొరత ఉన్న చోట వెంటనే ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలని, అవసరమైతే ప్రైవేట్ బోర్లను వినియోగించుకోవాలని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో పైపులైన్లు, మోటార్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలన్నారు. నీటి నమూనాలను పరీక్షించి, క్లోరినేషన్ ద్వారా ప్రజారోగ్యాన్ని కాపాడాలని, జల్ జీవన్ మిషన్ పనులను వేగవంతం చేయాలని, జిల్లాలో నిర్మాణంలో ఉన్న 271 కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్సులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. "నీటి సమస్యల విషయంలో రాజీ పడకూడదు, ప్రజలకు కనీసం 55 ఎల్ పి సి డి నీరు అందేలా చూడాలి" అని కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమం లో ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ మురళీధర్, గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులు, ఇంజినీర్లు మరియు సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.


## యాడికి ఎస్ఐగా గోపాల్ బాధ్యతల స్వీకరణ



యాడికి : యాడికి పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా గోపాల్ గురువారము బాధ్యతలు స్వీకరించారు. అనంతపురం వీఆర్ నుంచి బదిలీపై ఆయన యాడికికి వచ్చారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. ఎస్సై గోపాల్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం ఎంతో అవసరమని ఆయన అన్నారు.

# 'మమ్మీ ట్యాక్స్' కడుతున్నారా?

'పురుషుడు ఎంత గొప్ప వృత్తిలో ఉన్నప్పటికీ తల్లి పాత్రే మిన్న' అన్నారు ఒకప్పటి అమెరికా అధ్యక్షులు రూజ్‌వెల్ట్. 'అమ్మే ఒక పాఠశాల. ఆమెను బాగా చూసుకుంటే దేశాన్ని నిర్మించినట్లే' అంటుందో అరబ్ సామెత. 'పసి వయసులో పిల్లలకు తల్లి ఇచ్చే భద్రత, మార్గదర్శకత్వాలే వారి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్ది భవిష్యత్తులో వారి ఉత్పాదకశక్తికి పునాది వేస్తాయ'ంటారు మనస్తత్వవేత్త ఎరిక్ ఎరిక్సన్. 'ఎవరెన్ని చెబితే ఏం లాభం? ప్రపంచం మాత్రం అమ్మ పనికి పైసా విలువివ్వదు...' అంటున్నారు 'ద ప్రైస్ ఆఫ్ మదర్‌హుడ్' రచయిత్రి యాన్ క్రిటెండెన్. స్వేచ్ఛ అంటూ ఏమైనా వస్తే అది స్త్రీలకు వచ్చిందేమో కానీ అమ్మలకు రాలేదంటాయి యాన్. ఆ స్వేచ్ఛ వల్ల స్త్రీలకన్నా పిల్లలే లబ్ధిపొందుతున్నారు. వాళ్లకు చదువుకున్న తల్లులు దొరికారు. అమ్మగా మాత్రం ఆమెకు మిగిలేది కష్టాలూ త్యాగాలే.. అంటున్న యాన్ భిన్న కోణాలనుంచి అమ్మల జీవితాలను పరిశోధించారు. 'ప్రతి వృత్తికీ, పనికీ ఆర్థిక సూచీల్లో ఎంతో కొంత విలువుంటుంది. కానీ అమ్మ చేసే పనిని, దాని విలువను ఏ సూచీల్లో అయినా పేర్కొనడం చూశారా?' అని ప్రశ్నిస్తూ మాతృత్వం చుట్టూ ఉన్న భ్రమల్ని, వాస్తవాల్ని పొరలు పొరలుగా విడదీసి చూపించారు యాన్. మహిళలు కూడా తోటి మహిళల శ్రమను గుర్తించకపోవడాన్ని ఎత్తిచూపుతారు. 'ఒకరోజు ఇంటి పనంతా ముగించి, పిల్లాణ్ని తయారుచేసి, అన్నం పెట్టి నర్సరీ స్కూల్లో దింపాను. ప్లంబర్‌ని పిలిపించి ఇంట్లో లీకవుతున్న పంపుల్ని రిపేరు చేయించాను. బిల్లులు కట్టాను. ఒక వ్యాసం రాసి పత్రికకు పంపాను. మళ్లీ స్కూలు నుంచి బాబును తీసుకుని కాసేపు పార్కులో ఆడించి, లైబ్రరీలో కథ చదివే




కార్యక్రమానికి తీసుకెళ్లి, దారిలో కూరలూ సరుకులు కొనుక్కుని వచ్చాను. వాణ్ని చూసుకుంటూనే రాయాల్సిన ఒక పుస్తకం గురించి ఫోనులో ఎడిటర్‌తో చర్చించి నోట్స్ రాసుకున్నాను. ఆ రాత్రి ఒక పార్టీకి వెళ్తే అక్కడ ఫ్రెండ్ ఏమందో తెలుసా? మనందరిలోనూ ఉద్యోగం చేయకుండా ఖాళీగా ఉన్నది నువ్వొక్కదానివే... అని. మదర్స్ డే వదిలేస్తే మిగతా సమయాల్లో సమాజం తల్లికిచ్చే విలువ ఇదే'నంటారు యాన్. తల్లులకూ, తల్లులు కానివారికీ మధ్య కెరీర్‌లో, సంపాదనలో ఎంత తేడా ఉంటోందో లెక్కలేసి చూపించారు. అమ్మ అయినందుకు ఆమె కోల్పోతున్న డబ్బును యాన్ 'మమ్మీ ట్యాక్స్'గా పేర్కొన్నారు. డిగ్రీ వరకు చదివిన ఒక అమెరికన్ మహిళ పిల్లల పెంపకం కోసం ఎంతలేదన్నా మిలియన్ డాలర్లు నష్టపోతుందట. పైగా తల్లయ్యాక విడాకులు తీసుకోవడమే జరిగితే... అటు కెరీర్ పోవడం, ఇటు పిల్లల బాధ్యతలు పూర్తిగా నెత్తినపడటం స్త్రీల జీవితాలను నరకప్రాయం చేస్తోందంటారు రచయిత్రి. చాలామంది యువతులు పెళ్లి పట్ల విముఖత చూపడం, చేసుకున్నా పిల్లల్ని కనకపోవడానికి కారణమిదేనంటారామె. ఏ దేశానికైనా జీడీపీలో మూడింట రెండొంతులు మానవ వనరుల ద్వారానే సమకూరుతుంది. ఆ మానవ వనరుల్ని కని, పెంచే తల్లుల్ని అమూల్యమైన ఉత్పత్తిదారులుగా పరిగణించాలి. కానీ పిల్లల్ని పెంచడానికి బ్రేక్ తీసుకుంటే ఆ విషయాన్ని కనీసం సీవీలో రాసుకోలేని దుస్థితి ఎందుకని ప్రశ్నిస్తారు రచయిత్రి. ఈ పరిస్థితుల నుంచి బయటపడటానికి మహిళలకు పలు సృజనాత్మక సూచనలు కూడా తన పుస్తకంలో చేశారామె.

# చైనా మార్కెట్‌లో శామ్‌సంగ్‌కు బిగ్ షాక్.. టీవీలు, హోమ్ అప్లయెన్సెస్ వ్యాపారం బంద్.. అసలు కారణం ఇదే!




శామ్‌సంగ్ చిప్ విభాగం లాభాల్లో ఉన్నప్పటికీ, టీవీ, హోమ్ అప్లయన్సెస్ విభాగాలు కంపెనీకి భారంగా మారాయి. గత ఏడాది ఈ విభాగం సుమారు 200 బిలియన్ వాన్ల (సుమారు 138 మిలియన్ డాలర్లు) నిర్వహణ నష్టాన్ని చవిచూసింది. ఈ పరిస్థితుల.. ప్రపంచ టెక్నాలజీ దిగ్గజం శామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్ చైనా మార్కెట్‌లో ఊహించని నిర్ణయం తీసుకుంది. చైనాకు చెందిన స్థానిక కంపెనీల నుండి ఎదురవుతున్న తీవ్రమైన పోటీని తట్టుకోలేక, అక్కడ తన టెలివిజన్, హోమ్ అప్లయన్సెస్ (రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషీన్లు) వ్యాపారాన్ని పూర్తిగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఒకప్పుడు గ్లోబల్ మార్కెట్‌ను ఏలిన ఈ దక్షిణ కొరియా కంపెనీకి చైనాలో ఎదురైన ఈ పరిస్థితి ఇప్పుడు టెక్ ప్రపంచంలో చర్చనీయాంశమైంది.

### వ్యాపారం ఎందుకు ఆగిపోయింది?

ఔజీ నివేదిక ప్రకారం.. స్థానిక మార్కెట్‌లో పెరుగుతున్న పోటీ, మారుతున్న వ్యాపార పరిస్థితుల కారణంగా కొన్ని వినియోగదారు ఉత్పత్తుల విక్రయాలను నిలిపివేయక తప్పలేదని శామ్‌సంగ్ పేర్కొంది. అయితే, చైనాలో స్మార్ట్‌ఫోన్లు, కంప్యూటర్ చిప్స్ విక్రయాలను మాత్రం కంపెనీ కొనసాగించనుంది. పరిశోధనా సంస్థ »AVC Revoµ గణాంకాల ప్రకారం.. చైనా ఆఫ్ లైన్ మార్కెట్‌లో శామ్‌సంగ్ ఉనికి దాదాపు కనుమరుగైంది. ఏప్రిల్ ప్రారంభం నాటికి పరిస్థితి ఇలా ఉంది.

కలర్ టీవీలు: కేవలం 3.62% మార్కెట్ వాటా.

రిఫ్రిజిరేటర్లు: కేవలం 0.41% మాత్రమే.


వాషింగ్ మెషీన్లు: కేవలం 0.38%.

దీనికి భిన్నంగా చైనా స్థానిక బ్రాండ్లు టీవీ రంగంలో 90% పైగా, హోమ్ అప్లయన్సెస్ రంగంలో 60% పైగా మార్కెట్‌ను ఆక్రమించుకున్నాయి.

### భారీ నష్టాలు:

శామ్‌సంగ్ చిప్ విభాగం లాభాల్లో ఉన్నప్పటికీ, టీవీ, హోమ్ అప్లయన్సెస్ విభాగాలు కంపెనీకి భారంగా మారాయి. గత ఏడాది ఈ విభాగం సుమారు 200 బిలియన్ వాన్ల (సుమారు 138 మిలియన్ డాలర్లు) నిర్వహణ నష్టాన్ని చవిచూసింది. ఈ పరిస్థితుల వల్లే టీవీ బిజినెస్ హెడ్‌ను మార్చినప్పటికీ, చివరకు వ్యాపారాన్ని మూసివేయడమే మేలని కంపెనీ నిర్ణయించుకుంది. ప్రభావితమైన కస్టమర్లు, వ్యాపార భాగస్వాములకు కంపెనీ అవసరమైన సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చింది.

# ఆర్మీ క్యాంటీన్‌లో ధరలు అంత తక్కువగా ఎందుకుంటాయో తెలుసా? ఆ 'సీక్రెట్' తెలిస్తే షాక్ అవుతారు!



మనం సాధారణంగా సరుకుల కోసం డిమార్ట్, రిలయన్స్ మార్ట్ లేదా కిరాణా షాపులకు వెళ్తుంటాం. ఎక్కడైనా 10% లేదా 20% డిస్కౌంట్ ఇస్తేనే "అబ్బో.. చాలా తక్కువకు వస్తున్నాయి" అని మురిసిపోతాం. కానీ ఆర్మీ క్యాంటిన్‌లో ధరలు చాలా తక్కువగా ఉంటాయి. సగానికి సగం తగ్గిపోతుంటాయి. అసలు సీక్రెట్ తెలిస్తే షాకవుతారు..! మనం సాధారణంగా సరుకుల కోసం డిమార్ట్, రిలయన్స్ మార్ట్ లేదా కిరాణా షాపులకు వెళ్తుంటాం. ఎక్కడైనా 10% లేదా 20% డిస్కౌంట్ ఇస్తేనే "అబ్బో.. చాలా తక్కువకు వస్తున్నాయి" అని సంబరపడిపోతాం. కానీ ఆర్మీ క్యాంటీన్ (జూణ) లో ధరలు చూస్తే మాత్రం ఎవరైనా నోరెళ్లబెట్టాల్సిందే. బయట మార్కెట్ ధరతో పోలిస్తే దాదాపు సగం ధరకే అక్కడ నాణ్యమైన వస్తువులు లభిస్తాయి. అసలు అంత తక్కువ ధరలకు ప్రభుత్వం ఎలా ఇస్తుంది? ఆ సీక్రెట్ ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.

1. GST రాయితీ

దేశ రక్షణ కోసం ప్రాణాలకు తెగించి పోరాడే సైనికులకు, మాజీ సైనికులకు ప్రభుత్వం ఇచ్చే అతిపెద్ద గౌరవం ఈ క్యాంటీన్ సదుపాయం. సాధారణ వస్తువులపై మనం బయట చెల్లించే +ూ (వస్తు సేవల పన్ను)లో ఆర్మీ క్యాంటీన్ వస్తువులపై 50% వరకు మినహాయింపు ఉంటుంది. అంటే ట్యాక్స్ భారం సగానికి సగం తగ్గిపోవడమే ధరలు తగ్గడానికి ప్రధాన కారణం.

2. నేరుగా కంపెనీల నుంచే కొనుగోళ్లు

క్యాంటీన్ స్టోర్స్ డిపార్ట్‌మెంట్ (జూణ) వస్తువులను ఏ డీలర్ల నుంచో, హోల్‌సేలర్ల నుంచో కొనదు. నేరుగా తయారీ కంపెనీల నుంచే లక్షల సంఖ్యలో బల్క్ ఆర్డర్లు ఇస్తుంది. మధ్యలో దళారులు, కమిషన్ ఏజెంట్లు ఎవరూ ఉండకపోవడం వల్ల ఆ లాభం నేరుగా సైనికులకే అందుతుంది.

3. ధరల్లో వ్యత్యాసం ఎంతంటే?

నిత్యావసరాలు: బయట రూ.160 ఉండే లీటర్ నూనె, క్యాంటీన్‌లో రూ.110 కే దొరుకుతుంది. సబ్బులు, షాంపూలపై 40% వరకు డిస్కౌంట్ ఉంటుంది.

ఎలక్ట్రానిక్స్: బయట రూ.40,000 పలికే స్మార్ట్ టీవీ లేదా ఏసీ, క్యాంటీన్‌లో సుమారు రూ.30,000 కే లభిస్తుంది.

మద్యం: అన్నిటికంటే ఎక్కువ వ్యత్యాసం ఇక్కడే కనిపిస్తుంది. బయట రూ.2,000 ఉండే బ్రాండెడ్ బాటిల్, ఇక్కడ కేవలం రూ.800 నుండి రూ.900 కే లభిస్తుంది.

వాహనాలు: కార్లు, బైకులపై కూడా లక్షల్లో ఆదా చేసుకునే వెసులుబాటు ఉంటుంది.

4. ఇది అందరికీ సాధ్యమేనా?

ఆర్మీ క్యాంటీన్ అనేది సూపర్ మార్కెట్ లాంటిదే అయినా, అక్కడికి ఎవరంటే వారు వెళ్లలేరు. కేవలం విధుల్లో ఉన్న సైనికులు, రిటైర్డ్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు మాత్రమే ప్రవేశం ఉంటుంది. వారికి ప్రత్యేకమైన 'స్మార్ట్ కార్డ్స్' ఉంటాయి. ప్రతి నెలా ఒక నిర్ణీత కోటా (ూఞఎఞ్) మాత్రమే కొనుగోలు చేయాలి. ఇష్టమొచ్చినట్లు స్టాక్ హోమ్ చేయలేరు. దేశం కోసం నిరంతరం శ్రమిస్తున్న జవాన్ల సంక్షేమం కోసం ప్రభుత్వం కల్పిస్తున్న ఈ గొప్ప వెసులుబాటు నిజంగా అభినందనీయం.

# అదృష్టం అంటే ఇదేనేమో రూ.లక్షకు రూ.14 లక్షలు ఇన్వెస్టర్లకు పండగే!




ఇన్వెస్టర్లకు ధనవంతులను చేసింది స్మాల్ క్యాప్ కేటగిరిలోని పేపర్ ప్రొడక్ట్స్ రంగానికి చెందిన గౌతమ్ ఎగ్జిమ్ లిమిటెడ్ కంపెనీ. తమ షేర్ హోల్డర్లకు బంపర్ ఆఫర్ ప్రకటించింది. దీంతో లక్ష రూపాయలు కాస్త 14 లక్షలుగా మారిపోయింది.. స్టాక్ మార్కెట్‌లో సరైన సమయంలో సరైన స్టాక్‌ను గుర్తిస్తే అది సంపదను ఎలా పెంచుతుందో చెప్పడానికి ఈ కంపెనీయే నిదర్శనం. స్మాల్ క్యాప్ కేటగిరీలోని పేపర్ ప్రొడక్ట్స్ రంగానికి చెందిన గౌతమ్ ఎగ్జిమ్ లిమిటెడ్ తమ షేర్ హోల్డర్లకు బంపర్ ఆఫర్ ప్రకటించింది. ఒకేసారి స్టాక్ స్ప్లిట్, బోనస్ షేర్లను ప్రకటించి ఇన్వెస్టర్లను ఖుషీ చేసింది. కంపెనీ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ ప్రకారం.. ఏప్రిల్ 30న జరిగిన బోర్డు డైరెక్టర్స్ సమావేశంలో 1:2 రేషియోలో స్టాక్ స్ప్లిట్ చేపట్టేందుకు ఆమోదం లభించింది.

100 షేర్లు ఉంటే 800 షేర్లు ఎలా వస్తాయి?

కంపెనీ బోర్డు డైరెక్టర్ల నిర్ణయం ప్రకారం.. రెండు రకాల ప్రయోజనాలు ఇన్వెస్టర్లకు అందనున్నాయి.

తులం బంగారం ధర కేవలం రూ.90 మాత్రమే.. పాలు, చక్కెర ధరలు వింటే షాక్

స్టాక్ స్ప్లిట్ (1:2): రూ. 10 ఫేస్ వ్యాల్యూ ఉన్న ఒక షేరు, రూ. 5 ఫేస్ వ్యాల్యూ గల రెండు షేర్లుగా మారుతుంది. అంటే మీ వద్ద ఉన్న 100 షేర్లు 200 అవుతాయి.బోనస్ షేర్లు (3:1): స్ప్లిట్ తర్వాత మీ వద్ద ఉన్న ప్రతి 1 షేరుకు అదనంగా 3 షేర్లు బోనస్‌గా లభిస్తాయి. అంటే పైన చెప్పుకున్న 200 షేర్లకు అదనంగా 600 షేర్లు వస్తాయి. మొత్తంగా:

# ఖాతాదారులకు బంపర్ ఆఫర్ జీరో బ్యాలెన్స్ ఉన్నా రూ.10,000 వరకు విత్‌డ్రా చేసుకోవచ్చు! ఎలాగో తెలుసుకోండి




మీ బ్యాంకు ఖాతాలో జీరో బ్యాలెన్స్ ఉన్నా రూ.10,000 వరకు విత్‌డ్రా చేసుకోవచ్చు. అంతేకాదు.. ఖాతా తెరిచిన వారికి ప్రభుత్వం ఉచితంగా బీమా సౌకర్యాన్ని కల్పిస్తుంది. ప్రమాద బీమా (ూఎఎఅఎవత్ ×అంబతీఖఅఎవ): ఖాతాతో పాటు ఇచ్చే రూపే (=బూఖఎ)..భారత ప్రభుత్వం సామాన్య ప్రజల కోసం ప్రవేశపెట్టిన 'ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన' (ూవీజీణ్) బ్యాంకింగ్ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చింది. కేవలం బ్యాంకు ఖాతా తెరవడమే కాకుండా, సామాన్యులకు ఆర్థిక భరోసా కల్పించే అనేక ఫీచర్లు ఇందులో ఉన్నాయి. ఈ ఖాతా ఎందుకు అంత ప్రత్యేకమో ఇప్పుడు చూద్దాం:

### రూ.10,000 ఓవర్‌డ్రాఫ్ట్ సౌకర్యం

జన్ ధన్ ఖాతాలోని అత్యంత ముఖ్యమైన ఫీచర్ ఓవర్‌డ్రాఫ్ట్. మీ ఖాతాలో అసలు డబ్బు (జీరో బ్యాలెన్స్) లేకపోయినా, అత్యవసర సమయంలో మీరు రూ.10,000 వరకు బ్యాంకు నుండి తీసుకోవచ్చు. ముందుగా రూ.2,000 వరకు ఎటువంటి నిబంధనలు లేకుండా ఓవర్‌డ్రాఫ్ట్ లభిస్తుంది. అలాగే ఖాతాను కనీసం 6 నెలల పాటు సక్రమంగా నిర్వహించిన వారికి రూ.10,000 వరకు ఈ సౌకర్యం అందుతుంది.

### ఉచిత బీమా సౌకర్యం:

ఈ ఖాతా తెరిచిన వారికి ప్రభుత్వం ఉచితంగా బీమా సౌకర్యాన్ని కల్పిస్తుంది. ప్రమాద బీమా (ూఎఎఅఎవత్ ×అంబతీఖఅఎవ): ఖాతాతో పాటు ఇచ్చే రూపే (RuPay) డెబిట్ కార్డుపై రూ.2 లక్షల వరకు ప్రమాద బీమా లభిస్తుంది. జీవిత బీమా సదుపాయం కూడా ఉంది.అర్హత కలిగిన ఖాతాదారులకు రూ.30,000 వరకు జీవిత బీమా కవరేజీ ఉంటుంది.

### జీరో బ్యాలెన్స్ ఖాతా:

సాధారణ సేవింగ్స్ ఖాతాల్లో కనీస నిల్వ (వీఅఅఅఎబఎ దీఖ్రీఖఅఎవ) లేకపోతే బ్యాంకులు జరిమానా విధిస్తాయి. కానీ జన్ ధన్ ఖాతాలో ఎటువంటి బ్యాలెన్స్ లేకపోయినా ఎటువంటి ఛార్జీలు పడవు. ప్రభుత్వ పథకాల నగదు నేరుగా ఖాతాలోకి (ణదీ) వస్తాయి. గ్యాస్ సబ్సిడీ, రైతు భరోసా, పెన్షన్లు వంటి ప్రభుత్వ పథకాలకు సంబంధించిన నగదు నేరుగా ఈ ఖాతాల్లోకే జమ అవుతుంది. దీనివల్ల మధ్యవర్తుల ప్రమేయం ఉండదు.

### సులభమైన బ్యాంకింగ్ సేవలు:

దేశవ్యాప్తంగా ఎక్కడైనా సులభంగా నగదు బదిలీ చేసుకోవచ్చు. ఖాతాదారులకు ఉచితంగా రూపే డెబిట్ కార్డు (=బూఖఎ ణవఎఞ్ ఝతీఎ), మొబైల్ బ్యాంకింగ్ సౌకర్యం అందుబాటులో ఉంటుంది. ఈ ఖాతా ద్వారా బీమా, పెన్షన్ పథకాలను సులభంగా పొందవచ్చు.

### ఖాతా తెరవడానికి అర్హతలు:

భారతీయ పౌరుడై ఉండాలి.కనీసం 10 ఏళ్లు పైబడిన వారు ఎవరైనా ఈ ఖాతా తెరవవచ్చు.ఆధార్ కార్డు, ఫోటో ఉంటే సరిపోతుంది. ఒకవేళ ఆధార్ లేకపోతే ప్రభుత్వం గుర్తించిన ఇతర పత్రాలతో ఖాతా ప్రారంభించవచ్చు.

# రైలు ప్రయాణికులకు గుడ్‌న్యూస్ సికింద్రాబాద్ నుంచి కొత్త వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు!



ఈ సమ్మర్ సీజన్‌లో దక్షిణ మధ్య రైల్వే పలు ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి రోజు, అలాగే వీక్లి ఎక్స్‌ప్రెస్‌లను నడపుతోంది. ఇప్పుడు మరో రైలును అందుబాటులోకి తీసుకువస్తోంది రైల్వే శాఖ. మరి ఏ రైలు.. ఏయే ప్రాంతాలకు నడుపుతోంది పూర్తి వివరాలు తెలుసుకుందాం.. దక్షిణ మధ్య రైల్వే ప్రయాణికుల సౌకర్యార్థం సికింద్రాబాద్ -- అనకాపల్లి స్టేషన్ల మధ్య కొత్త వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రవేశపెట్టింది. రైలు నంబర్ 17043/17044 తో ఈ సేవలు క్రమం తప్పకుండా అందుబాటులో ఉంటాయని దక్షిణ మధ్య రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ శ్రీధర్ తెలిపారు.

### రైలు వివరాలు, నడిచే రోజులు

ఈ రైలు సర్వీసులు ఈ నెలలోనే ప్రారంభం కానున్నాయి.

రైలు నంబర్ 17043 (సికింద్రాబాద్ అనకాపల్లి): ఈ రైలు ప్రతి ఆదివారం నడుస్తుంది. ఇది 24.05.2026 నుండి అందుబాటులోకి రానుంది.

రైలు నంబర్ 17044 (అనకాపల్లి సికింద్రాబాద్): ఈ రైలు ప్రతి సోమవారం నడుస్తుంది. ఇది 18.05.2026 నుండి అందుబాటులోకి రానుంది.

### ముఖ్యమైన స్టేషన్లు, సమయాలు:

ఈ రైలు ప్రయాణ మార్గంలో ప్రధాన నగరాల గుండా ప్రయాణిస్తుంది.

సికింద్రాబాద్ నుండి అనకాపల్లికి (రైలు నం. 17043):

సికింద్రాబాద్‌లో ఆదివారం రాత్రి 21:00 గంటలకు బయలుదేరుతుంది. గుంటూరుకు తెల్లవారుజామున 02:50 గంటలకు, విజయవాడకు 04:40 గంటలకు చేరుకుంటుంది. అలాగే రాజమండ్రికి ఉదయం 07:55 గంటలకు, చివరగా అనకాపల్లికి సోమవారం మధ్యాహ్నం 12:00 గంటలకు చేరుకుంటుంది.

**అనకాపల్లి నుండి సికింద్రాబాద్‌కు (రైలు నం.17044):**

అనకాపల్లిలో సోమవారం సాయంత్రం 17:35 గంటలకు బయలుదేరుతుంది. రాజమండ్రికి రాత్రి 20:40 గంటలకు, విజయవాడకు అర్ధరాత్రి 00:40 గంటలకు చేరుకుంటుంది. సికింద్రాబాద్‌కు మంగళవారం ఉదయం 08:40 గంటలకు చేరుకుంటుంది.

**ప్రధాన స్టాపింగ్‌లు:**

చర్లపల్లి, నల్గొండ, గుంటూరు, విజయవాడ, గుడివాడ, కైకలూరు, ఆకివీడు, భీమవరం టౌన్, తణుకు, రాజమండ్రి, సామర్లకోట, అన్నవరం, తుని, ఎలమంచిలి.

# వాహనదారులకు షాక్ ఇక 45 రోజుల్లోగా చలాన్ చెల్లించకపోతే భారీ జరిమానా లైసెన్స్ కూడా రద్దు..!



పదేపదే ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై ఇకపై నిశితంగా నిఘా ఉంచుతారు. ఒక సంవత్సరంలో ఐదు లేదా అంతకంటే ఎక్కువ సార్లు ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే డ్రైవర్లను తీవ్రమైన ఉల్లంఘనదారులుగా గుర్తించనున్నట్లు తెలుస్తోంది. దీని ఫలితంగా వారి డ్రైవింగ్ లైసెన్స్‌ను.. ఇక నుంచి ఢిల్లీ వాహనదారులకు షాకిస్తోంది ప్రభుత్వం. ట్రాఫిక్ చలాన్‌ల కోసం కఠినమైన రూల్స్ తీసుకువస్తోంది. ఇక నుంచి పూర్తిగా డిజిటల్ వ్యవస్థను అమలు చేశారు. ఇందులో చలాన్‌లు చెల్లించడానికి ఒక నిర్ణీత గడువు, కోర్టులో వాటిని సవాలు చేయడానికి ముందస్తు డిపాజిట్, పదేపదే నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ముఖ్యమంత్రి రేఖా గుప్తా అన్నారు. డ్రైవర్లకు ఇప్పుడు తమ చలాన్‌లను చెల్లించడానికి లేదా సవాలు చేయడానికి 45 రోజుల సమయం ఉంటుంది. అలా చేయడంలో విఫలమైతే అదనపు జరిమానాలు, సేవా ఆంక్షలు విధించవచ్చు. కొత్త నిబంధన ప్రకారం, డ్రైవర్లు కోర్టుకు వెళ్లే ముందు చలాన్ మొత్తంలో 50% డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. ఇది ఢిల్లీ వాహన యజమానులకు ఒక ముఖ్యమైన మార్పు. ఎందుకంటే చలాన్‌ల ఆలస్య చెల్లింపు ఇకపై అనుమతించడం ఉండదని ట్రాఫిక్ పోలీసులు చెబుతున్నారు. సకాలంలో చెల్లించడంలో విఫలమైతే డ్రైవింగ్ లైసెన్సులు, వాహన సేవలు, భవిష్యత్ లావాదేవీలపై ప్రభావం పడవచ్చు. కొత్త నిబంధనల ప్రకారం, ఢిల్లీలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారు చలాన్ అందిన 45 రోజులలోపు ఆన్‌లైన్‌లో చలాన్‌ను చెల్లించాలి లేదా సవాలు చేయాలి. ఈ సమయంలోపు ఎటువంటి చర్య తీసుకోకపోతే, చలాన్ స్వయంచాలకంగా ఆమోదించనున్నారు ట్రాఫిక్ పోలీసులు. దీని తర్వాత చెల్లింపు కోసం అదనంగా 30 రోజుల సమయం ఇవ్వవచ్చు. ఆ తర్వాత కఠినమైన వసూలు చర్యలు ప్రారంభించవచ్చు. మరో ప్రధాన మార్పు ఏమిటంటే, ప్రజలు ఇకపై నేరుగా కోర్టుకు వెళ్లి తమ చలాన్‌లను సవాలు చేయలేరు. వారు ముందుగా ఆన్‌లైన్ ఫిర్యాదు ప్రక్రియ ద్వారా వెళ్లాలి. అక్కడ వారి ఫిర్యాదు తిరస్కరించి, వారు ఇంకా కోర్టుకు వెళ్లాలనుకుంటే, వారు ముందుగా చలాన్ మొత్తంలో 50% డిపాజిట్ చేయవలసి ఉంటుంది. పెండింగ్‌లో ఉన్న చలాన్‌ల సంఖ్యను తగ్గించడం, వాటి పరిష్కారంలో పదేపదే జరిగే జాప్యాన్ని నివారించడం ప్రభుత్వ లక్ష్యం. నివేదికల ప్రకారం, ఢిల్లీలో 2021 నుండి 2024 మధ్య జారీ చేసిన 25 లక్షలకు పైగా ట్రాఫిక్ చలాన్‌లు ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్నాయి.

### పదేపదే నేరాలకు పాల్పడే వారి లైసెన్సులను రద్దు:

కొత్త నిబంధనల ప్రకారం.. పదేపదే ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై ఇకపై నిశితంగా నిఘా ఉంచుతారు. ఒక సంవత్సరంలో ఐదు లేదా అంతకంటే ఎక్కువ సార్లు ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే డ్రైవర్లను తీవ్రమైన ఉల్లంఘనదారులుగా గుర్తించనున్నట్లు తెలుస్తోంది. దీని ఫలితంగా వారి డ్రైవింగ్ లైసెన్స్‌ను తాత్కాలికంగా నిలిపివేయడం లేదా రద్దు చేయడం జరుగుతుంది. అంతేకాకుండా, తమ చలాన్‌లను సకాలంలో చెల్లించని వారు, బకాయి మొత్తం చెల్లించే వరకు రిజిస్ట్రేషన్, పన్ను చెల్లింపులు, ఇతర రవాణా శాఖ సంబంధిత పనులతో సహా వారి వాహన సేవలపై ఆంక్షలను ఎదుర్కోవచ్చు. అటువంటి వాహనాలను ఆన్‌లైన్ సిస్టమ్‌లో "లావాదేవీలు జరపరాదు" అని కూడా గుర్తించవచ్చు. అంటే వాటిని ఏ లావాదేవీ నుండైనా నిరోధించవచ్చు.

### డిజిటల్ అమలు, డ్రైవర్లపై దాని ప్రభావం

ఢిల్లీ కొత్త వ్యవస్థ పూర్తిగా సాంకేతికత ఆధారితమైనది. ఇకపై కెమెరాలు, ఆటోమేటిక్ నిఘా వ్యవస్థలు, ఎలక్ట్రానిక్ పర్యవేక్షణ ద్వారా చలాన్లు జారీ చేస్తారు. మొబైల్ నంబర్‌ను అనుసంధానిస్తే 3 రోజుల్లో ఈ-చలాన్లు అందుకోవచ్చు. కాగా భౌతిక నోటీసులు అందడానికి 15 రోజుల వరకు పట్టవచ్చు. దీని అర్థం ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించడం మరింత కష్టతరం అవుతుంది.

ఆంధ్ర జననాడు

ఆదివారం-10 - మే - 2026

# ట్రాన్సాక్షన్ లిమిట్ పెంపు!- డిపాజిట్లు, ఆస్తులు, వాహనాల కొనుగోలుకు ఊరట!- ఏప్రిల్ 1 నుంచే అమలు!

## న్యూ ట్యాక్స్ రూల్స్ 2026తో మధ్యతరగతి ప్రజలకు, చిరు వ్యాపారులకు ఊరట- నుంచే అమలు




సామాన్యులు, చిరువ్యాపారులకు గుడ్ న్యూస్ . పాన్ ట్రాన్సాక్షన్స్ లిమిట్ పెంచుతూ ఆదాయ పన్ను శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఇందుకోసం దశాబ్దాల కాలం నాటి నిబంధనల స్థానంలో 'ఆదాయపు పన్ను నిబంధనలు, 2026' పేరుతో కొత్త ముసాయిదాను ప్రవేశపెట్టింది. మధ్యతరగతి ప్రజలకు, చిరు వ్యాపారులకు ఊరట కలిగించడంతోపాటు, బ్యాంకింగ్, వ్యాపార లావాదేవీలు మరింత సరళతరం చేయడమే లక్ష్యంగా ఈ ముసాయిదా ప్రతిపాదనలు చేసింది.

బ్యాంకింగ్ లావాదేవీలు- పరిమితి పెంపు

ప్రస్తుత నిబంధనల ప్రకారం, బ్యాంక్ లేదా పోస్టాఫీస్ లో ఒక రోజుకు రూ.50వేలు కంటే ఎక్కువ నగదు డిపాజిట్ చేస్తే పాన్ కార్డు ఇవ్వడం తప్పనిసరి. అయితే కొత్త ముసాయిదాలో ఈ రోజు వారీ పరిమితిని తొలగించి, వార్షిక పరిమితిని ప్రవేశపెట్టారు. అంటే ఇకపై ఒక ఆర్థిక సంవత్సరంలో మొత్తం రూ.10 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ నగదు డిపాజిట్ / విత్ డ్రా చేసినప్పుడు మాత్రమే పాన్ కార్డు సమర్పించాల్సి ఉంటుంది. ఇది తరచూ చిన్నచిన్న నగదు లావాదేవీలు చేసేవారికి ఊరట కలిగిస్తుంది.

వాహనాల కొనుగోలు- రూల్స్ ఛేంజ్

ఇప్పటి వరకు ధరతో సంబంధం లేకుండా ఏదైనా నాలుగు చక్రాల వాహనం కొనుగోలు చేయాలంటే పాన్ కార్డు తప్పనిసరిగా సమర్పించాలి. కానీ కొత్త ముసాయిదా నిబంధనల ప్రకారం, రూ.5 లక్షల కంటే తక్కువ ధర ఉన్న వాహనాలకు పాన్ కార్డు సమర్పించాల్సిన పనిలేదు. అయితే తొలిసారి రూ.5 లక్షల కంటే ఎక్కువ ధర ఉన్న టూవీలర్ (బైక్ /స్కూటర్ ) కొనుగోలుకు పాన్ కార్డు తప్పనిసరి చేయాలని ప్రతిపాదించారు.

హోటల్ బిల్లులకు కూడా

పర్యాటక, ఆతిథ్య రంగాలను ప్రోత్సహించేందుకు హోటల్ , రెస్టారెంట్ బిల్లు చెల్లింపు పరిమితిని రెట్టింపు చేశారు. గతంలో రూ.50వేలకు పైన బిల్లు చెల్లించాలంటే పాన్ ఇవ్వాల్సి ఉండేది. కానీ ఇప్పుడు ఆ పరిమితిని రూ.1 లక్షలకు పెంచారు. ఈ నిబంధన బాంక్వెట్ హాళ్లు, కన్వెన్షన్ సెంటర్లు, ఈవెంట్ మేనేజ్ మెంట్ సేవలకు కూడా వర్తిస్తుంది.

రియల్ ఎస్టేట్ రంగానికి ఊతం

రియల్ ఎస్టేట్ మార్కెట్ లో పారదర్శకతను పెంచుతూనే, రాతపనిని తగ్గించేందుకు ఈ ముసాయిదాలో పలు నిబంధనలు మార్చారు. ఆస్తుల కొనుగోలు, విక్రయం లేదా కానుక (గిఫ్ట్ ) కింద జరిగే లావాదేవీలకు ఉన్న పాన్ పరిమితిని రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షలకు పెంచారు. అంటే రూ.20 లక్షల కంటే ఎక్కువ విలువైన ఆస్తి లావాదేవీలకు మాత్రమే పాన్ కార్డు సమర్పించాల్సి ఉంటుంది.

ఇన్సూరెన్స్ సేవలకు

ఇక బీమా కంపెనీల నుంచి ఏదైనా పాలసీ కొనుగోలు చేయాలంటే, పాన్ కార్డు తప్పనిసరి చేయాలనే కొత్త నిబంధనలు ప్రతిపాదిస్తున్నాయి. మొత్తంగా చూసుకుంటే, డిజిటల్ ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించడానికి, పన్ను చెల్లింపుదారులకు వ్యాపార సౌలభ్యాన్ని మెరుగుపరచడానికి ఈ మార్పులు బాగా ఉపకరిస్తాయని చెప్పవచ్చు. ఆదాయ పన్ను శాఖ 2026 ఫిబ్రవరి 22 నుంచి ఈ ముసాయిదా నిబంధనలపై అభిప్రాయాలను, అభ్యంతరాలను తెలియజేయాలని ప్రజలను కోరింది. ఒక వేళ ఈ ముసాయిదాకు ఆమోదం లభిస్తే, ఈ 2026 ఏప్రిల్ 1 నుంచే అమల్లోకి వచ్చే అవకాశం ఉంది.

ఏప్రిల్ 1 నుంచి కొత్త చట్టం అమల్లోకి

న్యూ ఇన్ కంట్యాక్స్ యాక్ట్ -2025 ఏప్రిల్ 1 నుంచి అమలులోకి వస్తుందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో చెప్పారు. సామాన్యులు కూడా ఈజీగా అర్థం చేసుకునేలా ఫారమ్ లను సరళతరం చేసామని తెలిపారు. ఎన్ ఆర్ ఎస్ కింద టీసీఎస్ రేటు 5 శాతం నుంచి 2 శాతానికి తగ్గించాలని నిర్ణయించామన్నారు. సవరించిన పన్ను రిటర్నుల దాఖలు గడువును డిసెంబర్ 31 నుంచి మార్చి 31 వరకు పొడిగిస్తున్నట్లు తెలిపారు. అయితే ఈ బడ్జెట్లో మధ్యతరగతి ప్రజలు ఎదురుచూసిన ఆదాయపు పన్ను మినహాయింపులు ఏమీ లేవు. ఈసారి పన్ను శ్లాబుల్లో ఎటువంటి మార్పులు చేయనప్పటికీ, దశాబ్దాల కాలం నాటి పాత చట్టానికి స్వస్తి పలుకుతూ కొత్త అధ్యాయానికి తెరలేపారు. 60 ఏళ్ల నాటి 1961 ఆదాయపు పన్ను చట్టం స్థానంలో, ఏప్రిల్ 1 నుంచి కొత్త ఆదాయపు పన్ను చట్టం-2025 అమల్లోకి తెస్తామని చెప్పారు. సంక్లిష్టంగా ఉన్న సెక్షన్లను 819 నుంచి 536కి తగ్గించి, సామాన్యులకు సైతం సులభంగా అర్థమయ్యేలా దీనిని రూపొందించామని చెప్పారు. గతేడాది ప్రకటించిన విధంగానే పన్ను శ్లాబులను ఉంచారు. అయితే సెక్షన్ 87ెూ కింద లభించే పన్ను రిబేట్ వల్ల రూ.12 లక్షల వరకు ఆదాయం ఉన్నవారికి ఎటువంటి పన్ను పడదు. దీనికి అదనంగా రూ.75,000 స్టాండర్డ్ డిడక్షన్ కలిపితే, రూ.12.75 లక్షల వరకు ఆదాయం ఉన్న శాలరీడ్ ఎంప్లాయిస్‌కు జీరో పన్ను వర్తిస్తుంది.

# మదుపర్లకు భద్రత.. మార్కెట్‌కు ముప్పు!

ఈ సారి ప్రవేశపెట్టిన బడ్జెట్ కొందరిని మెప్పించగా.. మరికొందరిని నిరాశపర్చింది. దీని ప్రభావం స్టాక్ మార్కెట్‌పై కూడా పడింది. 1999 తర్వాత మళ్లీ ఆదివారం నిర్వహించిన 'ఫుల్ సెషన్' నష్టాల్లో ముగిసింది. సెన్సెక్స్ సుమారు 1500 పాయింట్లు, నిఫ్టీ సుమారు 500 పాయింట్లు పడిపోయింది. అయితే ఈ బడ్జెట్లో స్టాక్ మార్కెట్ ట్రేడింగ్‌కు సంబంధించి 'ఫ్యూచర్ అండ్ ఆప్షన్స్' విభాగంలో తీసుకున్న నిర్ణయం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

### మదుపర్లకు భద్రత.. మార్కెట్‌కు ముప్పు

ఈ సారి ప్రవేశపెట్టిన బడ్జెట్ కొందరిని మెప్పించగా.. మరికొందరిని నిరాశపర్చింది. దీని ప్రభావం స్టాక్ మార్కెట్‌పై కూడా పడింది. 1999 తర్వాత మళ్లీ ఆదివారం నిర్వహించిన 'ఫుల్ సెషన్' నష్టాల్లో ముగిసింది. సెన్సెక్స్ సుమారు 1500 పాయింట్లు, నిఫ్టీ సుమారు 500 పాయింట్లు పడిపోయింది. అయితే ఈ బడ్జెట్లో స్టాక్ మార్కెట్ ట్రేడింగ్‌కు సంబంధించి 'ఫ్యూచర్ అండ్ ఆప్షన్స్' విభాగంలో తీసుకున్న నిర్ణయం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఇది మదుపర్లకు భద్రతగా కొందరు విశ్లేషిస్తుండగా.. మరికొందరు భవిష్యత్తులో 'మార్కెట్'కు ముప్పు తప్పదేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### పెరిగిన పన్నులు..

తాజా బడ్జెట్‌లో కేంద్రం 'డెరివేటివ్స్ మార్కెట్'కు సంబంధించి పన్నులను భారీగా పెంచింది. స్పెక్యులేషన్‌ను తగ్గించే పేరుతో ఎస్‌టీటీ (సెక్యూరిటీ ట్రాన్సాక్షన్ ట్యాక్స్) రేట్లను సవరించింది. ఈక్విటీ ఫ్యూచర్స్ ట్రేడింగ్‌పై పన్నును 150 శాతం పెంచింది. మరీ ముఖ్యంగా రిటైల్ ట్రేడర్లు ఎక్కువగా ఆసక్తి చూపించే ఆప్షన్స్ ట్రేడింగ్‌లో.. ప్రీమియం విలువను 50 శాతం పెంచింది. ఫ్యూచర్స్ ఎక్సర్ సైజ్ చేసేటప్పుడు ఉన్న ఎస్టీటీని 20 శాతం పెంచింది.

### సర్కారు చెప్పిన 'లక్ష్యాలు' మంచివే అయినా..

ఈ పన్ను పెంపులను 'సామాన్యుల రక్షణ కవచం'గా కొందరు అభివర్ణిస్తున్నారు.. గతంలో విడుదలైన నివేదికల ప్రకారం.. ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ విభాగంలో ట్రేడింగ్ చేస్తున్న వారిలో 90 శాతం మంది నష్టాల పాలవుతున్నారు. స్టాక్ మార్కెట్‌పై పరిజ్ఞానం లేని యువత, వేతన జీవులు.. త్వరగా సంపన్నులవ్వాలనే ఆశతో ఇందులో దిగి ఉన్నది పోగొట్టుకుంటున్నారు. పన్నులు పెంచడం ద్వారా వీరి ప్రవేశాన్ని కఠినతరం చేసినట్లవుతుంది. మరోవైపు స్టాక్ మార్కెట్ అనేది సంపద సృష్టికి వేదిక.. కానీ క్షణాల్లో లాభ నష్టాలను తేల్చే జూదశాలగా కొందరు మార్చేశారు. అధిక పన్నుల వల్ల స్పెక్యులేషన్ ఆధారంగా జరిగే ట్రేడింగ్ తగ్గి.. పెట్టే పెట్టుబడులు స్థిరమైన ఈక్విటీలు, మ్యూచువల్ ఫండ్ల వైపు మళ్లే అవకాశముంది. చిన్న మొత్తాలతో పెద్ద రిస్క్ తీసుకునే ధోరణిని తగ్గించి.. ప్రజల్లో పొదుపు, సురక్షితమైన పెట్టుబడి అలవాట్లను ప్రోత్సహించడానికి ఈ పన్ను పెంపు దోహదపడుతుందనే అభి ప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

### మార్కెట్‌పై ప్రతికూల ప్రభావం!

ఈ పన్ను పెంపు వల్ల మార్కెట్‌పై ప్రతికూల ప్రభావం పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయనే ఆందోళనలు సైతం వ్యక్తమవుతున్నాయి. మార్కెట్ సజావుగా సాగాలంటే కొనుగోలు, అమ్మకం దారుల రద్దీ (లిక్విడిటీ/వాల్యూమ్) ఉండాలి. పన్ను భారం వల్ల ట్రేడర్లు మార్కెట్ నుంచి తప్పుకుంటే ట్రేడింగ్ పరిణామం భారీగా పడిపోతుంది. దీని వల్ల పెద్ద ఇన్వెస్టర్లు తమ షేర్లను అమ్ముకోవాలన్నా, కొనాలన్నా ఇబ్బంది అవుతుంది. ఇది మార్కెట్ పతనానికి దారితీయొచ్చుననే ఆందోళన సైతం ఉన్నది. మ్యూచువల్ ఫండ్స్, బీమా సంస్థలు తమ నష్టాల ను తగ్గించుకోవడానికి ఎఫ్ అండ్ ఓ మార్కెట్‌ను వాడుకుంటాయి. ఇప్పుడు పన్నుల పెంపుతో ఇది ఖరీదైన వ్యవహారంగా మారుతుంది. పరోక్షంగా ఈ భారం మళ్లీ సామాన్య మదుపర్లపైనే పడుతుంది. చట్టబద్ధమైన పన్నులు భరించలేక ట్రేడర్లు ప్రభుత్వ నియంత్రణ లేని 'డబ్బా ట్రేడింగ్' లేదా విదేశీ యాప్స్ ద్వారా జరిగే ఫారెక్స్, క్రిప్టో ట్రేడింగ్ వైపు మళ్లే ప్రమాదముంది. అంతేకాకుండా స్టాక్ బ్రోకింగ్ సంస్థలు, ట్రేడింగ్ పై ఆధారపడి జీవిస్తున్న ప్రొఫెషనల్ ట్రేడర్ల ఆదాయంపై ఇది కోలుకోలేని దెబ్బవేస్తుంది. ఫిన్ టెక్ రంగంలో ఉద్యోగాల కోతకు సైతం దారితీయొచ్చు. సామాన్యులను ఆర్థిక నష్టాల నుంచి కాపాడాలనే ప్రభుత్వ ఉద్దేశ్యం మంచిదే అయినా.. దాని కోసం ఎంచు కున్న మార్గం మార్కెట్ సమతుల్యాను దెబ్బతీయొద్దు. ప్రభుత్వం మార్కెట్ పరిస్థితులను నిశితంగా గమనిస్తూ.. అవసరమైతే భవిష్యత్తులో దిద్దుబాటు చర్యలు చేపడితే బాగుంటుంది.

# లవ్ ఉన్నా లవర్ లేదని ఫీలైపోతున్నారా..! ఇదిగో చిట్కా!

**జంటలేని ఒంటరి జీవితం ఎందుకు? అనుకోకండి బ్రో.. మీకు వాలెంటైన్స్ డే రోజు ఏం చేయాలనే సందేహమే అవసరం లేదు. ఆరోజు మీ ఆలోచనలు ఆందోళనకరమైన విషయాలవవైపు వెళ్లకుండా ఉండేందుకు వివిధ పనులు, కార్యకలాపాలు మస్తు ఉంటాయి.**




ఒకప్పుడు లవ్ చేసుకోవడమంటే పెద్ద టాస్కే. పైగా అది అందరికీ చెప్పకూడని రహస్యంగా భావించే వారు. ఇప్పుడట్లేం లేదు బ్రో.. అంతా ఓపెన్ టాప్ సీక్రెట్లే..! పైగా ఈ రోజుల్లో గర్ల్ ఫ్రెండ్ లేదని నామోషీగా ఫీలయ్యే బాయ్స్.. బాయ్ ఫ్రెండ్ లేదని నామోషీగా ఫీలయ్యే గర్ల్స్ ఎక్కువే ఉంటున్నారడం ఏమాత్రం అతిశయోక్తి కాదు! పైగా అసలే వాలెంటైన్స్ డే సందర్భమిది. మరి గర్ల్ ఫ్రెండ్ లేదా బాయ్ ఫ్రెండ్ లేని వాళ్ల పరిస్థితి ఏంటి? అని కూడా కొందరు సరదాగా మాట్లాడుకుంటున్నారు సోషల్ మీడియాలో.. అలాంటి వారికోసం కూడా ఏదో ఒక మార్గం లేకపోలేదు బ్రో/సిస్ అని సలహాలిస్తున్నారు పలువురు.. అవేంటో చూద్దాం పదండి! లవర్ ఉన్నోళ్లకేంటి బ్రో.. నచ్చిన విధంగా వాలెంటైన్స్ డేను జరుపుకుంటారు. ఆరోజు సినిమాలకో, షికార్లకో, విహార యాత్రలకో ప్లాన్ చేసుకుంటారు. కొందరు ఇంట్లోనే ఉండి ఎంజాయ్ చేస్తారు. ఇదంతా పక్కన పెడితే.. మరి మా సంగతేంటి? అనే సందేహాలు 'ఏక్ నిరంజన్'లను, 'పెళ్లి కాని ప్రసాదు'లను వెంటాడుతుంటాయి. అయితే మీకు లేనంత మాత్రాన మీరలా ఫీల్ అవ్వాల్సిన అవసరం లేదంటున్నారు కొందరు నిపుణులు. గర్ల్ ఫ్రెండ్ లేని యువకులు లేదా బాయ్ ఫ్రెండ్ లేని యువతులు, ఒంటరి వాళ్లమని, జంట లేదని, తమకేం సరదాలుంటాయని నిరాశ చెందాల్సిన పని లేదని చెబుతున్నారు. గర్ల్/బాయ్ ఫ్రెండ్ లేకపోయినా అందమైన క్షణాలను ఆస్వాదించే సరదా కార్యకలాపాలు చాలానే ఉంటాయి ట్రై చేయండని చెబుతున్నారు.

ఇలా ప్లాన్ చేసుకోవచ్చు..

పార్ట్‌నర్ లేదా బాయ్/గర్ల్ ఫ్రెండ్ లేకున్నా ఆనందంగా గడపడానికి అనేక మార్గాలు ఉంటాయి. "ముఖ్యంగా ఒంటరి వ్యక్తులు ఆ రోజు తమను తాము ప్రేమించుకోండి. ఇష్టమైన పనులు మీకోసం చేసుకోండి. దీనివల్ల మీలో గొప్ప అనుభూతి కలుగుతుంది. మీ భవిష్యత్తుకోసం మీరు మంచి నిర్ణయాలు తీసుకోగలుగుతారు. మీ ఆరోగ్యంపట్ల మీరు తగిన జాగ్రత్తలు తీసుకోగలుగుతారు. మిమ్మల్ని మీరు ప్రేమించుకోవడం, మీ పై మీరు నమ్మకాన్ని కలిగి ఉండటం ప్రేమకు మరో రూపంగా నిలుస్తుంది" అంటున్నారు నిపుణులు. ఎందుకంటే ఇలా ఉండే వ్యక్తులు ఆత్మ విశ్వాసంతో ఉండి అనేక విజయాలు సాధించగలుగుతారు. తద్వారా సమాజంలో గుర్తింపు, ఆదరణ, ప్రేమ సహజంగానే లభిస్తుంటాయి. పైగా 'మిమ్మల్ని మీరు నిజంగా ప్రేమించుకున్నప్పుడే ఇతరులను ప్రేమించగలుగుతారు' అంటుంటారు. కాబట్టి మీరు ఒంటరిగా ఉన్నట్లయితే అస్సలు ఫీలవ్వకండి. వాలెంటైన్స్ డే రోజు సరదాగా, మరింత ఉత్సాహంగా ఉండేలా ప్లాన్ చేసుకోండి.

ఫ్రెండ్స్‌తో కలిసి..

లైఫ్‌లో ఒంటరితనం లేదా పార్టనర్ లేకుండా ఉండటం కూడా అత్యంత సహజమైన దశ, యుక్త వయస్సుకు రాగానే వెంటనే గర్ల్ ఫ్రెండో, బాయ్ ఫ్రెండో కలిగి ఉండాలనే రూల్ ఏమీ లేదు కదా! ప్రతి ఒక్కరూ ప్రేమలో పడి చెట్ట పట్టాలేసుకుని తిరుగాలని కూడా లేదు. ఎవరి చాయిస్‌ను బట్టి వారు ఉంటారు. ఎవరి ఆసక్తిని బట్టి వారు మెలుగుతుంటారు. ఆయా పరిస్థితులు, అవకాశాలు కూడా సరదాలు, సంతోషాలు, పార్టనర్ల వంటి విషయాల్లో ప్రభావం చూపుతుంటాయి. సో.. మీరు మీ విషయంలో అస్సలు దిగులు పడకూడదంటున్నారు నిపుణులు. మీరు ఏక్ నిరంజన్‌లు అయినా సరే.. వాలెంటైన్స్ డే రోజు, మీ లాంటివారు ఇంకెంతోమంది ఉంటారని మర్చిపోకండి. మీ స్నేహితుల్లోనే చాలా మంది సింగిల్స్ ఉంటారు. వారితో కలిసి ఆ రోజు సరదాగా గడిపే ప్లాన్ చేసుకోండి. అందరూ కలిసి పార్టీ చేసుకోవచ్చు. నచ్చితే ఏ సముద్ర తీరానికో వెళ్లి క్యాండిల్లైట్ పార్టీ కూడా చేసుకోవచ్చు. అందరూ కలిసి సినిమాలకు, విహారాలకు వెళ్లొచ్చు. అందర్నీ ఉత్తేజ పరిచే సభలు, సమావేశాలు ఏర్పాటు చేసుకోవచ్చు. సంగీతాన్ని ఆస్వాదించవచ్చు. ఒంటరి వారందరూ కలిసి సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనవచ్చు. చేయాలే కానీ బోలెడన్ని పనులుంటాయ్.. పంచుకోవాలి కానీ అనేక వేదికలు మీకోసం సిద్ధంగా ఉంటాయ్.

నచ్చిన ప్రదేశానికి వెళ్లి..

ఫ్రెండ్స్‌తో కలిసి నచ్చిన ప్రదేశానికి వెళ్లి అక్కడి పరిసరాలను ఆస్వాదించవచ్చు. ఫిబ్రవరి 14 నాడు నచ్చిన హోటల్‌కు వెళ్లి రుచికరమైన ఆహారంతో లంచ్ లేదా డిన్నర్ చేయవచ్చు. అందరూ కలిసి సరదాగా మాట్లాడుకోవచ్చు. వాలెంటైన్స్ డే గురించి చర్చించవచ్చు. అందరూ కలిసి ఫోటోలు దిగడం, వివిధ ఆటలు ఆడటం చేయవచ్చు. ఫ్రెండ్స్‌తో సరదాగా గడపడం ఇష్టం లేకుంటే ఒంటరిగా ఉండి కూడా మీరు ఆనందాన్ని ఆస్వాదించవచ్చు. మీ అందం, ఆహార్యంపై దృష్టి పెట్టండి. లేదా మీకు ఇష్టమైన దుస్తులు కొనడానికి, ఫేషియల్ చేసుకోవడానికి సమయం కేటాయించుకోండి. నచ్చిన హెయిర్‌కట్‌ని చేయించుకోండి. దీనివల్ల మీ మనసులో అందమైన అనుభూతి కలుగుతుంది.

అక్కడే ఆగిపోకండి.. !

ఆ రోజు మీరు సినిమా చూడాలంటే పార్టనర్ లేరని ఆగిపోకండి. అలా లేని ఇతర స్నేహితులతో కలిసి సినిమాకు వెళ్లండి. లేకుంటే ఇంట్లోనే మీకు నచ్చిన సినిమాలు, సిరీస్‌లు చూడండి. మీరే ఏవైనా రీల్స్ చేయండి. దీంతో మీలో ఆరోజు ఆనందం రెట్టింపవుతుంది. మీలోని అందమైన, ఉత్సాహ భరితమైన భావోద్వేగాలవల్ల ఆరోగ్యానికి మేలు చేసే హార్మోన్‌లు కూడా మీ మెదడులో రిలీజ్ అవుతాయి. మిమ్మల్ని మరింత ఉత్సాహంగా ఉంచుతాయి. ఫ్రెండ్స్‌తో కలిసి సినిమాలు చూడటానికి ఇష్టం లేకపోతే, మరో మార్గం ఉంది. ఇంట్లో కుటుంబ సభ్యులతో, తోబుట్టువుతో కలిసి డిన్నర్ చేయడం, సినిమాలు చూడటం చేయవచ్చు. మీకు డ్యాన్స్ ఇష్టమైతే అది కూడా ప్రాక్టీస్ చేయవచ్చు. కొత్త కొత్త బీట్స్ గురించి తెలుసుకోవచ్చు.

ఈ యాక్టివిటీస్‌లో పాల్గొనవచ్చు

వాలెంటైన్స్ డే రోజు ఇబ్బందిగా ఫీలవ్వకుండా ఉండేందుకు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను కూడా ఎంచుకోవచ్చు. ఆ రోజు అనాథాశ్రమానికో, వృద్ధాశ్రమానికో వెళ్లి అక్కడ గడపవచ్చు. వివిధ పనుల్లో సాయం చేయవచ్చు. ఆయా వ్యక్తులతో సంభాషించడం మీకు ఇష్టమైతే అలా కూడా చేయవచ్చు. వారి గురించి తెలుసుకున్నాక మీలో ఏవైనా ఐడియాలు వస్తే పంచుకోవచ్చు.

ఆహ్లాదకరంగా, ఆనందంగా..

జంటలేని ఒంటరి జీవితం ఎందుకు? అనుకోకండి బ్రో.. మీకు వాలెంటైన్స్ డే రోజు ఏం చేయాలనే సందేహమే అవసరం లేదు. ఆరోజు మీ ఆలోచనలు ఆందోళనకరమైన విషయాలవవైపు వెళ్లకుండా ఉండేందుకు వివిధ పనులు, కార్యకలాపాలు మస్తు ఉంటాయి. మీరుండే రూమ్, హాస్టల్ గది లేదా మీ ఇంటిని సర్దుకోవచ్చు. అందంగా డెకరేట్ చేసుకోవచ్చు. ఆహ్లాదకరమైన వాతావరణం కలిగేలా తీర్చిదిద్దుకోవచ్చు. మీరే స్వయంగా మార్కెట్‌కు వెళ్లి అలంకరణ వస్తువులను తీసుకొచ్చి అలంకరించుకోవచ్చు. మీరు కూడా అందంగా ముస్తాబై అద్దంలో చూసుకుని మురిసిపోవచ్చు. కుటుంబ సభ్యులు మెచ్చే పనులు చేయవచ్చు. ఇష్టమైన వంటకాలు వండుకొని తినవచ్చు. లేదా ఆర్డర్ చేసుకోవచ్చు. నచ్చిన పుస్తకాలు చదవొచ్చు. పెండింగ్‌లో ఉన్న మీకు ఇష్టమైన పనులు పూర్తి చేయవచ్చు. పెరట్లో కొత్తగా మొక్కలను నాటవచ్చు. మనసులో ఎవరైనా ఉంటే ప్రపోజ్ చేయవచ్చు. చేయాలేగానీ అనేక రకాల పనులు, కార్యకలాపాలు ఉంటాయి. అవి మిమ్మల్ని సంతోషంగా ఉంచుతాయి. కాబట్టి డోంట్ వర్రీ బాయ్స్ అండ్ గర్ల్స్!

# భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంలో కీలక మార్పులు

**భారత్- అమెరికా దేశాల మధ్య కుదిరిన చారిత్రాత్మక మధ్యంతర వాణిజ్య ఒప్పందం లో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ ఒప్పందానికి సంబంధించి శ్వేతసౌధం విడుదల చేసిన 'ఫ్యాక్ట్ షీట్' లో అనూహ్య మార్పులు చోటుచేసుకున్నాయి.**



భారత్- అమెరికా దేశాల మధ్య కుదిరిన చారిత్రాత్మక మధ్యంతర వాణిజ్య ఒప్పందం లో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ ఒప్పందానికి సంబంధించి శ్వేతసౌధం విడుదల చేసిన 'ఫ్యాక్ట్ షీట్' లో అనూహ్య మార్పులు చోటుచేసుకున్నాయి. తొలుత విడుదల చేసిన నివేదికలో భారత్ అమెరికాకు చెందిన 'పప్పుధాన్యాలపై' పన్నులు తగ్గించనుందని పేర్కొన్న అమెరికా, తాజాగా సవరించిన నివేదికలో ఆ పదాన్ని పూర్తిగా తొలగించింది. కాగా భారత వ్యవసాయ రంగంపై ప్రభావం చూపే ఈ అంశాన్ని ఒప్పందంలో భాగంగా భారత్ అంగీకరించలేదని, అందుకే శ్వేతసౌధం ఈ సవరణ చేయాల్సి వచ్చిందని నిపుణులు భావిస్తున్నారు. వాణిజ్య లక్ష్యాల విషయంలో కూడా శ్వేతసౌధం తన పదజాలాన్ని మార్చుకుంది. అమెరికా నుంచి సుమారు 500 బిలియన్ డాలర్ల విలువైన వస్తువులను కొనుగోలు చేయడానికి భారత్ 'కట్టుబడి ఉంది'అని మొదట పేర్కొన్న శ్వేతసౌధం, ఇప్పుడు దానిని భారత్ 'ఉద్దేశిస్తోంది' అని మార్చింది. దీనివల్ల ఈ కొనుగోళ్లు ఒక తప్పనిసరి ఒప్పందం కాదని, కేవలం భవిష్యత్తు వాణిజ్య అంచనాలు మాత్రమేనని స్పష్టమవుతోంది. ఈ మార్పు ద్వారా భారత్ తన సార్వభౌమత్వాన్ని, వాణిజ్య వెసులుబాటును కాపాడుకోగలిగిందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. మరో ముఖ్యమైన మార్పు ఈ డీల్‌లో మారో మారు.. డిజిటల్ సేవల పన్ను విషయంలో జరిగింది. భారత్ తన డిజిటల్ పన్నును తొలగిస్తుందని అమెరికా తొలుత ప్రకటించినప్పటికీ, తాజా నివేదికలో ఆ వాక్యాన్ని తొలగించి, కేవలం డిజిటల్ వాణిజ్య నిబంధనలపై చర్చలు జరపడానికి రెండు దేశాలు అంగీకరించాయని మాత్రమే పేర్కొంది. అలాగే, భారత్ కొనుగోలు చేయాల్సిన వస్తువుల జాబితా నుంచి 'వ్యవసాయ ఉత్పత్తులు' అనే పదాన్ని తొలగించి, కేవలం ఇంధనం కమ్యూనికేషన్ టెక్నాలజీ, బొగ్గు వంటి రంగాలకు మాత్రమే పరిమితం చేశారు. ఈ సవరణలు భారత వాణిజ్య వ్యూహానికి దక్కిన విజయంగా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. దేశీయ రైతులకు, ఐటీ రంగ ప్రయోజనాలకు విఘాతం కలగకుండా భారత్ తన అభ్యంతరాలను గట్టిగా వినిపించడంతోనే శ్వేతసౌధం ఈ మార్పులు చేసినట్లు తెలుస్తోంది. ఇరు దేశాల మధ్య పరస్పర ప్రయోజనాల ప్రాతిపదికన ఈ ఒప్పందం కొనసాగుతుందని, రాబోయే రోజుల్లో మరిన్ని చర్చల ద్వారా పూర్తి స్థాయి వాణిజ్య ఒప్పందానికి మార్గం సుగమం అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

# నెలసరి ఆలస్యమవుతోందా - ఇవి చెక్ చేసుకోవాలంటున్న నిపుణులు!



రుతు క్రమంలో ఇబ్బందులకు మానసిక ఒత్తిడితోపాటు అధిక వ్యాయామమూ కారణం కావొచ్చట!

నెలసరి కొన్నిసార్లు ముందుగా లేదంటే ఆలస్యంగా రావడం మామూలే! అయితే, కొంతమందిలో ప్రతిసారీ ఇలాగే జరుగుతుంటుంది. హార్మోన్ల అసమతుల్యతే దీనికి కారణమనుకుంటారు. కానీ, ఇది నిజం కాదంటున్నారు నిపుణులు. జీవనశైలి మార్పులు, పలు ఆరోగ్య సమస్యలూ ఇందుకు కారణం కావచ్చని చెబుతున్నారు. అందుకే ప్రతి నెలా పిరియడ్స్ ముందుగా లేదంటే ఆలస్యంగా వస్తున్నట్లు గమనిస్తే, ఎవరికి వారే స్వయంగా కొన్ని ప్రశ్నలు వేసుకోవాలని పేర్కొంటున్నారు. తద్వారా అసలు సమస్యేంటో గుర్తించి, మొదట్లోనే డాక్టర్‌ని సంప్రదించి చికిత్స తీసుకోవచ్చని సూచిస్తున్నారు. మరి, మిమ్మల్ని మీరు అడగాల్సిన ప్రశ్నలేంటో ఇప్పుడు తెలుసుకుందాం!

ఒత్తిడికి గురవుతున్నారా :

ప్రస్తుతం చిన్న చిన్న విషయాలకే ఒత్తిడికి గురవడం, ఆందోళన చెందడం చాలామందిలో కనిపిస్తుంది. అయితే, ఇలా ఒత్తిడికి గురైన ప్రతిసారీ శరీరంలో కార్టిసాల్ హార్మోన్ ఉత్పత్తి పెరుగుతుందంటున్నారు నిపుణులు. ఇది ఇతర హార్మోన్ల స్థాయుల పైనా ప్రతికూల ప్రభావం చూపుతుందని చెబుతున్నారు. ఈ క్రమంలో నెలసరిని క్రమబద్ధీకరించే ల్యుటినైజింగ్, ఫాలికల్ స్టిమ్యులేటింగ్ హార్మోన్, ఈస్ట్రోజెన్, ప్రొజెస్టరాన్ వంటి హార్మోన్ల స్థాయులు అదుపు తప్పుతాయని పేర్కొంటున్నారు. దీని ప్రభావం నెలసరిపై పడి.. తద్వారా ఇర్రెగ్యులర్ పిరియడ్స్‌కు దారితీస్తుందని తెలియజేస్తున్నారు. కాబట్టి నెలనెలా పిరియడ్స్ ఆలస్యమైతే.. 'తాము ఏ విషయంలోనైనా టెన్షన్ పడుతున్నావ' అని ఎవరికి వారే ప్రశ్నించుకోవాలని సూచిస్తున్నారు. ఫలితంగా మీ ఇర్రెగ్యులర్ పిరియడ్స్‌కి ఒత్తిడి కారణమా కాదా అనేది తెలుస్తుందని సలహా ఇస్తున్నారు. ఒత్తిడి.. రుతు చక్రంపై ప్రభావం చూపుతుందని ఎశ్రీవజవశ్రీఖఅంఎశ్రీఅఅఅఎ అధ్యయనం పేర్కొంది.

డైటింగ్ వల్లా :

శరీరానికి పోషకాలన్నీ అందినప్పుడే హార్మోన్లు సక్రమంగా పని చేస్తాయి. కానీ, కొందరైతే డైటింగ్ పేరుతో కడుపు మాడ్చుకుంటారు. దీనివల్ల శరీరానికి సరిపడా పోషకాలు, క్యాలరీలు అందవట. దీనివల్ల కూడా ఈస్ట్రోజెన్, ప్రొజెస్టరాన్ వంటి ప్రత్యుత్పత్తి హార్మోన్ల అసమతుల్యత తలెత్తుతుందని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. ఇదీ నెలసరి క్రమం తప్పడానికి, ఆలస్యంగా రావడానికి కారణమవుతుందని నిపుణులు చెబుతున్నారు. అందుకే పిరియడ్స్ ప్రతి నెలా ఆలస్యమవుతుంటే.. తాము డైట్‌లో ఏవైనా మార్పులు చేసుకున్నామా? క్యాలరీల్ని తగ్గించామా అనే దిశగానూ ఆలోచించాలంటున్నారు. ఋతుక్రమ రుగ్మతలు ఉన్న మహిళలు అధిక చక్కెర కలిగిన ఆహారాలు లేదా పానీయాలను ఎక్కువగా తీసుకుంటారని, తగినంత పోషకాలు తీసుకోరని చీఫ్ఙశీఖ్రీ ాఅఎత్ఖతీఎ శీట వీవసఅఎఅఅవ అధ్యయనం పేర్కొంది. లతో సార్ట్ చేస్తారు. కానీ, కొంతమంది త్వరగా బరువు తగ్గాలని మొదట్లోనే అధిక తీవ్రత ఉన్న వ్యాయామాల్ని రొటీన్‌లో చేర్చుకుంటారని నిపుణులు చెబుతున్నారు. దీనికి తోడు ఆహారం కూడా సరిగ్గా తీసుకోరని చెబుతున్నారు. ఫలితంగా, శరీరం శక్తి స్థాయుల్ని కోల్పోతుందంటున్నారు. ఇది పిరియడ్స్ పై ప్రతికూల ప్రభావం చూపుతుందని తెలియజేస్తున్నారు. తద్వారా నెలసరి ఆలస్యమవడం, కొంతమందిలో ఆగిపోవడం కూడా జరుగుతుందంటున్నారు. అంతేకాదు, ఉన్నట్లుండి బరువు తగ్గినా, పెరిగినా కూడా పిరియడ్స్ సమస్యలు తప్పవంటున్నారు. నెలసరిని క్రమబద్ధీకరించే ఈస్ట్రోజెన్, ప్రొజెస్టరాన్ హార్మోన్లలో హెచ్చుతగ్గులే ఇందుకు ప్రధాన కారణమట! కాబట్టి, నెలసరి ఆలస్యమైతే మీ శారీరక బరువు, వ్యాయామాల విషయాల్లోనూ ఈ ప్రశ్నలు సంధించుకోవడం వల్ల అసలు కారణమేంటో ఓ అవగాహన వస్తుందని పేర్కొంటున్నారు. క్రమరహిత రుతుస్రావానికి అధిక వ్యాయామం కూడా ఒక కారణమని అఅఎష్ట్రఎ.అఅష్ట్ర.స్త్రశీజ అధ్యయనం పేర్కొంది.

మందుల ప్రభావమేమో :

దీర్ఘకాలం మందులు వాడే వారు, వాటిని మార్చినా మొదట్లో కొన్నాళ్ల పాటు నెలసరి అదుపు తప్పడం గమనిస్తుంటాం. ముఖ్యంగా, గర్భ నిరోధక మాత్రలు, ఒత్తిడిని తగ్గించే మందులు, థైరాయిడ్-స్థూలకాయానికి సంబంధించిన మందులు, కొన్ని రకాల నొప్పి నివారిణులు కూడా నెలసరిపై ప్రతికూల ప్రభావం చూపిస్తాయంటున్నారు నిపుణులు. అంతేకాదు, రక్తస్రావంలోనూ హెచ్చుతగ్గులొస్తాయని చెబుతున్నారు. అందుకే పిరియడ్స్ విషయంలో మార్పులేవైనా గమనిస్తే, 'నేను వాడే కొత్త మందుల వల్లే ఇలా జరుగుతోందేమో'నని ఒకటికి రెండుసార్లు ప్రశ్నించుకోవడం మంచిదని సూచిస్తున్నారు.

నిద్ర సరిపోతోందా :

పని ఒత్తిడి, షిఫ్టుల వల్ల ఇప్పుడు చాలామంది ప్రశాంతమైన నిద్రకు నోచుకోలేకపోతున్నారు. దీని ప్రభావం ఆరోగ్యంపై పడుతుందంటున్నారు నిపుణులు. తద్వారా బరువు పెరగడం, ఒబెసిటీ, పీసీఓఎస్ వంటి సమస్యలు తలెత్తుతాయని హెచ్చరిస్తున్నారు.



# జీక్యూ కవర్‌పేజీపై కృతి స్టన్నింగ్ లుక్



వెండితెరపై తన అద్భుత నటనతో కోట్లాదిమంది అభిమానుల మనసు గెలుచుకున్న నటి కృతి సనన్ ఇప్పుడు వ్యాపార రంగంలోనూ అప్రతిహతంగా దూసుకుపోతోంది. ఇటీవల ముంబైలో జరిగిన ప్రతిష్టాత్మక -ఫెమినా బ్యూటీ అవార్డ్స్ 2026- వేడుకలో -బ్యూటీ అంట్రప్రెన్యుర్ ఆఫ్ ది ఇయర్- పురస్కారాన్ని అందుకున్నారు. కేవలం గ్లామర్ ప్రపంచానికే పరిమితం కాకుండా.. ఒక పారిశ్రామికవేత్తగా కృతి సాధిస్తున్న విజయాలు సినిమా రంగానికి ఆవల తనకు ఉన్న బలమైన పనితనాన్ని నిరూపిస్తున్నాయి. స్కిన్ కేర్ రంగంలో నూతన ఒరవడికి శ్రీకారం చుడుతూ కృతి ప్రారంభించిన వ్యాపార ప్రయాణం ఇప్పుడు ఒక మైలురాయిని చేరుకుంది. కృతి సనన్ స్థాపించిన స్కిన్ కేర్ బ్రాండ్ -హైఫన్- అనతి కాలంలోనే సౌందర్య సాధనాల పరిశ్రమలో బలమైన ముద్ర వేసింది. సాధారణంగా సెలబ్రిటీలు బ్రాండ్ అంబాసిడర్లుగా మాత్రమే వ్యవహరిస్తుంటారు.. కానీ కృతి మాత్రం అందుకు భిన్నంగా ఉత్పత్తుల అభివృద్ధి.. బ్రాండ్ విజన్ .. క్వాలిటీ కంట్రోల్ వంటి విషయాల్లో స్వయంగా పాల్గొంటున్నారు. శరీరతత్వాన్ని బట్టి హై-పెర్ఫార్మింగ్ సన్‌స్క్రీన్‌లు, బారియర్ రిపేర్ క్రీమ్‌లు - గ్లో బూస్టింగ్ సీరమ్స్ వంటి వినూత్న ఉత్పత్తులను పరిచయం చేస్తూ వినియోగదారుల నమ్మకాన్ని గెలుచుకున్నారు. తన వ్యాపారాన్ని సామాన్యులకు చేరువ చేయడంలో కృతి అనుసరిస్తున్న వ్యూహాలు అద్భుతమనే చెప్పాలి. ఈ రంగంలో ఇప్పటికే పోటీపడుతున్న దీపిక పదుకొనే, కత్రిన లాంటి సీనియర్లకు భిన్నంగా కృతి తన బ్రాండ్ ని సక్సెస్ చేయడంలో సఫలమైంది. సామాన్యుల చర్మ సమస్యలను అర్థం చేసుకుంటూ.. అందరికీ అందు బాటులో ఉండే ధరలలో నాణ్యమైన ఉత్పత్తులను అందించ డంలో విజయ వంతమైంది. ఈ పారదర్శకతే తనను ఒక సక్సెస్ ఫుల్ అంట్రప్రెన్యుర్‌గా నిలబెట్టింది. వ్యాపారవేత్తగా బిజీగా ఉన్నా.. కృతి తన గ్లామర్ ప్రపంచాన్ని ఏమాత్రం విస్మరించడం లేదు. తాజాగా ప్రఖ్యాత -జీక్యూ- (+ు) మ్యాగజైన్ కవర్ పేజీపై అదిరిపోయే డిజైనర్ లుక్ తో మెరిసిపోయింది. కృతి రెడ్ టాప్- షార్ట్స్ ధరించి ఇచ్చిన పోజులు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ సమ్మర్ కి అనుగుణంగా ఉండే విభిన్నమైన డిజైనర్ దుస్తులను ధరించి ఫోజులిచ్చింది. ఈ బ్యూటీ ఆకర్షణీయమైన రూపంతో పాటు .. తను షేర్ చేస్తున్న వ్యక్తిగత విషయాలు కూడా నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. తాను మనసున్న -రొమాంటిక్- వ్యక్తినని, ప్రేమ - సంబంధాల విషయంలో నమ్మకానికి, నిబద్ధతకు, నిజాయితీకి తాను అత్యంత ప్రాధాన్యతనిస్తానని ఈ సందర్భంగా కృతి వెల్లడించారు. ూశ్రీంశీ =ముం - రెండు సినిమాలకే సూపర్‌స్టార్లా? జెన్-ి కి అమీషా కోటింగ్! సినిమా రంగంలో అగ్ర హీరోయిన్‌గా రాణిస్తూనే.. వ్యాపార రంగంలో నూతన ఆవిష్కరణలతో ముందుకు సాగుతున్న కృతి సనన్ ప్రయాణం బహుముఖ ప్రజ్ఞకు నిదర్శనం. ఒకవైపు కళాత్మక రంగం.. మరోవైపు సాంకేతికతతో కూడిన స్కిన్ కేర్ బిజినెస్.. రెండింటినీ సమతుల్యం చేస్తూ ఈ బ్యూటీ సాగిస్తున్న ప్రస్థానం నేటి యువతకు గొప్ప స్ఫూర్తినిస్తోంది. పట్టుదల.. స్పష్టమైన విజన్ ఉంటే ఏ రంగంలోనైనా విజయం సాధించవచ్చని కృతి సనన్ నిరూపిస్తున్నారు. 2026లో కృతి అందుకున్న ఈ పురస్కారం కెరీర్‌లో మరొక సువర్ణ అధ్యాయంగా నిలిచిపోతుంది. కాక్ టెయిల్ 2లో కృతి సనన్ నయా గ్లామర్‌లి 2026 జూన్ 19న విడుదల కాబోతున్న -కాక్ టెయిల్ 2- చిత్రంలో కృతి సనన్ అల్లీ అనే అత్యంత స్టైలిష్- బోల్డ్ పాత్రలో కనిపిస్తోంది. ఈ సినిమా 2012 నాటి ఒరిజినల్ చిత్రానికి సీక్వెల్ కాకపోయినా అదే తరహా ఆధునిక స్నేహబంధాలు.. క్రిటికల్ ప్రేమ కథాంశంతో రూపొందుతోంది. ఇప్పటికే విడుదలైన ప్రోమోలలో కృతి లుక్స్ చూస్తుంటే తన కెరీర్‌లోనే అత్యంత గ్లామరస్ పాత్రను పోషిస్తున్నట్లు స్పష్టమవుతోంది. ముఖ్యంగా షాహిద్ కపూర్‌తో ఈ బ్యూటీ ఆన్-స్క్రీన్ కెమిస్ట్రీ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. ఇది వీరిద్దరి కలయికలో వస్తున్న రెండో చిత్రం కావడం విశేషం. హోమీ అదజానియా దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రంలో కృతి పాత్ర కేవలం అందానికే పరిమితం కాకుండా.. భావోద్వేగాల పరంగా కూడా ఎంతో డెప్త్ తో ఉంటుందని సమాచారం. రష్మిక మందన్నతో కలిసి కృతి చేసే సందడి .. నేటి తరం యువత ఆలోచనా ధోరణిని ప్రతిబింబించే నటన సినిమాపై భారీ అంచనాలను పెంచేసింది. అల్లీ పాత్ర తో కృతి సనన్ ఒక అర్బన్ ఐకాన్‌గా తనదైన ముద్ర వేయడమే కాకుండా.. బాక్సాఫీస్ వద్ద తన సత్తాను మరోసారి చాటుకోవడానికి సిద్ధమవుతోంది.

## థియేటర్లోనే కాదు ఓటీటీలో కూడా దూసుకుపోతున్న డెకాయిట్..

అడివి శేష్, మృణాల్ ఠాకూర్ జంటగా నటించిన క్రేజీ యాక్షన్ డ్రామా 'డెకాయిట్' బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ క్రియేట్ చేసిన సంగతి తెలిసిందే. థియేటర్లలో రూ. 50 కోట్లకు పైగా వసూళ్లు సాధించిన ఈ చిత్రం, ఇప్పుడు ఓటీటీలోనూ అదే జోరు చూపిస్తోంది. అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్ అవుతున్న ఈ మూవీ, విడుదలైన తక్కువ సమయంలోనే టాప్-1 పొజిషన్‌కు చేరుకొని రికార్డులు సృష్టిస్తోంది. ఈ రొమాంటిక్ రివేంజ్ డ్రామాకు ఆడియన్స్ బ్రహ్మరథం పడుతున్నారు.

ఆ విశేషాలు చూద్దాం .. ప్రైమ్‌లో నంబర్ వన్ ట్రెండింగ్:

నిన్నటి నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ మొదలైన 'డెకాయిట్' సినిమా, ప్రస్తుతం ఇండియాలోనే నంబర్ వన్ మూవీగా దూసుకుపోతోంది. థియేటర్లలో మిస్ అయిన వారితో పాటు, ఇప్పటికే చూసిన వారు కూడా శేష్ పెర్ఫార్మెన్స్ కోసం మరోసారి ఓటీటీలో వీక్షిస్తున్నారు. తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ భాషల్లోనూ ఈ సినిమా టాప్ ట్రెండింగ్‌లో నిలవడం విశేషం.

బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ: ఏప్రిల్ 10న థియేటర్లలో విడుదలైన ఈ మూవీ మొదటి రోజే రూ. 15 కోట్లు రాబట్టి ట్రేడ్ వర్గాలను విస్మయానికి గురిచేసింది. కేవలం మూడు రోజుల్లోనే రూ. 34.77




కోట్లు వసూలు చేసిన ఈ సినిమా, ఫుల్ రన్‌లో రూ. 50 కోట్లకు పైగా కలెక్ట్ చేసి నిర్మాతలకు భారీ లాభాలను అందించింది. అడివి శేష్ కెరీర్‌లో మరో అద్భుతమైన హిట్ సినిమాగా ఇది నిలిచిపోయింది.

శేష్ నటన.. మృణాల్ గ్లామర్: సినిమా ఇంత పెద్ద సక్సెస్ కావడానికి ప్రధాన కారణం అడివి శేష్ అద్భుతమైన యాక్షన్, మృణాల్ ఠాకూర్ గ్లామర్ అని చెప్పాలి. వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇక బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ కశ్యప్ విలన్‌గా తనదైన నటనతో సినిమాకు వెయిట్ పెంచారు. ఇక ప్రకాష్ రాజ్, సునీల్ వంటి అనుభవజ్ఞులైన నటులు తమ పాత్రలకు పూర్తి న్యాయం చేశారు. డెకాయిట్' చిత్రంలో హరిదాస్ పాత్ర కోసం అడివి శేష్ తన బాడీ లాంగ్వేజ్‌ను పూర్తిస్థాయిలో మార్చుకుని ప్రేక్షకులను ఆశ్చర్యపరిచారు. మదనపల్లి యాసలో ఆయన పలికిన డైలాగులు, యాక్షన్ సీన్స్‌లో చూపించిన పౌరుషం వెండితెరపై అద్భుతంగా పండాయి. ఇక జూలియట్‌గా మృణాల్ ఠాకూర్ తన కళ్లతోనే భావోద్వేగాలను పండిస్తూ మరోసారి నటిగా మెస్మరైజ్ చేసింది .

భీమ్స్ మ్యూజిక్ హైలైట్: సినిమాకు భీమ్స్ సిసిరోలియో అందించిన సంగీతం ఒక పెద్ద ఎసెట్. ముఖ్యంగా 'చిచ్చు బుడ్డి' సాంగ్ యూట్యూబ్‌లో ఇప్పటికీ ట్రెండింగ్‌లో ఉంటూ మాస్ ఆడియన్స్‌ను ఉర్రూతలూగిస్తోంది. ఇక బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాలోని యాక్షన్ సీన్లను నెక్స్ట్ లెవల్‌కు తీసుకెళ్లింది. అన్నపూర్ణ స్టూడియోస్ మరియు ఎస్ఎస్ క్రియేషన్స్ సంయుక్తంగా ఈ భారీ చిత్రాన్ని నిర్మించాయి. మొత్తానికి 'డెకాయిట్' మూవీ అడివి శేష్ ఖాతాలో మరో గర్వించదగ్గ సినిమాగా చేరిపోయింది. థియేటర్లలో సృష్టించిన ప్రభంజనం కంటే ఓటీటీలో వస్తున్న రెస్పాన్స్ చూసి ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఇక వరుసగా ఆరు విజయాలను అందుకున్న అడివి శేష్, ఈ 'డెకాయిట్' మూవీతో తన సక్సెస్ స్ట్రీక్‌ను కొనసాగిస్తూ థియేటర్లలోనే కాకుండా ఇప్పుడు ఓటీటీలో కూడా రికార్డులు సృష్టిస్తున్నారు. ఇక మీరు కనుక పక్కా రొమాంటిక్ రివేంజ్ డ్రామాను చూడాలనుకుంటే వెంటనే అమెజాన్ ప్రైమ్‌లో 'డెకాయిట్' చూసేయండి.

## రౌడీ జనార్ధన్: గుండెలపై కాలుమోపిన ప్రేయసి..
## ఆకట్టుకుంటున్న స్పెషల్ పోస్టర్!

విజయ్ దేవరకొండ పుట్టినరోజు సందర్భంగా 'రౌడీ జనార్ధన' చిత్రం నుండి విడుదలైన స్పెషల్ పోస్టర్ సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. రవికిరణ్ కోలా దర్శకత్వంలో వస్తున్న ఈ రూరల్ యాక్షన్ డ్రామాలో విజయ్ ఊరమాస్ లుక్‌లో కనిపిస్తున్నారు. వర్షంలో తుపాకీ పట్టుకున్న విజయ్ గుండెలపై హీరోయిన్ కీర్తి సురేష్ కాలు పెట్టిన తీరు, సినిమాపై అంచనాలను ఒక్కసారిగా పెంచేసింది. ప్రేమ ముందు ఎంతటి రౌడీ అయినా తలవంచక తప్పదని ఈ పోస్టర్ చెప్పకనే చెబుతోంది. ఆ విశేషాలు చూద్దాం.. బర్త్ డే స్పెషల్ అదిరిపోయింది: రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ పుట్టినరోజు అంటే ఫ్యాన్స్‌కు పండగే. ఈసారి ఆ పండగను రెట్టింపు చేస్తూ 'రౌడీ జనార్ధన' టీమ్ ఒక అదిరిపోయే పోస్టర్‌ను వదిలింది. "ప్రపంచంతో పోరాడే వ్యక్తి.. ప్రేమకు మాత్రమే లొంగిపోతాడు" అనే క్యాప్షన్‌తో వచ్చిన ఈ పోస్టర్ ప్రస్తుతం ఇంటర్నెట్‌లో వైరల్ అవుతోంది. గత ఏడాది 'కింగ్‌డమ్' సినిమాతో మెప్పించిన విజయ్, ఇప్పుడు ఈ సరికొత్త లుక్‌తో అందరినీ ఆశ్చర్యపరిచారు. గుండెలపై కాలు.. ఆసక్తికరమైన లుక్: ఈ స్పెషల్ పోస్టర్‌లో ఒక వైపు వర్షం కురుస్తుంటే, విజయ్ దేవరకొండ తుపాకీ పట్టుకుని చాలా సీరియస్‌గా కూర్చుని ఉన్నారు. అయితే అందరి దృష్టిని ఆకర్షించింది మాత్రం




విజయ్ గుండెలపై ఉన్న హీరోయిన్ కీర్తి సురేష్ కాలు. కేవలం ఇక కాలును మాత్రమే చూపిస్తూ మేకర్స్ క్రియేట్ చేసిన ఈ ఇంట్రెస్టింగ్ షాట్, వీరిద్దరి మధ్య సినిమాలో ఎలాంటి కెమిస్ట్రీ ఉండబోతుందోనని ఆడియన్స్ చర్చించుకునేలా చేస్తోంది. మాస్ యాక్షన్ మూవీ: ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన గ్లింప్స్‌లో విజయ్ బాడీ లాంగ్వేజ్, కండలు తిరిగిన దేహం, ఒళ్లంతా రక్తపు మరకలతో కనిపించి అందరినీ భయపెట్టారు. "గాయపడిన వ్యక్తి యొక్క జీవిత చరిత్ర" అనే ట్యాగ్‌లైన్ చూస్తుంటే, ఇది ఒక పవర్‌ఫుల్ రివెంజ్ డ్రామా అని అర్థమవుతోంది. ఇక శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. పెళ్లి తర్వాత వరుస సినిమాలు: ఈ ఏడాది విజయ్ దేవరకొండకు చాలా ప్రత్యేకం. రష్మిక మందన్నతో పెళ్లి చేసుకుని వార్తల్లో నిలిచిన విజయ్, ఇప్పుడు వృత్తిపరంగా కూడా ఫుల్ బిజీగా ఉన్నారు. ప్రస్తుతం ఇక ఆయన చేతిలో 'రణబలి'తో పాటు 'రౌడీ జనార్ధన' వంటి భారీ ప్రాజెక్టులు ఉన్నాయి. ఈ రెండు సినిమాలు కూడా ఇదే ఏడాది విడుదల కానుండటంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషీగా ఉన్నారు. మొత్తానికి 'రౌడీ జనార్ధన' పోస్టర్ చూస్తుంటే విజయ్ దేవరకొండ తన మార్క్ యాక్షన్‌తో బాక్సాఫీస్‌ను షేక్ చేసేలా కనిపిస్తున్నారు. డిసెంబర్ 2026లో విడుదల కానున్న ఈ సినిమా కోసం సినీ ప్రియులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. మరి ఈ రౌడీ జనార్ధన తన ప్రేయసి ముందు ఎలా లొంగిపోతాడో చూడాలంటే సినిమా వచ్చే వరకు ఆగాల్సిందే!



## ‘ప్రేమం’ నుంచి ‘రామాయణం’ వరకు
### - సాయిపల్లవి సూపర్ జర్నీ!

టాలీవుడ్ క్వీన్ సాయి పల్లవి గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. గ్లామర్ హంగామాకు దూరంగా, కేవలం తన సహజసిద్ధమైన నటనతో కోట్లాది మంది హృదయాలను గెలుచుకున్న నటి. మలయాళ చిత్రం 'ప్రేమం'తో మొదలైన ఆమె ప్రయాణం, నేడు బాలీవుడ్ భారీ ప్రాజెక్ట్ 'రామాయణం' వరకు చేరింది. డాన్స్‌లో అద్భుతమైన గ్రేస్, పవర్‌ఫుల్ పర్ఫార్మెన్స్‌తో 'లేడీ పవర్ స్టార్'గా ఎదిగిన సాయి పల్లవి పుట్టినరోజు నేడు. ఈ సందర్భంగా ఆమె సక్సెస్ ఫుల్ కెరీర్ గురించి ఆసక్తికర విశేషాలు మీకోసం. డాన్స్ షో నుంచి డాక్టర్ వరకు: సాయి పల్లవి ప్రయాణం చాలా ఆసక్తికరంగా సాగింది. చిన్నతనం నుంచే డాన్స్ అంటే ప్రాణం కావడంతో పలు రియాలిటీ షోలలో పాల్గొని తన ప్రతిభను చాటుకుంది. అయితే, కేవలం సినిమాలకే పరిమితం కాకుండా చదువులోనూ రాణించింది. జార్జియాలో ఎంబీబీఎస్ పూర్తి చేసి డాక్టర్ పట్టా పుచ్చుకుంది. డాక్టర్‌గా సేవలు అందించాల్సిన ఈమె, అనుకోకుండా సినీ రంగంలోకి అడుగుపెట్టి స్టార్ హీరోయిన్‌గా మారిపోయింది. 'మలర్' టీచర్‌గా మెప్పించి.. 'భానుమతి'గా ఫిదా చేసి: ఇక 2015లో వచ్చిన 'ప్రేమం' సినిమాలో మలర్ టీచర్ పాత్రతో దక్షిణాది మొత్తం తన వైపు తిప్పుకుంది సాయి పల్లవి. మేకప్ లేకుండా, సహజంగా కనిపిస్తూనే ప్రేక్షకులను మాయ చేసింది. ఇక ఆ తర్వాత శేఖర్ కమ్ముల 'ఫిదా' చిత్రంతో తెలుగులోకి ఎంట్రీ ఇచ్చింది. ఇందులో తెలంగాణ యాసలో మాట్లాడుతూ, "హైబ్రిడ్ పిల్ల"గా తెలుగు ఆడియన్స్‌ను తన నటనతో, డాన్స్‌తో నిజంగానే ఫిదా చేసేసింది. గ్లామర్ షోకు దూరం.. నటనకే ప్రాధాన్యం: సాయి పల్లవి రూటే సెపరేట్. ఇతర హీరోయిన్లలాగా గ్లామర్ పాత్రలకు ఆమె ప్రాధాన్యత ఇవ్వదు. తన పాత్రకు కథలో ఎంత ఇంపార్టెన్స్ ఉంది అనేదే చూస్తుంది. అందుకే ఆమెను అభిమానులు గౌరవంగా 'లేడీ పవర్ స్టార్' అని పిలుచుకుంటారు. గత ఏడాది 'అమరన్', 'తండేల్' వంటి చిత్రాలతో వరుస విజయాలను అందుకుని టాలీవుడ్, కోలీవుడ్‌లో టాప్ హీరోయిన్‌గా దూసుకుపోతోంది. బాలీవుడ్ ఎంట్రీ.. సీతమ్మగా సాయి పల్లవి: ప్రస్తుతం సాయి పల్లవి క్రేజ్ దేశవ్యాప్తంగా పెరిగింది. నితీష్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం 'రామాయణం'లో ఆమె సీతగా నటిస్తోంది. ఇక మే 1న విడుదలైన 'ఏక్ దిన్' (తెలుగులో ఒక రోజు) బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని ఇవ్వకపోయినా, ఆమె నటనకు మాత్రం మంచి మార్కులే పడ్డాయి. డబ్బు, గ్లామర్ కంటే విలువలున్న సినిమాలకే ప్రాధాన్యత ఇచ్చే సాయి పల్లవి, నేటి తరం నటీమణులకు ఒక రోల్ మోడల్. 'ప్రేమం' నుంచి 'రామాయణం' వరకు ఆమె సాగించిన ఈ ప్రయాణం ఎందరికో స్ఫూర్తిదాయకం. రాబోయే రోజుల్లో సీతమ్మగా ఆమె వెండితెరపై ఎలాంటి అద్భుతాలు సృష్టిస్తుందో చూడాలని ఫ్యాన్స్ ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. హ్యాపీ బర్త్ డే సాయి పల్లవి.



## షోకేస్‌లో బొమ్మలా మిల్కీ బ్యూటీ
## నేటి తరానికి సవాల్ విసిరే ఈ భామ ఫ్యాషన్ సెన్స్...



దశాబ్దాలు గడిచినా... పోటీలో ఎందరు తారలు ఉన్నా -మిల్కీ వైట్ బ్యూటీ- తమన్నా భాటియా క్రేజ్ ఏమాత్రం తగ్గడం లేదు. నేటి తరానికి సవాల్ విసిరే ఈ భామ ఫ్యాషన్ సెన్స్... ఎప్పటికప్పుడు తనను తాను కొత్తగా ఆవిష్కరించుకునే తీరు తమన్నాను అగ్రస్థానంలో నిలబెడుతున్నాయి. ముంబై నుంచి టాలీవుడ్ వరకు సాగిన ఈ బ్యూటీ ప్రయాణంలో ఎన్నో పరిణతి చెందిన పాత్రలతో ప్రేక్షకులను మైమరిపించింది. ప్రస్తుతం తెలుగు, తమిళంతో పాటు బాలీవుడ్‌లోనూ వరుస ప్రాజెక్టులతో ఈ మిల్కీ బ్యూటీ బిజీగా గడుపుతోంది. ఇటీవల ప్రముఖ డిజైనర్ రాహుల్ మిశ్రా రూపొందించిన ఐవరీ పర్ల్ కేప్ డ్రెస్‌లో తమన్నా మెరిసిన తీరు ఫ్యాషన్ ప్రపంచాన్ని అబ్బురపరిచింది. ముత్యాల మధ్య మంచి ముత్యంలా మిల్కీ లుక్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. కోర్సెట్-స్టైల్ బాడీస్ - ముత్యాలతో అలంకరించిన కేప్ తమన్నాకు ఒక ప్రత్యేకమైన హుందాతనాన్ని తెచ్చిపెట్టాయి. ఈ అవుట్‌ఫిట్‌లో తమన్నా షోకేస్‌లో ఉంచిన అందమైన బొమ్మలా కనిపిస్తూ ఫ్యాషన్ ప్రియుల నీరాజనాలు అందుకుంటోంది. తమన్నా మేకప్ - స్టైలింగ్ కూడా ఈ లుక్‌కు మరింత అందాన్ని జోడించాయి. సింపుల్ మేకప్, లూజ్ వేవీ హెయిర్‌స్టైల్.. మెరిసే తెల్లటి హీల్స్ తమన్నాలోని యూనిక్ నెస్‌ని ఎలివేట్ చేశాయి. కేవలం అందం మాత్రమే కాదు... తన ఆహార్యంలో తమన్నా చూపే వైవిధ్యం తనను గ్లోబల్ ఐకాన్‌గా మారుస్తోంది. రెండు దశాబ్దాల సుదీర్ఘ కెరీర్‌లో తమన్నా సాధించిన ఈ ఎత్తు కచ్చితంగా తన పట్టుదలకు... ఫ్యాషన్ పై తనకు ఉన్న అభిరుచికి నిదర్శనం. తమన్నా ప్రస్తుత సినిమా విషయానికి వస్తే.. ఈ సంవత్సరం తమన్నా కెరీర్‌లో అత్యంత కీలకమైనదిగా మారుతోంది. తమన్నా నటించిన -ఓ రోమియో- ఫిబ్రవరిలో విడుదలైన సంగతి తెలిసిందే. షాహిద్ సరస నటించిన ఈ చిత్రానికి మిశ్రమ స్పందనలు వచ్చినా... తమన్నా గ్లామర్ కి మంచి గుర్తింపు దక్కింది. తదుపరి ఆగస్టులో విడుదల కానున్న -వివాన్ - ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్-, అజయ్ దేవగన్ తో చేస్తున్న -రేంజర్-పై చాలా ఆశలే పెట్టుకుంది. రేంజర్ డిసెంబర్ 4న విడుదల కానుంది. వీటితో పాటు తమిళంలో యేన్ ఎండ్రు కాదల్ ఎన్బెన్, పురుషన్ లాంటి చిత్రాలలో నటిస్తోంది.

PRINTER,PUBLISHER AND OWNED BY M. A. NAVEEN KUMAR AND PRINTED AT M /S VANAMALI PUBLICATIONS , # 2-5-B , Revenue Ward No :2, Rudrampeta, Anantapur Rural & Mandal, Anantapur -515004, Ananthapuramu District, Andhra Pradesh PUBLISHED AT D. No 1-493 B, INDIRA GANDHI NAGAR , Anantapur -515001, Ananthapuramu District, Andhra Pradesh Editor : M. A .NAVEEN KUMAR Email : kumarmanaveen @gmail.com cell: 8919517176